వాయిస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

10-1-2024 బుధవారం సంపుటి : 29 సంచిక : 341, పేజీలు : 12 వెల : 6.50

చంద్రుడిపైకి అమెరికా ల్యాండర్ ప్రయోగం విఫలం 5లో

అయోధ్యకు చేరుకున్న 44 అడుగుల ధ్వజస్తంభం

# బోయింగ్ డేంజర్ బెల్స్..

## మరిన్ని విమానాల్లో లూజ్ బోల్టుల గుర్తింపు

**వాషింగ్టన్, జనవరి 9:** బోయింగ్ 737మ్యాక్స్ రకం విమానాలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి.గతంలో వరుస ప్రమాదాలతో భయపెట్టిన ఈ విమానాలు, ఇప్పుడు సాంకేతిక సమస్యలతో ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా అమెరికాలోని యునైటెడ్ ఎయిర్‌లైన్స్ సంస్థ తమ బోయింగ్ విమానాల్లో తనిఖీలుచేపట్టింది. 10 విమానాల్లో బోల్టులు వదులుగా ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికాలో 737 మ్యాక్స్ మోడల్ విమానాలు నడుపుతున్న రెండు సంస్థల్లో ఇది కూడా ఒకటి.' శనివారం నుంచి మా విమానాల్లో తనిఖీలు చేస్తున్నాం. డోర్ ప్లగ్‌లు బిగించే సమయంలో తలెత్తిన సమస్యలు ఇంకా ఉన్నట్లు గుర్తించాం' అని ఆ ఎయిర్‌లైన్స్ పేర్కొంది. అలాస్కా ఎయిర్‌లైన్స్ తనిఖీల్లోనూ ఇలాంటి లోపాలను గుర్తించినట్లు తెలుస్తోంది. యునైటెడ్ ఎయిర్‌లైన్స్ 737 మ్యాక్స్‌పై ఆందోళనలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో తనిఖీలపై మార్గదర్శకాలను తయారు చేసేందుకు బోయింగ్-అమెరికా ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలను బోయింగ్ ఎఫ్ఎఎ వద్దకు పంపింది. మ్యాక్స్ విమానాలను వాడుతున్న ఎయిర్‌లైన్స్‌తో తాము టచ్‌లో ఉన్నామని తెలిపింది. అలాస్కా ఎయిర్‌లైన్స్ ప్రస్తుత పరిణామాలపై స్పందిస్తూ, తుది మార్గదర్శకాల కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. 737మ్యాక్స్ విమానాల్లో ఎమర్జెన్సీ ఎగ్జిట్‌ను రీప్లేస్ చేసేందుకు వీలుగా డోర్‌ప్లగ్ ప్యానళ్లను అమర్చుతున్నారు. చాలా మంది ఆపరేటర్లు పల్చటి వెర్షన్‌లను వాడుతున్నారు. వీటిని రెండు దశల్లో బిగిస్తారు. తొలుత విడిభాగాల సరఫరాదారు స్పిరిట్ ఏరోసిస్టమ్స్ తాత్కాలికంగా అమర్చగా, ఆ తర్వాత మిగిలిన పనిని బోయింగ్ పూర్తి చేస్తోంది. ఈ నేపథ్యంలో రెండు సంస్థల తయారీ, నిర్వహణ రికార్డులనుకూడా ఇప్పుడు ఎఫ్ఎఎఅధికారులు తనిఖీలు చేస్తున్నారు. విమానంలో అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు కేవలం 9సెకన్లలో వందలమంది ప్రయాణికులను కిందకుదించాలి. ఒకటే ఎగ్జిట్ డోర్ ఉంటే ఇది సాధ్యం కాదు. అందుకే



విమానాల్లో తగినన్ని ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు ఉండాలి. విమానంలో కొన్ని చోట్ల వీటిని అమర్చడం సాధ్యం కాదు.దీంతో డోర్‌ప్లగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. సాంకేతికంగా ఇవి అత్యవసర ద్వారాలు కాదు. అక్కడ ఉన్న సీటు పక్కన కిటికీ కూడా సాధారణంగానే ఉంటుంది.



మంగళవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

# ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదు..

## విజయవాడలో సిఇసిని కలిసిన చంద్రబాబు, పవన్

## నకిలీ ఓట్లను అధికారపార్టీ చేర్చుతున్నదంటూ సిఇసికి బాబు, పవన్‌ల ఫిర్యాదు

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని, అందుకే నకిలీ ఓట్లు చేర్చేందుకు ఆ పార్టీ నైతలు కుట్ర చేస్తున్నారని శాసనసభలో విపక్షనేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో అరాచకాలు,అక్రమాలు హద్దులు మీరి సాగుతున్నాయన్నారు.విజయవాడ నోవాటెల్ హోటల్‌లో కేంద్రఎన్నికల సంఘం ≫2

# 'పిలుపు'లతో భయం..భయం!

## వైఎస్సార్సీపీలో ఆసక్తికర పరిణామాలు

## సిఎం జగన్ నుంచి పిలుపు వచ్చిందంటే ఏమవుతుందోననే ఆందోళనలో నేతలు

## కొలను పార్థసారథి చంద్రబాబుతో భేటీ అయినట్లు కథనాలు

## సీరియస్‌గా మారిన పద్మావతి వ్యవహారం

## ఆశ, నిరాశల మధ్య పలువురు ఎమ్మెల్యేలు



**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అధికార వైకాంగ్రెస్ పార్టీలో ఎప్పటికప్పుడు ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి.పలువురు అభ్యర్థులను సీఎం జగన్ తన కార్యాలయానికి పిలిపించి మాట్లాడుతున్నారు. వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్టు ఇచ్చేదిలేనిది ఖరాఖండిగా తెల్చిచెబుతున్నారు.ఈ క్రమంలో కొందరు సీటు దక్కని వారు అధిష్టానంపై తిరుగుబాటు చేస్తుంటే, కొందరు కిమ్మనడంలేదు. పిలుపులు వస్తే టిక్కెటు రాదనే భయం వైకాంగ్రెస్ ఎంఎల్‌ఏలో నెలకుంది,అయితే ఈ క్రమంలో మాజీ మంత్రి,పెనమలూరు ఎంఎల్‌ఏ కొలను పార్ధసారధి వ్యవహారం సున్నిత పరిస్ధితులకు దారి తీసింది.పెనమలూరు టిక్కెట్టుపై అధిష్టానం ఎటువంటి నిర్ణయం తీసుకోకమునుపే పార్ధసారధి హైదారాబాద్‌లో విపక్షనేత చంద్రబాబును కలిసినట్లు సంచలన కథనాలు వెలుగులోకి వచ్చాయి,ఈ క్రమంలో ఆయనతో జిల్లా ఇన్‌చార్జ్ అయోధ్య రామిరెడ్డి ప్రత్యేకంగా బేటీ అయ్యారు. పార్ధసారధి పార్టీ అంశంపై మాజీ మంత్రి కొడాలి నాని, పెనమలూరు ఎంఎల్‌ఏ కైలే అనిల్‌కుమార్ తీవ్రంగా ప్రతిస్పందించారు. పార్ధసారధి పార్టీ మారరని స్పష్టం చేసారు.పార్ధసారధిని సీఎం జగన్ పిలిపించి మాట్లాడారు.ఈ క్రమంలోను ఆయన పార్టీ మారతారనే కథనాలు ప్రచారంలో ఉన్నాయి.తన కొత్త ప్రభుత్వంలో మంత్రి వర్గంలో బెర్తును ఖాయం చేస్తేనే తాను వైకాంగ్రెస్‌లో ఉంటానని ఆయన సీఎంతోనే నేరుగా బేరం పెట్టిన కథనాలు ప్రచారంలో ఉన్నాయి. శింగనమల ఎంఎల్‌ఏ పద్మావతి జొన్నలగడ్డ వ్యవహారంగా సీరియస్‌గా మారింది. ఆమె సామాజిక మాధ్యమాల వేదికగా తమ నియోజకవర్గానికి నిధుల కేటాయింపు జరగలేదంటూ విమర్శించినట్లు వచ్చిన కథనాలను ఆమె ఖండించారు.ఆమె సీఎం జగన్‌తో సమావేశం కానున్నారు.ఆ దిశలో సీఎం జగన్ కార్యాలయం నుంచి పిలుపు వచ్చింది.పార్టీ విడుదల చేసిన రెండు జాబితాల్లో పలువురు ఎమ్మెల్యేలకు సీటు లేకుండా పోయింది. ఈ జాబితాలో మంత్రి గుడివాడ అమర్నాథ్ కూడా ఉన్నారు. అనకాపల్లిలో వైకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొత్త నియోజకవర్గ ఇంచార్జ్‌గా మలసాల భరత్ కుమార్ పరిచయ సమావేశంలో మంత్రి అమర్నాథ్ తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు సమాచారం.నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళడం పట్ల ఆయన బాధతో కన్నీటి పర్యంతమైనట్లు సమాచారం.ఈ పరిణామాల నడుమ ఆయన జిల్లాలోనే మరో నియోజకవర్గంలో సీటు కేటాయిస్తున్నట్లు సమాచారం. ఇదే సందర్భంలో ప్రకాశంజిల్లా అధికారపార్టీ వర్గాల నడుమ వర్గవైషమ్యాలు కొనసాగుతున్నాయి.ఒకదశలో వీటిని పరిష్కరించేందుకు అధిష్టానం తీసుకున్న నిర్ణయాన్ని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి గౌరవిస్తానని చెప్పినట్లు సమాచారం. ప్రకాశం జిల్లాలో మాజీమంత్రి బాలినేని కేంద్రంగానే అధికార పార్టీ రాజకీయాలు జరుగుతున్నాయి.ఆ మధ్య ఈ అంశంలో తనకు ప్రాధాన్యత తగ్గిందని బాలినేని అలిగినా,తిరిగి దారి కొచ్చారంటున్నారు.ఈ పర్యాయం బాలినేనిని ఒంగోలుకు బదులుగా గిద్దలూరు నుంచి పోటీ చేయించాలని పార్టీ నాయకత్వం భావిస్తుంది. అందుకు ఆయన ఒప్పుకోవడం ≫2

# రాజ్యసభకు ముగ్గురిని ఖరారు చేసిన సిఎం జగన్

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నుంచి ఖాళీ కానున్న మూడు రాజ్యసభ స్థానాలకు వైకాంగ్రెస్‌పార్టీ తమ అభ్యర్థులను ఖరారు చేసింది.ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ నుంచి ఆరేళ్ల కింద రాజ్యసభకు ఎంపికైన వారిలో అధికారపార్టీకి చెందిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ నుంచి సీఎం రమేష్, కనకమేడల రవీంద్రకుమార్‌లు ఉన్నారు. వీరి పదవికాలం త్వరలో ముగియనుండడంతో మూడు స్థానాలకు ఎన్నిక జరగనుంది.ప్రస్తుత సమీకరణాల మేరకు మూడు స్థానాలను వైకాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉంది. ఖాళీ అయ్యే స్దానాల్లో ముగ్గురు అభ్యర్థులను సీఎం జగన్ ఎంపిక చేసారు.గతంలో బీసీలకు రాజ్యసభ్యులుగా ఎక్కువ అవకాశం కల్పించిన సీఎం జగన్ ఇప్పుడు ఖాళీ అవుతున్న సీట్లలో ఒకటి ఎస్సీలకు కేటాయించినట్లు సమాచారం. త్వరలో రాజ్యసభ్యకు పోటీ చేసే అభ్యర్థులను సీఎం జగన్ ప్రకటించనున్నారు.

# ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక

## బ్యాంకింగ్ ఉద్యోగుల కోసం తిరుపతిలో శిక్షణ సంస్థ

## సివిల్ సర్వీసు ఉద్యోగుల కోసం విశాఖలో శిక్షణ

## అధికారుల్లో అలసత్వం రాకూడదు: సిఎం జగన్

**విజయవాడ. జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ఉద్యోగ,ఉపాధి కల్పనకు ప్రత్యేక ప్రణాళికను ఏపీ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం జగన్ తెలిపారు.ఈ వర్గాల విద్యార్థులు,యువకుల ఉన్నత ఉద్యోగాల్లో అవకాశాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.వారికి సివిల్ సర్వీసుల్లో సహకారానికి జగనన్న సివిల్ సర్వీసు ప్రోత్సాహకాన్ని అమలులోకి తీసుకుని వచ్చి రూ.లక్ష వరకు ఆర్థిక సహకారం అందించామన్నారు.ఈ పథకం ద్వారా ఎందరికో ప్రయోజనం కలుగుతుందన్నారు.గ్రూప్ సర్వీసులకు ఎస్సీ,ఎస్టీల వర్గాలకు చెందిన అభ్యర్థులకు ఉచిత శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసామన్నారు..ఇందులో భాగంగా ఈ వర్గాల వారి సంక్షేమానికి సంబంధించి ఎప్పటికప్పుడు తాజా నివేదికలను తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి సాంఘిక సంక్షేమ కార్యక్రమాల అమలు అంశంలో అధికారుల్లో అలసత్వానికి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేస్తున్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రయోజనానికి ఉద్దేశించిన కార్యక్రమాలు కార్యాచరణలో లబ్దిదారులకు అందుబాటులో ఉండాలన్నారు.ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల్లో దర్యాప్తు ప్రగతిపై ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని సీఐడీలోని ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పరిధిలోని కేసుల దర్యాప్తు వింగ్ స్పందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దర్యాప్తునకు సంబంధించి ఎస్‌ఓపీ పంపాలన్నారు.దర్యాప్తులో ఈ ప్రక్రియను అనుసరిస్తున్నారా,లేదా అన్నదానిపై సమీక్ష చేయాల్సి వుందన్నారు.లోటు పాట్లను మూడు నెలల్లో సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్ళాలన్నారు.అణగారిన వర్గాలకు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు ఉండాలన్నారు. ఇప్పటికే గ్రామ సచివాలయాలను వారంలో ఒక సారి కలెక్టర్లు సందర్శించడాన్ని తప్పని సరి చేసామన్నారు. ఇకపై వారానికి ఒక సారి జిల్లా కలెక్టరు,జిల్లా ఎస్పీలు కలిసి ఎస్టీ,ఎస్సీ కాలనీల్లోకి వెళ్ళాలన్నారు.తద్వారా పోలీసులు అణగారిన వర్గాల సమస్యలను అర్దం చేసుకోవడంతో పాటు వారికి దగ్గరవుతారన్నారు.ఎస్సీ,ఎస్టీ కేసుల్లో అత్యాచారాలు,హత్యకు గురైన కుటుంబాలకు ఉద్యోగావకాశాలు,రూ.10లక్షల వరకు నష్ట పరిహారం అందిస్తామన్నారు.జిల్లా స్దాయిలో హైపవర్ విజిలెన్స్.మానిటరింగ్ కమిటీలు మూడు నెలలకు ఒకసారి సమావేశం కావాలన్నారు. ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం పరిధిలో కేసులపై జరిగే సమీక్షలో పాల్గొనాలన్నారు. ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు సంబంధించి కమిటీలో ఉన్న సభ్యులు తమ సలహాలు, సూచనలపై తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు మేధోమథనం చేయాలన్నారు.తదుపరి దీనిపై కార్యచరణకు దిగాలన్నారు.దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.36,605 కోట్లు వ్యయం చేసినట్లు సీఎం తెలిపారు.ప్రకాశం, కృష్ణాజిల్లాల్లో లిడ్‌క్యాప్, పాదరక్షల తయారీ యూనిట్లులో ఆసక్తి కలిగిన ఎస్సీ నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించినట్లు సీఎం స్పష్టం చేసారు.ఎస్సీ నిరుద్యోగులకు బ్యాంకింగ్ ఉద్యోగాల కోసం తిరపతి,సివిల్ సర్వీస్‌లకు వెళ్ళే వారికోసం విశాఖలో,గ్రూప్-1,గ్రూప్-2 ఉద్యోగాలకోసం విజయవాడలోను శిక్షణ ≫2




మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

# దొంగఓట్ల చేర్పునకు బాబు భారీ కుట్ర

## మాజీ సిఎం చర్యలపై సిఇసికి ఫిర్యాదు

## పార్లమెంట్ ఎన్నికలు ఉభయరాష్ట్రాల్లో ఒకే రోజు జరపాలి: విజయసాయి

**విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** చంద్రబాబు బోగస్ ఫిర్యాదులతో అర్హులైన ఓట్ల తొలగింపునకు కుట్ర పన్నారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆరోపించారు. లక్షల ఓట్లను తొలగించాలంటూ కోనేరు సురేష్ ద్వారా బల్క్ ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.మంగళవారం కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యులను ఆయనకలిశారు. తర్వాత మీడియాతో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఉద్దేశ్య పూర్వకంగానే వైఎస్ఆర్‌సీపీ ఓట్లను టార్గెట్ చేసిందన్నారు. మరో వైపు దొంగ ఓట్ల చేర్పుకు టీడీపీ పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే 4.36 లక్షల డూప్లికేట్ ఓట్లను గుర్తించామన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక వ్యక్తి ఇచ్చిన బల్క్ ≫2



# ఎస్సీల్లో 6శాతానికి తగ్గిన పేదరికం

## మంత్రి నాగార్జున

**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఏపీలో 12 శాతం ఉన్న పేదరికం 6శాతానికి తగ్గిందని, సీఎం జగన్ లోతైన ఆలోచనా సరళి సత్ఫాలితాలను చూపిస్తోందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు.సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్ స్కీమ్‌లను రాష్ట్రంలో పర్యటిస్తున్న జస్టిస్ బాలకృష్ణ కమిటీ ప్రశంసించినట్లు తెలిపారు. చాలా మంచి కార్యక్రమాలు చేస్తున్నదని కమిటీ సభ్యులు మెచ్చుకున్నట్లు చెప్పారు. ప్రతిపక్షాలు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయి. చంద్రబాబు మరోసారి అధికారం కోసం ≫2



మంగళవారం గుంతకల్లులో బస్సుయాత్ర సభకు హాజరైన నేతలు

# అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి వైఎస్సార్సీపీ

## సామాజిక బస్సుయాత్రలో నేతలు

**గుంతకల్లు టౌన్, జనవరి 9 ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ అనంతపురంజిల్లా గుంతకల్లులో మంగళవారం తలపెట్టిన సామాజిక సాధికారబస్సు యాత్ర సక్సెస్‌అయింది. నియోజకవర్గంలోని ≫2

# పటిష్టంగా భూహక్కు చట్టం

## అన్ని వర్గాల వారి అభిప్రాయాలను క్రోడీకరిస్తాం

## లాయర్లు ఆందోళన విరమించి విధులకు హాజరుకావాలి: మంత్రి ధర్మాన



**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రూపొందించిన భూహక్కు చట్టానికి అన్ని వర్గాల అభిప్రాయాలను క్రోడీకరిస్తూ మరింత పటిష్టంగా రూపొందిస్తామనిఏపీ రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు.ఈ విషయంలో ప్రజలు,న్యాయవాదుల సంఘాలు ఏ మాత్రం ఆందోళన చేందాల్సిన అవసరం లేదన్నారు.లాయర్లు ఆందోళన విరమించి విధులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేసారు. మంత్రి ధర్మాన ప్రసాదరావు మంగళవారం మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో భూమిపై హక్కులు అనే విధానంపై క్లారిటీ కోసం గతంలో అనేక ప్రయత్నాలు జరిగాయని . . 1989లో కేంద్ర ప్రభుత్వం ప్రొఫెసర్ డీసీ వైద్య ద్వారా కమిషన్ నియమించి ఎలాంటి రికార్డుల వ్యవస్థ ఉండాలో నివేదిక కోరారని చెప్పారు. ఆ కమిషన్ మన దేశంలో టైటిల్‌కి గ్యారెంటీ ఉండే వ్యవస్థ తీసుకురావాలని సిఫారసు ఇచ్చిందని చెప్పారు. ఇప్పటికప్పుడు రాష్రట ప్రభుత్వం తానంతట తానుగా టైటిలింగ్ యాక్ట్ తీసుకురావాలని ప్లానింగ్ కమిషన్ కేంద్ర ప్రభుత్వం 30 ఏళ్లుగా అధ్యయనం చేస్తోందని అన్నారు. శిస్తు వసూలు చేసుకోవడానికి 1బీ, అడంగల్ వంటివి మత్రమే తెచ్చారని తెలిపారు. భూమిపై ఇన్వెస్ట్‌మెంట్ పెట్టి ప్రాజెక్టులు టేకప్ చేసేలోపు కొన్ని వివాదాలు తలెత్తుతున్నాయని చెప్పారు. అందుకే దేశవ్యాప్తంగా 2019లోనే టైటిల్ గ్యారెంట్ చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించిందని గుర్తు చేశారు. టైటిలింగ్ గ్యారెంటీచట్టాన్ని తీసుకురావాలని అన్ని రాష్ట్రాలకు నీతి ఆయోగ్ సూచించిందని అన్నారు. నీతి ఆయోగ్ సూచనల మేరకు 2019 లోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రాష్ట్రపతికి పంపారని తెలిపారు. రెండు సార్లు వెనక్కి వెళ్లొచ్చి. 2023లో ఆమోదం పొందిందని చెప్పారు. దేశంలోనే సివిల్ కోర్టుల్లోని వివాదాల్లో 66శాతం భూములకు సంబంధించిందేనని చెప్పారు. ఆ 66 శాతంలో లక్ష ఆదాయంలోపు ఉన్నవారి కేసులో 90 శాతం ఉన్నాయని పేర్కొన్నారు. ఎన్సీఆర్బీరికార్డులు ప్రకారం 60శాతం హత్యలు భూవివాదాలు వల్ల జరుగుతు ≫2



మంగళవారం గుజరాత్‌లోని గాంధీనగర్‌లో తైమూర్ అధ్యక్షుడు డా.జోస్‌రామోస్‌తో భేటీ అయిన ప్రధాని మోదీ

## ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక

≫ ఖస్తున్నట్టు వివరించారు.ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అందిస్తున్న సహకారానికి సంబంధించిన ప్రతి దళిత,ఆదివాసీ లబ్ధిదారునికి తెలియచేయాలన్న సీఎం ఆదేశాలను అనుగుణంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఎస్సీ,ఎస్టీల సంక్షేమంతో పాటుగా వారికి వర్తించాలని అన్నిహక్కులను ఇందుకు అనుగుణంగా సీఎం జగన్మోహనరెడ్డి కీలకాదేశాలను అధికారయంత్రాంగానికి ఇచ్చారు.ఈ అంశానికి సంబంధించి సీఎం జగన్మోహనరెడ్డి అధికారుల పలు మార్గదర్శకాలు ఇవ్వడంతో పాటుగా ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రయోజనాలపై దృష్టి పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు నిర్దేశించారు.వారి హక్కులను కాలరాయడానికి ప్రయత్నించే అరాచకశక్తులను అత్యంత కఠినంగా అణచివేస్తామని స్పష్టం చేసారు. దళిత,ఆదివాసీ వర్గాలకు వ్యతిరేకంగా నేరాలకు పాల్పడే వారు ఎవ్వరైనప్పటికి ఉపేక్షించేది లేదని తెల్చిచెప్పారు.ఎస్సీ,ఎస్టీ చట్టానికి సంబంధించి రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా పోలీసుశాఖ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు.తప్పుచేసిన వారు తమ వారైనా సరే. సంబంధిత పోలీసు అధికారులపై ఆ శాఖ అత్యంత కఠినంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అణగారిన వర్గాలు పోలీసులు దగ్గరయ్యే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అధికారులతో కమిటీ సభ్యులు సమావేశమై.వీటిపై మరోసారి చర్చించాలన్నారు. ప్రత్యేక కోర్టులపైనా ,ప్రత్యేకంగా న్యాయవాదుల నియామకంపైనా,బాధితులకు అందాల్సిన సహాయంపైన దృష్టి పెట్టాలన్నారు.హోంమంత్రి.పట్టాభిప్పుడి,ఉపముఖ్యమంత్రులు.ఇతరమంత్రి పదవులను ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన వారన్నారు. అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుకూడదనే ఉద్దేశంతోనే,వారికి కంపర్ట్ అవ్వడానికి ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.ఎస్సీఎస్టీ అత్యాచారం.హాత్యకు గురైన వారి కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తున్నామన్నారు.ఎస్సీ,ఎస్టీలపై వేధింపుల నిరోధక చట్టం అమలుపై రా ష్ట్ర స్థాయిస్టేటివెల్ హైపవర్ విజిలెన్స్,మానిటరింగ్ కమిటీ సమావేశాల నిర్దేశిత వ్యవధిని పెట్టుకుని నిర్వహించాల్సి వుందన్నారు.ఈ సమావేశాల నిర్ణయాలు కచ్చితంగా అమలు చేయాలన్నారు.ఎస్సీలకు, ఎస్టీలకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకునే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.

## ఆ నలుగురిపై టిడిపి కూడా అనర్హత పిటిషన్

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ నుంచి వైకాంగ్రెస్ పార్టీకి వెళ్లిన నలుగురు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ ఇవ్వాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది.కరణం బలరాం, వల్లభనేని వంశీ, వాసుపల్లి గణేష్, మద్దాలి గిరిపై టీడీపీ అనర్హత పిటిషన్‌ను శాసనసభ స్పీకరుకు ఇవ్వనుంది.అనర్హత పిటిషన్‌ను బలం చేకూర్చేలా ఆధారాలతో సహా స్పీకరుకు టీడీపీ ఫిర్యాదు చేయనున్నది. ఇందుకు సంబంధించిన పిటిషన్ రెండు రోజుల్లో అందివ్వనున్నది.

## ఎస్సీలో 6శాతానికి తగ్గిన పేదరికం

≫ అర్జులు చాచుతున్నారు. ఐదుగు బలహీన వర్గాలను సీఎం జగన్‌కు దూరం చేసేందుకు కుయు క్తులు పన్నుతున్నారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే ఒక్క కార్యక్రమం చంద్రబాబు గతంలో చేయలేదు. మేధావులు జగన్ పాలనను మెచ్చుకుంటున్నారు. 175 నియోజక వర్గాల్లో చంద్రబాబు అభ్యర్థులను పెట్టలేకపోతున్నారు. పవన్ కళ్యాణ్‌కు స్థిరత్వం లేదు. 2014లో టీడీపీతో కలిసి పనిచేసిన పవన్ కళ్యాణ్ ఆ తర్వాత తండ్రీ కోడుకులు అవినీతి పరులని స్వయంగా చెప్పాడు. విజయవాడలో అంబేద్కర్ విగ్రహాన్నీ సీఎంజగన్ త్వరలో ఆవిష్కరించనున్నారు. ఐదేళ్ల అధికాకారంలో ఉన్న చంద్రబాబు అంబే ద్కర్ విగ్రహాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారు. దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని రాష్ట్రంలో పర్యటిస్తున్న జస్టిస్ బాలకిషన్ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీకి కోరామన్నారు. గతంలో దళిత క్రైస్తవులను ఎస్సీల్లోచేర్చాలని అసెంబ్లీలో తీర్మానంచేసి కేంద్రానికి పంపినవిషయాన్ని వారిదృష్టికి తీసుకెళ్లామన్నారు.

## 'పిలుపు'లతో భయం..భయం!

≫ లేదని ప్రచారం కొంతకాలంగా సాగుతోంది. బాలినేని ఒప్పించే విషయంలో అధిష్ఠానం విజయవంతం అయినట్లు ప్రచారం బలీయంగా ఉంది. గిద్దలూరు నుంచి పోటీ చేసేందుకు అంగాకరించిన బాలినేని శ్రీనివాసరెడ్డి ఇందుకోసం కొన్నిషరతులు పెట్టారంటున్నారు. తాను గిద్దలూరు నుంచి పోటీ చేస్తానని ఒంగోలు పలు సీట్లలో తాను సూచించిన వ్యక్తులకే టికెట్లు ఇవ్వాలని ఆయన పార్టీ అధిష్ఠానాన్ని కోరినట్లు సమాచారం.సంతనూతలపాడులో తాను సూచించిన వ్యక్తిని అభ్యర్థిగా ప్రకటించాలని బాలినేని శ్రీనివాసరెడ్డి కోరారంటున్నారు. ఇందుకు అధిష్టానం అందుకు అంగీకరించలేదంటున్నారు.ఇక్కడ అభ్యర్థి ప్రకటన జరిగిన తరువాత వెంకిపెగ్గిన తరువాత వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేసినట్లు సమాచారం. అయితే అధిష్ఠానం ఇందుకు ప్రత్యామ్నాయంగా ఇచ్చిన అవకాశాన్ని బాలినేని అంగీకరించారంటున్నారు. బాలినేని స్థానంలో ఒంగోలు నుంచి ఎవరిని బరిలోకి దింపాలనే దానిపై కూడా వైసీపీ అధిష్ఠానం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. సిద్ధారాఘవరావు లేదా దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌లో ఒకరికి ఒంగోలు సీటు ఇవ్వనున్నారని సమాచారం. వీరిలో ఒకరికి ఎమ్మెల్యే సీటు మరోకరికి ఒంగోలు ఎంపీ సీటు ఇచ్చేందుకు వైసీపీ నాయకత్వం కసరత్తు చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇన్‌ఛార్జుల మార్పులు చేర్పులు చేస్తున్న సీఎం జగన్ ఇదే క్రమంలో ప్రకాశం పంచాయితీకి కూడా ముగింపు పలకబోతున్నారని తెలుస్తోంది. ఎన్టీఆర్ జిల్లాలో తిరువూరు ఎంఎల్‌ఏ కొక్కిలిగడ్డ రక్షనిధి ఈ పర్యాయం టిక్కెట్టు ఇచ్చే అవకాశం లేదంటున్నారు.పామర్రులో కైలే అనిల్‌కుమార్‌కు మారుస్తున్నట్లు వార్తలు వస్తుంటే,ఆయన మళ్ళీ టిక్కెట్టు లభిస్తోందంటున్నారు. అయితే అభ్యర్థుల మార్పులు,చేర్పులపై తుది నివేదిక ఒకటి,రెండు రోజుల్లో బయటకు వచ్చే అవకాశం ఉంది.

## ప్రభుత్వంపై ప్రజల తిరుగుబాటు తప్పదు..

≫ నిర్వహించిన సమీక్షకు చంద్రబాబు,పవన్ కళ్యాణ్ హాజరయ్యారు.సీఈసీ రాజీవ్‌కుమార్‌ను కలిసి రాష్ట్రంలో ఓటర్ల జాబితాలో జరుగుతున్న అక్రమాల గురించి వివరించారు.రాష్ట్ర ఎన్నికల సంఘం ఫిర్యాదులపై సరిగ్గా స్పందించడం లేదని స్పష్టం చేసారు.ఈ సందర్భంగా నాయకులిద్దరు మీడియాతో మాట్లాడారు.చంద్రబాబు మాట్లాడుతూ ఓటర్ల జాబితాల్లో అవకతవకలపై సీఈసీకి ఫిర్యాదు చేసామన్నారు.రాజకీయ పార్టీల నేతలు,కార్యకర్త_లపై అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారన్నారు.టీడీపీ,జనసేన నేతలపై సుమారు 6-7వేల కేసులు పెట్టారన్నారు.పుంగనూరు కేసులో 200మందికిపైగా జైలుకు వెళ్ళి వచ్చారన ్నారు.ఎన్నికల్లో ఎవరిని పనిచేయకుండా చేసేందుకే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.వైకాంగ్రెస్ పార్టీ అరాచకాలను సీఈసీకి వివరించామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.,ఎన్నికల విధులకు అనుభవం ఉన్న సిబ్బందిని నియమించాలన్నారు.సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు విధుల్లో ఉండబోరా ?,టీచర్లంటూ 2,600మంది మహిళా పోలీసులను నియమించారు.అవసరమైతే కేంద్ర పోలీసు పరిశీలకులను రాష్ట్రానికి పంపాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు మా ప్రయత్నా న్నిస్ని చేస్తామన్నారు.ఒక్క దొంగ ఓటు ఉన్నా ఈసీ దృష్టికి తీసుకునికెళ్ళేలా పనిచేస్తామన్నారు.జనసేన అధినేత పవన్‌కలా ్యణ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో నమోదవుతున్న దొంగ ఓట్లపై సీఈసీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు,చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపు లక్షకుపైగా దొంగ ఓట్లు నమోదయ్యాయని ఆరోపించారు.వైకాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అక్రమ కేసులు పెరిగి పోయాయన్నారు. సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు అన్ని అంశాలను సీఈసీకి వివరించారని తెలి పారు. రాష్ట్రంలో టీడీపీ,జనసేనతో కూడిన కూటమి కచ్చితంగా అధికారంలోకి వస్తుందన్నారు.

## పటిష్టంగా భూహక్కు చట్టం

≫ న్నాయని అన్నారు. దేశ ప్రజల క్షేమం కోసం ఒక ప్రయత్నం జరుగుతుందని 17 వేల గ్రామాల్లో రెవెన్యూ రికార్డుల అప్టేషన్, సర్వే జరుగుతున్నాయిన చెప్పారు. ప్రపంచంలోనే అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగిస్తున్నామని, వివాదాలు లేని రికార్డులు తయారువుతాయని చెప్పారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి ఏపీలో జరుగుతున్న సర్వే గురించి తెలసుకుంటున్నారని అన్నారు. రికార్డులన్నీ అప్ డేట్ అయ్యాక, సర్వే పూర్తయ్యాక చట్టం నోటీ పై చేస్తామని చెప్పారు. ఇదంతా అయ్యేందుకు కొన్ని నెలల సమయం పడుతుందని పేర్కొన్నారు. ఇప్పటికప్పుడు చట్టాన్ని ఆగమేఘాల మీద అమలు చేయడం లేదని అన్నారు. అన్నీ చట్ట ప్రకారం జరుగు తాయని, న్యాయస్థానాలు ఇచ్చే సలహాలు తీసుకుంటామని చెప్పారు. ఇంకా ఎలాంటి రూల్స్ విధించాలో కసరత్తు జరుగుతోందని తెలిపారు. భారత ప్రభుత్వం అధ్యయనం చేసిన అంశాల్ని రాష్ట్ర ప్రభుత్వం ముందుగానే టేకప్ చేసిందని పేర్కొన్నారు. రూల్ ఫ్రేమ్ చేసేటప్పుడు అందరి సలహాలు పాటిస్తామని అన్నారు.



మంగళవారం రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర ఎన్నికల బృందం

# రాజకీయ పార్టీల నేతలతో ఇసి ప్రతినిధుల సమీక్ష

### ఎన్నికల సన్నద్ధతపై చర్చలు, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో పర్యటిస్తున్న సిఇసి

**విజయవాడ,జనవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత,ఓటర్ల జాబితా పరిశీలన,వివిధ రాజకీయ పార్టీలతో సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల బృందం విజయవాడ చేరుకుంది.ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు మూడు రోజులపాటు కేంద్ర ఎన్నికల కమిషన్ పర్యటించనుంది. ఇందుకోసం ఎన్నికల అధికారుల బృందం విజయవాడ సోమవారం రాత్రి చేరుకుంది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లుతో కూడిన ఎన్నికల బృందం విజయవాడకు చేరుకోగానే వారికి జిల్లా కలెక్టర్ ఎస్,ఢిల్లీరావు,రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్‌కుమార్ మీనా వారికి ఘనస్వాగతం పలికారు, కేంద్ర ఎన్నికల కమిషన్ బృందం మంగళవారం ఉదయం నోవాటేల్ హోటల్‌లో రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలను చర్చలకు ఆహ్వానించింది.వైకాం గ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి,టీడీపీ అధినేత చ ంద్రబాబు,జనసేన అధినేత పవన్ కల్యాణ్,సీపీఎం.సీపీఐ.బీఎస్పీ,ఆఫ్,కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ సమావేశానికి హాజరయా ్యరు.పలు అంశాలపై వారు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో మాట్లాడారు..విపక్షాల నేతలు ఓటర్ల జాబితాలో అక్రమాలకు ప్రభుత్వ పాల్పడిందని ఆరోపించారు.అక్రమాలకు బీజం వేసి,ఇతర ప్రాంతాల వారిని ఇక్కడ ఓటర్లుగా టీడీపీ చేర్చిందని,ఇప్పుడు తప్పు కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తుందని అధికార పక్ష నాయకులు ఆరోపించారు. ఓటర్ల జాబితాలో తప్పులు, ఫిర్యాదులపై రాష్ట్ర సీఈవో ముఖేష్‌కుమార్ మీనాతో కేంద్ర ఎన్నికల అధికారులు చర్చించారు.వివిధంశాలపై కేంద్ర ఎన్నికల బృందానికి ఆయన వివరణ ఇచ్చారు. జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లు, ఎస్పీలతో సీఈసీ సమీక్షను నిర్వహించారు.ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ,పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,ఈవీఎంల పరిశీలన తదితరంశాలపై పలు మార్గదర్శకాలు చేసారు. సమీక్షల అనంతర సీఈసీ బృందం ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల్లో పర్యటించింది.పోలింగ్ సిబ్బంది నియామకం,వారికి శిక్షణ,బందోబస్తు. ఎన్నికల సన్నద్ధతపై ఈ నెల 10న సీఈవో ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు.ఎన్నికల కమిషన్ కేంద్ర విభాగాలు, సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులతో బేటీ అవుతుంది. ఈనెల 10న సాయత్రం 4.30 గంటలకు సీఈసీ, కమిషనర్ల మీడియా సమావేశం జరగనుంది.

**ఐదు అంశాలను సీఈసీ దృష్టికి తీసుకుని వెళ్ళాం: సీపీఎం:** విజయవాడ నోవేటేల్ హోటెల్‌లో సీఈసీని కలిసిన అనంతరం సీపీఎం బృందం మీడియాతో మాట్లాడుతూ అయిదు అంశాలను కేంద్ర ఎన్నికల కమీషన్ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిపారు. ఓట్ల అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.తెలంగాణాలో ఓటు వేసిన వారు ఏపీలోను ఓట్లు వేస్తారని సమాచారం ఉందన్నారు.అవి అరికట్టాలని ఈసీని కోరినట్లు తెలిపారు.పలు అంశాలపైన సీఈసీకి వివరించామన్నారు.

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:09/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 566778
2nd Prize Rs.7000/- 82810
3rd Prize Rs.3500/-
05818 12444 40082 42437 45338
49237 58371 77075 79379 96953
4th Prize Rs.200/-
0513 1308 2106 2178 3979 5080 5234
6788 7682 9148
5th Prize Rs.100/-
0028 0591 1288 2520 3579 4483 5278
6518 8272 8767
6th Prize Rs.50/-
0167 1586 2868 4683 6285 7774 9047
0351 1663 3020 4833 6601 7962 9127
0394 1721 3023 4913 6714 7999 9183
0476 1830 3277 4928 6779 8004 9244
0576 1972 3584 4940 6789 8141 9249
0654 2052 3767 5201 6916 8258 9280
0724 2213 3778 5310 6950 8417 9545
0834 2293 3865 5332 7116 8422 9771
0875 2363 3904 5442 7245 8485 9881
1113 2364 3936 5515 7300 8539 9974
1130 2402 4056 5810 7331 8715
1137 2476 4187 5961 7381 8725
1176 2488 4398 5974 7386 8757
1258 2545 4406 6071 7716 8842
1482 2565 4465 6073 7763 8934

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 988942
2nd Prize Rs.7000/- 20582
3rd Prize Rs.3500/-
18106 27669 39983 52325 54041
68469 73386 82048 87034 91336
4th Prize Rs.200/-
0257 2547 3064 6011 7725 7797 8271
8542 9096 9454
5th Prize Rs.100/-
1184 1204 1595 1832 3788 3868 5331
5835 6670 9940
6th Prize Rs.50/-
0041 1164 2511 4674 6217 7381 8775
0203 1271 2548 4790 6293 7597 8881
0298 1286 2710 4808 6330 7608 8966
0358 1375 2747 4855 6350 7808 8971
0505 1417 2787 4896 6376 7816 9049
0538 1656 2875 4905 6502 7827 9275
0541 1761 2948 5026 6535 7895 9400
0586 1776 3231 5077 6616 8043 9507
0635 1816 3235 5211 6701 8112 9952
0714 1872 3678 5235 6785 8166 9996
0715 1892 3730 5353 6940 8184
0729 1928 3876 5601 6943 8421
0832 1937 4009 5771 7008 8534
0989 2106 4284 5819 7171 8601
1015 2433 4598 5854 7305 8638

**ROSA DEAR SUPER TUESDAY**
DrawDate on:09/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 378867
2nd Prize Rs.7000/- 73491
3rd Prize Rs.3500/-
07848 25805 29205 38776 49007
57101 72696 90846 93632 99119
4th Prize Rs.200/-
0132 1073 2121 3554 3791 7285 7359
7522 7641 9954
5th Prize Rs.100/-
2160 3365 3958 4420 5509 6123 8171
9377 9553 9721
6th Prize Rs.50/-
0186 1372 2929 5303 6543 8347 9297
0254 1443 3147 5468 6622 8356 9354
0279 1733 3150 5566 6788 8375 9426
0392 1759 3180 5762 6804 8479 9576
0554 1845 3478 5770 6888 8609 9638
0685 1937 3764 5818 6889 8633 9742
0693 2040 3995 5870 7168 8654 9801
0749 2047 4003 5921 7322 8709 9936
0825 2069 4187 6109 7361 8951 9978
0839 2071 4291 6130 7677 8990 9995
1001 2105 4906 6379 7904 9029
1109 2214 4932 6436 7912 9039
1174 2287 5059 6437 7944 9143
1227 2321 5076 6443 8260 9155
1324 2893 5238 6484 8291 9252

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 189481
2nd Prize Rs.7000/- 18342
3rd Prize Rs.3500/-
09614 09643 29045 34826 37299
44780 45256 50606 61504 65009
4th Prize Rs.200/-
0164 0788 2677 4320 4785 5025 8014
8371 9036 9962
5th Prize Rs.100/-
2262 2896 3715 4407 7430 7631 8199
9534 9667 9850
6th Prize Rs.50/-
0029 1597 2810 4073 6630 7787 9158
0035 1636 2834 4077 6739 7904 9163
0484 1663 2945 4228 6777 8016 9239
0540 1762 2994 4516 6812 8044 9335
0559 2043 3027 4746 6962 8258 9336
0699 2157 3042 4851 7137 8357 9459
0785 2290 3065 5409 7248 8500 9596
0936 2332 3081 5533 7265 8513 9744
1227 2360 3138 5535 7387 8615 9768
1295 2465 3245 5602 7546 8750 9828
1339 2467 3277 5605 7647 8769
1422 2575 3641 5760 7692 8950
1465 2635 3663 5897 7701 8997
1490 2700 3871 5950 7747 9027
1572 2705 3877 6581 7768 9125

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:09/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 242300
2nd Prize Rs.7000/- 98413
3rd Prize Rs.3500/-
36198 48347 54239 71938 79020
82101 84870 85816 95101 96711
4th Prize Rs.200/-
1743 2959 3876 5577 6206 6835 7045
7148 8539 8711
5th Prize Rs.100/-
0788 1747 2638 4916 5046 5134 5167
5501 7566 8899
6th Prize Rs.50/-
0164 1357 2980 4766 5917 7379 9175
0176 1455 3017 4879 6074 7438 9190
0185 1476 3296 5015 6192 7506 9205
0276 1667 3331 5082 6351 7653 9268
0365 1738 3439 5169 6514 7712 9282
0464 1901 3585 5175 6547 8083 9315
0661 2220 3611 5333 6666 8084 9352
0811 2390 3662 5386 6676 8174 9549
0915 2462 3886 5403 6804 8212 9773
0949 2532 3929 5504 7153 8247 9966
0972 2587 4319 5527 7219 8272
1165 2608 4429 5615 7314 8301
1186 2720 4584 5649 7315 8544
1240 2822 4589 5697 7321 8771
1258 2903 4748 5813 7361 8873

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 863437
2nd Prize Rs.7000/- 72920
3rd Prize Rs.3500/-
20055 21200 29304 36061 42904
56592 62682 68690 81425 81831
4th Prize Rs.200/-
2140 3908 5680 6307 6422 6923 7505
8118 9303 9764
5th Prize Rs.100/-
1115 2619 3409 6024 7365 7550 7784
8383 9417 9424
6th Prize Rs.50/-
0076 1804 3417 5571 6706 7584 8855
0111 1899 3757 5592 6850 7592 8873
0394 1931 3779 5628 6901 7620 9223
0428 2105 4017 5654 7036 7890 9234
0821 2200 4033 5745 7117 8041 9278
0843 2294 4066 5850 7213 8057 9310
0862 2354 4078 5926 7279 8221 9317
0876 2555 4167 6080 7280 8322 9428
0932 2624 4318 6160 7291 8568 9593
1081 2751 4334 6294 7338 8613 9869
1404 2834 4415 6308 7385 8614
1449 3211 4469 6541 7404 8627
1463 3219 4822 6655 7446 8689
1627 3260 5148 6683 7504 8693
1802 3393 5561 6691 7528 8817

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:09/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 418197
2nd Prize Rs.7000/- 84763
3rd Prize Rs.3500/-
06436 08530 26936 34726 44088
64557 74660 77547 81679 99472
4th Prize Rs.200/-
1058 1788 2141 2420 3486 3640 5128
6377 7188 7363
5th Prize Rs.100/-
1785 2266 2296 2318 5589 6517 7002
8628 9810 9834
6th Prize Rs.50/-
0058 1402 3616 4632 6239 8091 9085
0199 1496 3673 4864 6323 8131 9104
0231 1881 3867 4968 6363 8319 9126
0286 2051 3876 4982 6607 8405 9254
0382 2357 4065 5253 6822 8517 9381
0497 2393 4169 5277 6885 8520 9673
0644 2411 4204 5323 7039 8546 9763
1017 2723 4256 5351 7200 8551 9808
1049 3009 4311 5401 7269 8590 9905
1077 3047 4358 5483 7306 8723 9965
1083 3160 4454 5569 7357 8827
1111 3244 4465 5577 7703 8978
1146 3279 4528 5807 7827 9033
1309 3357 4546 5886 7846 9040
1342 3476 4587 6059 7970 9069

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 396318
2nd Prize Rs.7000/- 82848
3rd Prize Rs.3500/-
09396 12092 12134 20574 27232
28754 56649 62027 68117 98957
4th Prize Rs.200/-
0028 0418 1050 2230 2243 2952 5512
5551 6306 8319
5th Prize Rs.100/-
2016 2108 2539 3006 4347 6938 7409
7978 8620 9631
6th Prize Rs.50/-
0126 1396 3033 4684 6929 8053 9010
0314 1422 3412 4688 7067 8134 9178
0373 1464 3433 4753 7121 8138 9423
0409 1512 3461 4932 7231 8254 9543
0539 1724 3645 5092 7318 8369 9577
0552 1816 4147 5098 7377 8374 9704
0579 1960 4184 5264 7447 8492 9709
0601 2160 4266 5604 7469 8524 9934
0633 2262 4291 5664 7562 8543 9955
0831 2299 4297 5796 7587 8583 9957
0843 2455 4301 5992 7634 8659
0928 2496 4328 6265 7689 8675
1140 2521 4424 6352 7741 8710
1252 2600 4460 6618 7801 8765
1312 2706 4474 6793 8029 8950

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:09/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 233399
2nd Prize Rs.7000/- 47154
3rd Prize Rs.3500/-
37797 50470 54119 55006 63926
66442 74547 86283 88515 91638
4th Prize Rs.200/-
1368 1968 3213 3550 3884 6046 7991
8479 8678 9866
5th Prize Rs.100/-
2553 4483 4824 5241 5462 6302 7129
8366 9262 9523
6th Prize Rs.50/-
0025 1588 3391 4776 6238 7164 8530
0096 1775 3572 4826 6244 7309 8612
0388 1800 3580 4934 6315 7349 8884
0535 2081 3630 5162 6478 7532 9150
0560 2310 3659 5278 6492 7569 9353
0654 2484 3732 5459 6536 7588 9393
0747 2541 3828 5795 6756 7607 9610
0760 2647 4239 5800 6816 7682 9660
0956 2742 4257 5813 6841 7868 9760
1186 2821 4324 5856 6858 7918 9997
1295 2867 4401 5870 6937 8026
1354 3050 4431 5989 6986 8093
1504 3221 4597 5990 7048 8110
1529 3325 4671 5997 7067 8431
1582 3362 4716 6042 7140 8481

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 637339
2nd Prize Rs.7000/- 56531
3rd Prize Rs.3500/-
10028 12871 19352 33278 42989
67274 70169 70701 71646 81796
4th Prize Rs.200/-
1456 1739 3144 4157 4441 5580 5849
6656 6912 9596
5th Prize Rs.100/-
0678 0908 1092 4009 5022 5197 5995
6392 7450 9437
6th Prize Rs.50/-
0024 1019 2466 5013 6764 7851 9034
0058 1038 2873 5037 6822 7875 9037
0097 1107 2875 5073 6911 7980 9225
0138 1117 2878 5161 7044 8015 9229
0222 1208 2999 5496 7184 8193 9265
0226 1299 3228 5502 7185 8241 9588
0294 1326 3356 5740 7205 8279 9670
0299 1507 3375 5771 7212 8380 9675
0340 1566 3426 5829 7285 8453 9690
0347 1899 3613 6097 7297 8471 9792
0402 1930 3890 6205 7405 8659
0430 1986 3973 6367 7466 8805
0705 2039 3997 6460 7561 8807
0809 2397 4045 6565 7615 8843
1015 2465 4178 6574 7797 9003

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:09/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 742538
2nd Prize Rs.7000/- 53832
3rd Prize Rs.3500/-
18397 18905 29867 31886 42287
53495 64306 75136 86320 97418
4th Prize Rs.200/-
0701 1769 1779 2575 2577 3489 4414
8374 9356 9817
5th Prize Rs.100/-
0279 2676 2857 5534 5602 6455 6573
7263 7882 8892
6th Prize Rs.50/-
0192 1540 3101 4517 6128 7635 9259
0269 1645 3313 4777 6460 7791 9363
0503 1829 3427 4790 6653 7904 9364
0585 1842 3601 4843 6705 7989 9430
0624 1911 3624 4933 6722 8141 9469
0788 2019 3760 5083 6794 8503 9557
0915 2209 3819 5190 6987 8631 9604
0919 2327 3873 5528 6998 8698 9752
0926 2357 4263 5563 7119 8785 9791
1133 2386 4305 5575 7175 8796 9942
1233 2408 4362 5677 7251 8842
1333 2484 4428 5730 7287 8914
1424 2996 4438 5918 7358 8918
1464 3045 4459 5921 7581 9074
1524 3057 4486 6048 7601 9144

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 139276
2nd Prize Rs.7000/- 85109
3rd Prize Rs.3500/-
17503 28512 39477 41431 41987
52607 63691 74521 85948 96145
4th Prize Rs.200/-
0849 3514 4970 5533 6455 6651 6682
7936 8898 9721
5th Prize Rs.100/-
1019 1972 3732 3883 4434 5209 5559
5597 7489 7644
6th Prize Rs.50/-
0105 1220 2455 4256 5792 7249 8995
0125 1466 2748 4354 5863 7340 9040
0188 1626 2877 4433 5958 7376 9256
0477 1642 2946 4495 6238 7522 9383
0558 1823 2962 4694 6294 7527 9527
0620 1835 3184 4755 6330 7611 9645
0632 1891 3246 4826 6446 7673 9775
0666 2044 3414 5265 6459 7767 9779
0752 2102 3527 5300 6503 8031 9784
0789 2138 3698 5301 6531 8202 9898
0805 2178 3730 5346 6853 8360
0825 2182 3893 5368 6941 8449
0972 2265 3976 5453 6958 8775
1083 2326 4130 5752 7102 8838
1159 2389 4202 5782 7227 8840

## దొంగఓట్ల చేర్పునకు బాబు భారీ కుట్ర

≫ ఫిర్యాదులను ఆధారంగా చేసుకుని ఎన్నికల అధికార యంత్రాంగం మొత్తం పనిచేసు_ందా ? ఆయన ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలపై రోజుకో అబద్ధంతో అటు ఓటర్లనూ ఇటు ఎన్నికల సంఘాన్ని టీడీపీ తప్పుదోవ పట్టిస్తుందన్నారు. వైఎస్ఆర్‌సీపీ మద్దతుదార్లు, సానుభూతిపర్లు ఓట్లను టార్గెట్‌చేసిన కోనేరు సురేష్ లాంటి దుర్మార్గులు తెలుగుదేశం పార్టీలో ఇంకా అనేకమంది ఉన్నారన్నారు.బల్క్ ఫిర్యాదులు ఒకే వ్యక్తి ఇచ్చినట్టయితే , అలాంటి వాటిని స్వీకరించరాదని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌ను కోరామన్నారు. తమపార్టీ తరపున గత ఏడాది డిసెంబర్ 14న కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ ఓటర్ ప్రొఫైలింగ్‌కు పాల్పడుతుందనే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఎన్నికల కమిషన్ డ్యాష్‌బోర్డులో ఉన్న డేటాను ఆధారంగా చేసుకుని మై పార్టీ డ్యాష్‌బోర్డు డాట్‌కామ్ లో ఓటరు పేరు, ఊరు, ఇతర చిరునామా, జెండర్, వయస్సు, కులంతోపాటు అతను సపోర్టు చేసే రాజకీయ పార్టీ , మొబైల్ నెంబరు వంటి వివరాలు ఉన్నాయని ఆయన తెలిపారు. రాజకీయ పార్ ్టల వారీగా ఓటర్లను వేరుచేయడమనేది చట్టవిరుద్ధచర్యగా ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. తెలుగుదేశం పార్టీ సేకరించిన ఓటర్ డేటా మొత్తాన్ని అమెరికాలోని న్యూయార్క్‌లోని ఒక సర్వర్ పాయింట్ వద్ద స్టోర్ చేస్తున్నారనా ్నరు. గతంలో టీడీపీ సేవా మిత్ర యాప్ ద్వారా ఈ విధంగా సేకరించడం, అప్పట్లో ఆయాప్‌పై ఎని ్నకల సంఘం ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ క్షేత్రస్థాయిలో ఓటర్ల నుంచి చట్టవిరుద్ధంగా సమాచారాన్ని సేకరించడం ఆ పార్టీ మాల్‌ప్రాక్టీస్‌లో ఒక భాగంగా చేసుకుందని ఆయన ఆరోపించారు. నారా లోకేష్ ఎక్కడ తన పార్టీ సమావేశంలో మాట్లాడినా, ఒక ఎర్రబుక్కు చూపిస్తూ తెలుగుదేశం పార్టీకి వ్యతిరేకంగా పనిచేసే అధికారుల్ని ఈ ఎర్రబుక్కు లో ఎక్కించి , అధికారంలోకి రాగానే వారిని జైళ్లకు పంపుతామని బెదిరిస్తున్నారన్నారు. నిజానికి అధికార్లు ఏ రాజకీయ పార్టీకి పనిచేయరని, అధికార్లు ఎప్పుడూ బ్యాలెన్సింగ్‌గానే పనిచేస్తారన్నారు. అంధ్రా , తెలంగాణ రాష్ట్రాల్లో పార్లమెంట్ ఎన్నికలు ఒకే రోజు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరామన్నారు. తెలంగాణా రాష్ట్రంలో ఉన్న ఓట్లను ఆంధ్రా ఓటర్ల జాబితాలోకి తీసుకొచ్చే మాల్‌ప్రాక్టీస్ జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికే దాదాపు నాలుగులక్షల 36వేల 268 ఓట్లు తెలంగాణా ఓటర్ల జాబితాలోనూ ఆంధ్రాలోనూ డూప్లికేటింగ్ ఓట్లుగా కనిపిసు_న్నాయన్నారు. తెలంగాణాలో ఆంధ్రా సెటిలర్స్‌ను రేపటి ఆంధ్రా ఎన్నికల్లో పాల్గొనేందుకు టీడీపీ వ్యూహం పన్నిందని ఆయన ఆరోపించారు. టీడీపీ అనుకూల సామాజికవర్గ ఓటర్లను తెలంగాణా జాబితాలో తొలగించకుండానే ఆంధ్రాలో ఓటు హక్కు కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లామని ఆయన తెలిపారు.

# అణగారిన వర్గాలకు ఆశాజ్యోతి వైఎస్సార్సీ

≫ పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చారు. స్థానిక బీరప్ప సర్కిల్ నుండి వైఎస్ఆర్ విగ్రహం వరకు బస్సుయాత్ర నిర్వహించారు. అనంతరం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య అధ్యక్షతన బహిరంగసభ ఏర్పాటు చేశారు. ఎంపి నందిగాంసురేష్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ, గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మాట్లాడారు. గతంలో ఏ రాజకీయ పార్టీ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలను పట్టించుకోలేదన్నారు. వైసిపి అధికారం చేపట్టాక అణగారిన వర్గాలను అక్కున చేర్చుకుని ఉన్నత పదవులు కట్టబెట్టి సమాజంలో తగిన గౌరవం కల్పించిందన్నారు. అలాగే ఏ ముఖ్యమంత్రి అమలు చేయని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేశారన్నారు. మేనిఫెస్టోలో రూపొందించిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పాటు, టిడిపి, జనసేన, తదితర పార్టీలు ప్రజలను మభ్యపెట్టేందుకు సిద్ధమవుతున్నారని ప్రజలు జాగ్రత్తగా వుండాలన్నారు. పచ్చ పత్రికలను అడ్డుపెట్టుకుని ఎవరు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఏడాది జరిగే ఎన్నికల్లో వైకాపా గెలుపును ఎవరూ ఆపలేరని ధీమా వ్య క్తం చేశారు. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అపద్దపు హామీలతో అధికారం చుపట్టాలని కుయుక్తులుపడుతున్నారన్నారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వున్న ఆయన ప్రజలకు ఒక్క మేలు చేయలేదన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తొస్తారన్నారు. పేద ప్రజలకు మేలు జరగాలంటే మరోమారు జగన్‌కు అండగా నిలవాలని వారు కోరారు. గుంతకల్లును ఇప్పటికే 130కోట్లతో అభివృద్ధి పథంలో నడిపించామని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. ప్రభుత్వాసుపత్రికి బ్లడ్ బ్యాంకుతో పాటు పాలిటెక్నికల్ కళాశాల, సిసి రోడ్లు ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ప్రధానంగా రాబోయే రోజుల్లో ధర్మవరం గేటుతో పాటు కసాపురం బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి తలారి రంగయ్య, జెడ్‌పిచైర్‌పర్సన్ గిరిజమ్మ, టిటిడి ట్రస్ట్ బోర్డు మెంబర్ అశోక్‌నాయక్, రాష్ట్ర ఉర్దూఅకాడమీ చైర్మన్ నదీంఅహమ్మద్, మున్సిపల్‌చైర్‌పర్సన్ భవాని, వైస్‌చైర్‌పర్సన్లు నైరుతిరెడ్డి, మైమూన్, యువనాయకులు మంజునాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రత్యేక ఆకర్షణగా సినీనటుడు అలీ :** సామాజిక బస్సుయాత్రకు సినీనటుడు అలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. సభను ఉద్దేశించి అలీ మాట్లాడుతూ వేలాదిగా తరలివచ్చిన జనాలను చూస్తుంటే బస్సుయాత్రలా కాకుండా వైఎస్ఆర్ విజయయాత్రలా వుందని ప్రజలను ఉత్తేజపరిచారు. రానున్న ఎన్నికల్లో వై.వెంకటరామిరెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

**వారం - వర్జ్యం**

తేది : 10-01-2024, బుధవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
చతర్దశి రా.8.11, మూల రా.7.39
వ.తె.4.27-5.55
దు.మ.12.00-12.45, ఉత్తరాషాఢ కార్తె
శుభసమయం లేదు
రాహుకాలం - మ.12.00-1.30 వరకు

**వార్తాఫలం**

**మేషం :** మీ మాటకు విలువ పెరుగుతుంది. కోర్టు కేసులు పరిష్కారమవుతాయి. ధనలాభం.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు. సంఘంలో గుర్తింపు పొందుతారు.

**మిథునం :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడుతాయి. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. పరిచయాలు పెరుగుతాయి.

**సింహం :** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. పోటీపరీక్షలు, ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కన్య :** కొత్త కార్యక్రమాలు చేపట్టినా సంతృప్తికరంగా సాగవు. మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తీరుతాయి.

**తుల :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. నమ్మిన వ్యక్తులే సమస్యలు సృష్టించే వీలుంది, జాగ్రత్తపడండి.

**వృశ్చికం :** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఒడిదుడుకులు కొంత వరకు తీరుతాయి. ఉద్యోగప్రాప్తి.

**ధనుస్సు :** నూతన వ్యవహారాలు చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు.

**మకరం :** ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు ఉంటాయి.

**కుంభం :** ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** ఆరోగ్య, కుటుంబ సమస్యల నుండి కొంతవరకు బయటపడతారు. పెట్టుబడులలో తొందరపాటు వద్దు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

# స్వర్ణముఖినది ఆనకట్టను పరిశీలించిన కేంద్ర బృందం

## బ్యారేజ్ నిర్మాణానికి రూ.53.63కోట్లు



స్వర్ణముఃఆనకట్టను పరిశీలిస్తున్న కేంద్ర కమిటి

**శ్రీకాళహస్తి,జనవరి 9 ప్రభాతవార్త** పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ, నెల్లూరుజిల్లాలోని పెళ్ళకూరుమండలాల్లోని సుమారు 10,200 ఎకరాలకు సాగునీరందించే స్వర్ణముః కుడికాలువ, ఆనకట్ట అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. 1956లో అప్పటి శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి స్వర్ణముః నదిపై ఆనకట్టను నిర్మించారు. ప్రస్తుతం శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి రైతుల సంక్షేమానికి బ్యారేజ్ నిర్మాణానికి ఇరిగేన్ అధికారులతో చర్చించి అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసారు.ఈ మేరకు గతంలో ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న అనిల్‌కుమార్‌యాదవ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల కోసం ప్రతిపాదనలు పంపారు.

**కేంద్ర కమిటి పరిశీలన:**

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డునుంచి వెళుతున్న జీవనది స్వర్ణముః నది అభివృద్ధికి గతంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అభివృద్ధితో పాటు చెంబేడు కాలువ అభివృద్ధికి కొంత మేరకు పనులు చేపట్టారు. ప్రస్తుతం కేంద్ర ప్రభు త్వం మం జూరు చేసి న రూ. 53.63 కోట్లు నిధులు వినియోగానికి సంబంధించి కేంద్రజలవనరుల శాఖ పార్లమెంట్ స్టాండింగ్ కమిటి 14 మంది ఎంపిలతో నదిని పరిశీలించారు. సాగునీరందించే కాలువ చెంబేడు కాలువను కాలినడకన పరిశీలించారు. పురాతన కాలం నాటి కాలువ కొంత మేరకు రివిట్‌మెంట్ అభివృద్ధికి సంబంధించి కమిటి క్షుణ్ణంగా పరిశీలించారు. ఇక బ్యారేజ్ సామర్థ్యన్ని పరిశీలించారు. ఇక్కడ బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించి నదికి ఇరువైపులా ఉన్న కరకట్టను పరిశీలించారు.

**ఇరిగేషన్ అధికారులతో సమీక్ష:**

కేంద్రజలవనరుల శాఖ పర్యవేక్షణలో ఇక్కడకు వచ్చిన స్టాండింగ్ కమిటి చైర్మెన్ పర్‌బత్‌బాయ్ సవాబాయ్ పటేల్ పర్యవేక్షణలో శివకుమార్ సి ఉదాసి ప్రమోద్ తివారి, హస్‌ముఖ్ భాయ్,సోమాభాయ్ పటేల్, గుమన్ సింగ్, విజయ్ భాగల్,రవీంద్రనాథ్, అనిల్ ప్రసాద్ హెగ్డే, సునిల్ కుమార్,కురువ గోరంట్ల మాధవ్‌ల వచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ప్రాజెక్టుకు సంబంధించి ఇఇ మదన్‌గోపాల్ సంక్షిప్తంగా వివరించారు. చేపట్టాల్సిన అభివృద్ధిని కమిటికి వివరించారు.

ఈ సందర్భంగాకమిటి ఆనకట్ట నిర్మాణంలో ఎదురయ్యే సాంకేతిక పరమైన అంశాలను వివిధ కోణాల్లో కమిటి అధ్యయనం చేసింది.ఈ సందర్భంగా ఇఇ మదనగోపాల్ మాట్లాడుతూ స్వర్ణముః ఆనకట్ట నిర్మాణానికి సంబందించి ఆరునెలల క్రితం కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి రాష్ట్ర ప్రభుత్వంచే నివేదికలు పంపినట్లు వివరించారు.

ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం రూ.53.63కోట్లు మంజూరు చేసిందని పనులు ప్రారంభించటానికి ముందు ఇక్కడ ప్రాజెక్టు పరిస్థితి దీని ద్వారా రైతులకు చేకూరే లబ్దిని అధ్యయనం చేయటానికి కేంద్ర ప్రభుత్వం కమిటిని నియమించిందన్నారు.ఈ కమిటి ఇక్కడ మంగళవారం పరిశీలించి సమీక్ష జరిపారని మీడియాకు వివరించారు. చెంబేడు కాలువ ద్వారా తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ, నెల్లూరు జిల్లాలోని పెళ్ళకూరు మండలాల్లో 10,200 ఎకరాలకు సాగు నీరందిస్తుందన్నారు.

జపాన్ నిధులు రూ.19కోట్లు మంజూరు చేసి ఆనకట్ట



# 2024 ఎన్నికల రాష్ట్రవాల్మీకి అభ్యర్థిగా పుంగనూరు సుకుమార్‌బాబు

**పుంగనూరు, జనవరి 9, ప్రభాతవార్త:** 2024 సాధారణ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ వాల్మీకిబోయ సంఘ పార్టీ అభ్యర్థిగా పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి,విశ్రాంత డిఎస్పీ,రాష్ట్రపోలీస్ సేవాపతక గ్రహీత కనుమకుట సుకుమార్‌బాబుకు టిక్కెట్టు కేటాయించినట్లు ఆపార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు విక్రమ్‌బోయ ఆదేశాలు జారీచేశారు. ఈమేరకు ఆయన రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేసే 17 మంది అభ్యర్థుల తొలి జాబితా విడుదల చేశారు. తొలిజాబితాలో చిత్తూరుజిల్లానుంచి పుంగనూరు సుకుమార్‌బాబు, తంబళ్ళపల్లి నియోజకవర్గానికి ఈగాది రాజశేఖర్‌బోయ, కుప్పం నియోజకవర్గం నుంచి వాల్మీకి నల్లబోతుల మల్లికార్జునల పేర్లు ఖరారు చేశారు.పుంగనూరు నుంచి ఎంపిక కాబడిన సుకుమార్‌బాబు ఉత్తమ వాలీబాల్‌క్రీడాకారుడుగా జాతీయపోటీలకు ప్రాతినిధ్యం వహించి, పోలీస్‌శాఖలో చేరి సేవలించారు. ఇటీవల ఆయన రాష్ట్రప్రత్యేకపోలీస్ విభాగ డిఎస్పీగా పదవీవిరమణ పొందారు. పుంగనూరులో పాతికేళ్ళుగా ప్రగతిదాత వాలంటరీ సేవా సంస్థ నిర్వహిస్తున్నారు. ఆయనను పంగనూరు నుంచి పోటీకు రాష్ట్రవాల్మీకి సంఘ శాఖ ప్రతిపాదించింది. కాగా రాష్ట్రం మొత్తం నుంచి వివిధపార్టీలతో పొత్తులతో కూడిన పోటీ చేయనున్నామని,ఇప్పటికే అనంతపురం పార్లమెంటుకు జనసేన అభ్యర్థి,వాలీ ్మకికులస్తుడైన అంకె ఈశ్వరయ్యను బలపరుస్తున్నామని రాష్ట్ర కార్యదర్శి జక్కుల శ్రీనివాసరావు ఆపత్రటనలో పేర్కొన్నారు. త్వరలో రాష్ట్రం మొత్తం ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలు వెలువరి స్తామని అందులో పేర్కొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు తీర్చాలంటూ జాతీయ రహదారిపై మహిళల బైఠాయింపు : రాకపోకలకు అంతరాయం

**రాజవొమ్మంగి, జనవరి 9, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలంలో 516 ఈ జాతీయ రహదారి పనులు జరుగుతున్నాయి. తంటికొండ పంచాయతీ వట్టిగడ్డగ్రామంలో రోడ్డుకు ఇరుప్రక్కల పైపులైను త్రవ్వడంతో నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఒక ట్యాంకర్‌తో నాలుగు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేయడం వలన తీవ్రఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటూ సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి ఆద్వర్యంలో యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవి, ఉపసర్పంచ్ పల్లి వెంకటరమణతో బాటు మహిళలు ఖాళీబిందెలతో రోడ్డుపై బైఠాయించారు. సుమారు గంట పాటు రాకపోకలు స్థంబించారు. జాతీయ రహదారి కాంట్రాక్టరు సిబ్బంది వచ్చి రోజంతా ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేస్తామన్నారు.



రోడ్డుకు ఇరుప్రక్కల త్రాగునీటి పైపు లైన్లు త్రవ్వడానికి కూలీలు ఉంటే సొమ్ములు ఇస్తామని అనడంతో ఆందోళనను విరమించారు.

# సచివాలయ వలంటీర్ల సేవలు ఎనలేనివి : అవంతి

**విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త** భీమిలీ నియోజకవర్గం మధురవాడ జోన్-2లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా వాళ్ల సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా తమ సేవలు ద్వారా అందించినందుకు గాను మాజీ మంత్రి భీమిలీ నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని వారికి ఆత్మీయ కానుకలు అందించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గాయని వంగపండు ఉష గీతాలాపన అందరిని ఆకర్షించింది. అనంతరం జగన్మోహన్ రెడ్డి నాడు ప్రారంభించిన ప్రజా సంకల్ప యాత్ర ముగిసి 5 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా అవంతి, జీవీఎంసీ చీఫ్ విప్ ప్రియాంక కేకును కట్ చేసి వైసీపీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనలో ఏ పథకం ప్రవేశ పెట్టిన అది మధ్యలో ఉన్న దళారులు ద్వారా ప్రజలకు అందకపోవడంతో ఆయా పాదయాత్ర ఇదే విషయాన్ని రాష్ట్ర ప్రజలు జగనన్నతో చెప్పడంతో ఆయన గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం అయిన సచివాలయాల వ్యవస్థను ఏర్పాటు చేసి తద్వారా ఎలాంటి లంచాలకు తావు లేకుండా గడప గడపకు వెళ్లి వైసీపీ ప్రభుత్వం అందించే ప్రతీ సంక్షేమ పథకాలను సమయానికల్లా లబ్ధిదారులకు అందించమే కాక తుఫానులు వలన ఎలాంటి విపత్తులు సంభవించిన వెంటనే సంబంధిత ప్రాంతాలకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని ప్రభుత్వంకి నివేదిక సమర్పించడం ఇలా తమ తమ పరిధిలో గల ప్రతీ సేవలను పరిపూర్ణం చేయడంలో సఫలీకృతలు అయ్యారని, అంత మాత్రమే కాక కరోనా సమయంలో ఒకరిని ఒకరు ముఖా ముఃగా చేసుకోలేని ముట్టుకోలేని భయంకర పరిస్థితుల్లో జగనన్న ప్రభుత్వంకి వారధులుఅయిన ఈ సచివాలయం వాలంటీర్లతో పాటు ప్రభుత్వ అధికారులు కూడా ప్రాణాలకు తెగించి సేవలు అందించడం చేశారని అలాంటి వారిని గౌరవ ప్రదమైన విధంగా వారికి తగు గుర్తింపు ఇవ్వవలసిన బాధ్యత ఉందని జగనన్న మీపై ఎంతో నమ్మకం ఉంచారు. ఆయన ఉంచిన నమ్మకాన్ని మీరు కూడా అంతే విధంగా బాధ్యతలు నిర్వర్తించారని మేమైనా మీరైనా ప్రజలకు సేవలు అందించాలన్నదే మొదటి ప్రాముఖ్యత భావించి వారికి మరిన్ని సేవలు అందించాలని మాట్లాడారు. అనంతరం అవంతి 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక చేతుల మీదుగా ప్రభుత్వ పాలన యంత్రాంగంలో గల వారధులైన వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి పండుగ కానుకలు అందివ్వడం జరిగింది. అనంతరం అవంతి ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును విచ్చేసిన వారి అందరికి వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కార్పొరేటర్ ప్రియాంక ఉమ్మడి విశాఖ జిల్లా రీజనల్ యువజన విభాగం అధ్యక్షులు ముత్తంశెట్టి శివ సందీప్ బాబు, ప్రముఖ గాయని వంగపండు ఉష, జీవీఎంసీ మధురవాడ జోన్-2 వైసీపీ శ్రేణులు ఆయా పదవుల్లో ఉన్న సచివాలయం కన్వీనర్లు, గృహా సారధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# 13న నారావారిపల్లెకు టిడిపి అధినేత చంద్రబాబు



**తిరుపతి,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు దేశం అధినేత,మాజీ సిఎం చంద్రబాబునాయుడు సంక్రాంతి వేడుకలకు తన స్వగ్రామం తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెకు వస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులివర్తినాని తెలిపారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు స్వగ్రామం చేరుకుని కుటుంబ సభ్యులతో, బంధువులతో కలసి పండుగ జరుపుకోవడం గత కొంతకాలంగా ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఆయన సంక్రాంతి పండుగను తన స్వగ్రామంలో జరుపుకునేందుకు 13వతేదీ శనివారం చంద్రగిరికి వస్తున్నారు. ఆయనకంటే ముందే 12వతేదీ శుక్రవారం ఆయన సతీమణి నారాభువనేశ్వరి, బ్రాహ్మణి, దేవాన్ష్,13వతేదీ చంద్రబాబునాయుడు. నారాలోకేశ్, బాలకృష్ణ,ఇతర కుటంబసభ్యులు రానున్నారు. పండుగ జరుపుకుని 16వతేదీ చంద్రబాబు,లోకేశ్,బాలకృష్ణ తిరుగు ప్రయాణంకానున్నారని పార్టీ వర్గాల సమాచారం. ఇదిలా ఉండగా సార్వత్రిక ఎన్నికలకు ముందు చంద్రబాబు స్వగ్రామం రానుండటంతో పార్టీ వర్గాల్లోనూ, ప్రజలు, అభిమానుల్లో కొంత ప్రత్యేకత సంతరించుకుంది.

# విశాఖ వేదికగా రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ స్టేక్ హోల్డర్స్ వర్క్‌షాప్

**విశాఖపట్నం, జనవరి 9, ప్రభాతవార్త** 100కి పైగా ఉత్తరాంధ్రకు సంబంధజంచిన పరిశ్రమలతో హోటల్ ఫెయిర్ ఫీల్డ్ మారియట్‌లో ప్రిన్సిపాల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్, ఎండీ, సీఈఓ డా.వి. వినోద్‌కుమార్ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా అడ్వైసర్ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా పరిశ్రమలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను అమలు చేయడానికి 100 కు పైగా పరిశ్రమల ప్రతినిధులతో వర్క్‌షాప్‌ని ప్రిన్సిపల్ సెక్రటరీ నైపుణ్యాభివృద్ధి శిక్షణల శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్.సురేష్ కుమార్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ వినోద్‌కుమార్ అడ్వైసర్ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ప్రిన్సిపాల్ సెక్రటరీ, మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ పరిశ్రమలకు అనుగుణంగా మానవ వనరులు తయారు చేయడానికి ఇప్పటికే స్కిల్ కాస్కేడింగ్ స్యాటెమ్‌ని తీసుకుని వచ్చింది ఇప్పుడు కూడా ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్స ట్రైనింగ్స్ అండ్ ప్లేస్‌మెంట్స్ అనే ప్రోగ్రాం ద్వారా పరిశ్రమ ఆవరణం లోనే విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి పరిశ్రమలకు ఈ కోర్సులలో డిమాండ్ ఉందో ఆ కోర్సులలో పరిశ్రమలలో 30-45 రోజుల్లో శిక్షణ ఇచ్చి అది పరిశ్రమలో ఉపాధి కల్పించడం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీస్‌లోనే కాకుండా ఐటి, సర్వీస్ సెక్టార్‌లలో కూడా శిక్షణలను ఉధృతం చేస్తుందని చెప్పారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ సలహాదారులు గాది శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ యువతకి అవసరమైన నైపుణ్యాలను కల్పించడంలో ముందు వరుసలో ఉన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇప్పటికే స్కిల్ కాస్కేడింగ్ సిస్టంద్వారా 192 స్కిల్ హబ్‌లను, 26 స్కిల్ కాలేజీలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం 50,000 లకు పైగా విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని అలాగే, జాబ్ క్యాలెండర్ ద్వారా ప్రతి సంవత్సరం ప్రతి జిల్‌లో 2 జాబ్ మేళాలు ఏర్పాటు చేసి ఇప్పటికే 30 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించడం జరిగిందని చెప్పారు. రానున్న రోజుల్లో స్కిల్ యూనివర్సిటీని కూడా తీసుకుని వాస్తమని తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ డా.వి.వినోద్‌కుమార్ సంస్థ చేపడుతున్న శిక్షణలగురించి పరిశ్రమల ప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆంధ్రప్రదేశ్ యువతకి ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఎటువంటి శిక్షణ అయినా ఇవ్వడం కోసం సిద్ధంగా ఉందని చెప్పారు. అలాగే రానున్న రోజుల్లో ఇండస్ట్రీ కస్టమైజ్డ్ స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ అండ్ ప్లసెంస్త ప్రోగ్రాం ని అన్ని పరిశ్రమల్లో మొదలు పెట్టడానికి అవసరమైన మార్గదర్శకాలనివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ రీటైలర్స్ అసోసియేషన్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థతో శిక్షణ గూర్చి అవగాహన ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ నైపుణ్యాభివృద్ధి శిక్షణల శాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్ సురేష్ కుమార్, నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీ, సీఈఓ వినోద్‌కుమార్ అడ్వైజర్ నైపుణ్యాభివృద్ధి సంస్థ గాది శ్రీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ విశాఖపట్నం కె.ఎస్.విశ్వనాధన్, ఈడి దినేష్‌కుమార్, ఐటిఎపి సంస్థ అధినేత శ్రీలక్ష్మి, రిటైల్ సెక్టార్ సీఓఓ జేమ్స్ ఆరఫెల్ ఏపిఎస్ఎస్‌డిసి, జీఎం గోపీనాథ్, ఎపిఎస్ఎస్‌సి సిబ్బంది పాల్గొన్నారు.


# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణ ప్రక్రియ వేగవంతం

## - సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి

**విజయవాడ, జనవరి 9 ప్రభాతవార్త ప్రతినిధి:** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల భూసేకరణకు అవసరమైన బడ్జెట్ రెండు, మూడు రోజుల్లో విడుదల చేయనున్నట్లు సీసీఎల్ఏ అధికారులు వెల్లడించారని సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం సీఎం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్లతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇళ్ల స్థలాలకు సంబంధించిన భూసేకరణ చేసేటప్పుడు జర్నలిస్టుల అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలని సూచించినట్లు వివరించారు. జర్న లిస్టులకు అనువైన ఇళ్లస్థలాలను అందించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్లస్థలాల భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్లకు ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ రేవు ముత్యాలరాజు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు .జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియను కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డివివరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం 23 నవంబర్ 2023న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా రాష్ట్రంలో వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిని అర్హులైన జర్న లిస్టూలకు హౌసింగ్ స్కీమ్ క్రింద ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535 జారీ చేసిందని గుర్తుచేశారు. ఈ క్రమంలో గడువు తేదీ ముగిసే నాటికి జర్నలిస్టుల నుండి 10,017 దరఖాస్తులు అందాయని తెలిపారు. జీవోలోని నిబంధనల మేరకు అక్రిడిటేషన్ కారునడ పొందిన జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్‌గా వారి వృతినత అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి 7,651 మంది అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం 26 జిల్లాల కలెక్టర్లకు పంపించడం జరిగిందన్నారు. అసంపూర్తిగా ఉన్న 766 మంది జర్నలిస్టుల దరఖాస్తులను సరిదిద్దుకునేందుకు వారికి మరో అవకాశం కల్పించామని కమిషనర్ తెలిపారు. ఈ విషయమైన ఇప్పటికే సంబంధిత జర్నలిస్టులకు సందేశాలు పంపడం జరిగిందని వెల్లడించారు.

వివరాలు సరిచేసుకున్న అనంతరం సదరు జర్నలిస్టుల దరఖాస్తులను వెరిఫై చేసి కలెక్టర్లకు పంపిస్తామని పేర్కొన్నారు. గడువు తేదీ ముగుస్తున్న నేపథ్యంలో జనవరి 5, 6 తేదీల్లోనే దాదాపు 1,626 మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకోగా 1600 మంది జర్నలిస్టుల దరఖాస్తులు మాత్రమే ప్రాథమిక ధృవీకరణ కోసం పెండింగ్‌లో ఉన్నాయని,

వాటి వెరిఫికేషన్ ప్రక్రియను రేపటిలోగా పూరినత చేస్తామని స్పష్టం చేశారు.అర్హులైన జర్నలిస్టులందరికీ సంతృప్తస్థాయిలో ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని కమిషనర్ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి స్పష్టంచేశారు.



# అధైర్య పడవద్దు.. అండగా ఉంటాం

## బాధిత కుటుంబానికి చెక్కులు అందచేసిన నారా భువనేశ్వరి

పెద్దకడబూరు,జనవరి 9,ప్రభాతవార్త:చంద్రబాబు అక్రమ అరెస్టును చూసి తట్టుకోలేక పెద్దకడబూరుకు చెందిన గోనుపాడు గోపాల్ అనే టిడిపి కార్యకర్త మృతి చెందాడు.మంగళవారం బాధిత కుటుంబాన్ని టిడిపి అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పరామర్శించి వారికి పార్టీ తరుపున రూ.3 లక్షల చెక్కును అందజేశారు .అధైర్య పడవద్దు చనిపోయిన ప్రతి టిడిపి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.చంద్రబాబు సిఎం అయితే జెండామోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసా్తమని హామీ ఇచ్చారు. వైసిపి పాలనతో ప్రజలు విసుగు చెందారని వచ్చేది టిడిపి ప్రభుత్వమేనన్నారు.

# తిరుమల సమాచారం

# ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాలకు సిద్ధంకండి

## - టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలోని కడపజిల్లా ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయంలో ఏప్రిల్‌లో జరగనున్న స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు ప్రణాళికలు రూపొందించాలని టిటిడి జెఇఒ వీరబ్రహ్మాం అధికారులను ఆదేశించారు. ఇప్పటి నుంచే కార్యాచరణ రూపొందించి, పూర్తిస్థాయిలో ఏర్పాట్లుచేయాలన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో శ్రీరామనవమి, స్వామివారి కల్యాణం వేడుకగా నిర్వహించేలా చూద్దామన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఒంటిమిట్ట కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, ప్రణాళికలపై మంగళవారం సాయంత్రం టిటిడి పరిపాలన భవనంలో జెఇఒ వీరబ్రహ్మాం, సిఎఒ శేషశైలేంద్ర, చీఫ్ పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిప్యూటీ ఇఒ శివప్రసాద్, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి, డిప్యూటీ సిఎఫ్ శ్రీనివాసులు, కేటరింగ్ అధికారి జిఎల్ఎన్ శాస్త్రి, పబ్లికేషన్స్ స్పెషల్ అధికారి రామారాజుతో కలసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జెఇఒ మాట్లాడుతూ ఒంటిమిట్టలోని కోదండరామస్వామి ఆలయంలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్‌నెలలో జరగనున్నాయని, అందుకు ఇప్పటినుండే ప్రణాళికాబద్దంగా సిద్ధం కావాలన్నారు. గ్యాలరీలు, బారికేడ్లు, భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు, తలంబ్రాలు తదితరాలను సిద్ధం చేయాలన్నారు. ఆగమసలహాదారుల సూచనలు తీసుకుని ఆలయం పరిసరాల్లో ఏర్పాట్లు మొదలుపెట్టాలని ఆయన ఆదేశించారు.

# శ్రీవారి సేవలో దేవినేనిఅవినాష్, నటుడు సుధీర్‌బాబు





**తిరుమల,జనవరి 9ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని మంగళవారం ఉదయం దేవినేని అవినాష్, సినీ నటుడు సుధీర్‌బాబు కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అంకితభావసేవలకు పదోన్నతి - టిటిడి చీఫ్ పిఆర్‌ఒగా డాక్టర్ రవి, పిఆర్‌ఒగా నీలిమ





**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో అటు భక్తులకు ఇటు దేవదేవుని చెంత భక్తితో, అంకితభావంతో సేవలందిస్తున్న ప్రజా సంబంధాల విభాగంలో ముగ్గురు ఉద్యోగులకు పదోన్నతి కల్పించారు. టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఈ పదోన్నతులు కల్పిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటివరకు టిటిడి పిఆర్‌ఒగా సుమారు 15సంవత్సరాలకు పైగా సేవలందించిన డాక్టర్ తలారిరవికి చీఫ్ పిఆర్‌ఒగా, ఏపిఆర్‌ఒ నీలిమకు పిఆర్‌ఒగా పదోన్నతి లభించింది. కాగా టిటిడిలో ముఖ్యంగా ఎందరో ప్రముఖులు, విదేశీ ప్రముఖులు పర్యటన సమయంలో వారి ఫోటోలను తీయడంలో అనుభవం,తగిన నైపు ణ్యం ఉన్న శేఖర్‌కు చీఫ్ ఫోటోగ్రాఫర్‌గా పదో న్నతి కల్పించారు. ఈ ముగ్గురూ టిటిడి పిఆర్‌ఒ విభాగంలో అటు అధికారులకు ఇటు మీడియా యాజమాన్యం,

పాత్రికేయులతో మెరుగైన సత్సంబంధాలు కలిగి ఉండటం మరో ప్రత్యేకత. వీరికి పదోన్నతులు రావడం పట్ల టిటిడిలో జెఇఒలు ,డిప్యూటీ ఇఒలు, సూపరింటెండెంట్‌లు, ఎఇఒలు, ఉద్యోగుల యూనియన్ నాయకులు అభినందనలు తెలిపారు.

# అయోధ్య లడ్డూల తయారీకి నెయ్యి విరాళం



**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం అయోధ్యలో ఈనెల 22వతేదీ శ్రీరామచంద్రుని విగ్రహప్రతిష్ఠ, రామమందిరం ప్రారంభోత్సవం పురస్కరించుకుని భక్తులకు టిటిడి అందించనున్న 25గ్రాముల బరువు లడ్డూల తయారీకి అవసరమైన నెయ్యిని అందించారు. టిటిడి పాలకమండలి సభ్యుడు సౌరభ్ లక్ష లడ్డూల తయారీకి అవసరమైన 30లక్షల రూపాయలు విలువైన నెయ్యిని మంగళవారం విరాళంగా అందజేశారు. సౌరభ్ అందించిన నెయ్యితో అయోధ్యకు పంపనున్న 25గ్రాముల లడ్డూలను టిటిడి తయారుచేయనుంది. అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం రోజు భక్తులకు ఒకలక్ష లడ్డూలను ఉచితంగా అందించేందుకు టిటిడి సిద్ధమైన విషయం విదితమే. శ్రీరామచంద్రుని భక్తులకు గోవిందుని లడ్డూలు అందించడం శుభకరంగా భక్తులు భావిస్తున్నారు.

# బందీ చిరుతలకు విముక్తి!

## - లక్షితను చంపిన చిరుత గుర్తింపు

**తిరుమల,జనవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుండి తిరుమలకు చేరుకునే అలిపిరి కాలినడక మార్గంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో గత ఏడాది ఆగస్టులో ఆరేళ్ళ లక్షితపై దాడిచేసి, దారుణంగా చంపితినిన చిరుతను ఎట్టకేలకు అటవీశాఖ అధికారులు గుర్తించారు. ఆ చిరుతను తిరుపతి ఎస్వీజూపార్కులోనే బంధించి మిగిలిన చిరుతలకు అటవీశాఖ అధికారులు విముక్తి కల్పించారు. అలిపిరి



కాలినడక మార్గంలో గత ఏడాది చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉండటం, ఓ బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం, మరో బాలికపై దాడిచేసి చంపితినిన ఘటనలు విదితమే. దీంతో శేషాచలంఅడవుల్లో కాలినడక మార్గానికి సమీపంలో సంచరిస్తున్న చిరుతలను ఆరువరకు అటవీశాఖ బంధించి తిరుపతి జూకు తరలించారు. అయితే ఆ చిరుతల్లో లక్షితపై దాడిచేసిన దాన్ని గుర్తించి మిగిలిన వాటిని అడవిలోకి వదలిపెట్టేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గత ఏడాది జులైనుండి డిసెంబర్ వరకు కాలిబాట మార్గంలో చిరుతల సంచారం గమనిస్తూ బోనులు ఏర్పాటుచేయడంతో వరుసగా చిరుతలు బంధీ కావడం జరిగింది. చిరుతల బంధీ అయిందనే భయం వీడిన కాలినడక భక్తులకు భయం వీడకున్నా, చేతికర్రలు అందించారు. ఆ తరువాత భక్తులు గుంపుగా పెద్దగా శబ్ధాలు చేస్తూ తిరుమలకు చేరుకునేవారు. ఇప్పటికీ చిరుతల నుండి రక్షణకు అటవీశాఖ అధికారులు అటవీ ప్రాంతంలో ట్రాఫ్ సిసికెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంచారు. ఐదు చిరుతలు వరకు బంధించారు. ఈ చిరుతలు శేషాచలం అడవిలో అలిపిరి నుండి గాలిగోపురం, గాలిగోపురం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, 38వ మలుపుప్రాంతాల్లో సంచరించడంతో బోనులో బంధించి తిరుపతిలోని జూకు తరలించారు. వాటిల్లో ఒకటి తప్ప మిగిలిన వాటికి విముక్తి కల్పించి అడవిలో వదలిపెట్టే యోచనలో ఉన్నారు.

వార్త

గొప్పవారి గొప్పతనం వారు తమకంటే తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి తెలుస్తుంది.

-కార్లయల్

# 'న్యాయం' గెలిచింది

బిల్కిస్‌బానో కేసులో సోమవారం సుప్రీంకోర్టు సంచలనాత్మకమైన తీర్పు వెలువరించింది. ఆమెపై అత్యాచారం, కుటుంబీకుల హత్యకేసులో పదకొండు మంది దోషులకు శిక్షాకాలాన్ని తగ్గిస్తూ గత యేడాది గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. దోషులంతా రెండువారాల్లోగా సంబంధిత జైలు అధికారుల ముందు లొంగిపోవాలని ఆదేశించింది. కేసు విచారణ మహారాష్ట్రలో జరిగిందని, వారికి శిక్ష కూడా అక్కడే పడినందున దోషులకు రిమిషన్ మంజూరు చేసే హక్కు గుజరాత్ ప్రభుత్వానికి లేదని విస్పష్టంగా ప్రకటించింది. తనకులేని అధికారాన్ని చేజిక్కించుకొని అధికార దుర్వినియోగానికి గుజరాత్ ప్రభుత్వం పాల్పడిందని ఆక్షేపించింది. న్యాయమూర్తులు జస్టిస్ పివి నాగరత్నం, జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఒక మహిళపై ఇంతటి క్రూరనేరాలకు పాల్పడిన కేసులో శిక్ష తగ్గించేందుకు ఆస్కారం ఎలా ఉంటుందని గుజరాత్ ప్రభుత్వాన్ని సూటిగా నిలదీసింది. ఇలాంటి విషయాల్లో నిర్ణయం తీసుకునేటప్పుడు బాధితురాలి జాతి, మత విశ్వాసాలతో నిమిత్తం ఉండకూడదని స్పష్టం చేసింది. శిక్షాకాలం ముగియకముందే దాన్ని మాఫీ చేసి విడుదల చేయడాన్ని సవాల్ చేస్తూ బాధితురాలితోపాటు మరికొందరు వేసిన పిటిషన్లపై పదకొండు రోజుల పాటు విచారణ జరిపిన ధర్మాసనం అసలైన దస్త్రాలను తమ ముందు ఉంచాలంటూ గత యేడాది అక్టోబరు 12న తీర్పురిజర్వు చేసింది. గుజరాత్‌లో 2002లో గోద్రా రైలు దహనం అనంతరం ఆ రాష్ట్రవ్యాప్తంగా ఘర్షణలు చెలరేగాయి. ఆ యేడాది మార్చి మూడున ఐదునెలల గర్భిణిగా ఉన్న బిల్కిస్ బానోపై కొంతమంది అత్యాచారం చేశారు. ఆమె మూడేళ్ల కూతురితోసహా ఏడుగురు కుటుంబ సభ్యులను హత్యచేశారు. అప్పట్లో దేశవ్యాప్తంగా ఈ కేసు సంచలనమైంది. పదకొండు మంది నిందితులకు సిబిఐ ప్రత్యేక న్యాయస్థానం 2008 జనవరి 21న యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆ తర్వాత బాంబే హైకోర్టు కూడా సిబిఐ న్యాయస్థానం తీర్పును సమర్థించింది. 2019లో సుప్రీంకోర్టు సైతం బిల్కిస్ బానోకు యాభైలక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం, ఇల్లు ఇవ్వాల్సిందిగా కూడా గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇదిలావుండగా దోషుల్లో ఒకడైన రాధేశామ్ షా శిక్షాకాలాన్ని తగ్గించాలన్నతన అభ్యర్థనను పరిశీలించేలా ఆదేశించాలని 2019లో గుజరాత్ హైకోర్టుకు వెళ్లాడు. కానీ ఆ హక్కు మహారాష్ట్ర సర్కార్‌కే ఉందంటూ హైకోర్టు అతని అభ్యర్థనను తోసిపుచ్చింది. 2020లో మళ్లీ ఆయన గుజరాత్ హైకోర్టును ఆశ్రయించగా రెండోసారి కూడా అతని అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేదు. ఆ తర్వాత ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. కానీ ఇక్కడ తాను ఇదే అభ్యర్థనతో గుజరాత్ హైకోర్టును ఆశ్రయించిన విషయా న్ని, కోర్టు రెండుసార్లు తిరస్కరించిన విషయాన్ని, రిమి షన్ కోర్టు మహారాష్ట్ర సర్కార్‌కు దరఖాస్తు చేసుకున్న విషయాన్ని, సుప్రీంకోర్టు ధర్మాసనం వద్ద దాచాడు. సుప్రీంకోర్టు అతని అభ్యర్థనను పరిశీలించి నేరంజరిగింది గుజరాత్‌రాష్ట్రంలోనే కనుక అతని రిమిషన్ పిటిషన్‌ను పరిశీలించాల్సింది గుజరాత్ ప్రభుత్వమే అని అభిప్రాయ పడింది. ఈమేరకు రాధేశామ్ పిటిషన్‌ను పరిశీలించాలం టూ 2022 మేలో గుజరాత్ సర్కార్‌ను ఆదేశించింది. దీంతో ఆరాష్ట్ర ప్రభుత్వం అదే సంవత్సరం ఆగస్టు15న అతనిని విడుదల చేసింది. రాధేశామ్ షా విషయంలో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా మిగతా దోషులను కూడా విడుదల చేసింది. ఈ నిర్ణయంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తాయి. బాధితురాలితోపాటు పలువురు ప్రజాస్వామ్యప్రియులు సుప్రీంకోర్టులో పిల్ వేశారు. వాదోపవాదాలు విన్న అనంతరం తమ 251 పేజీల సుదీర్ఘ తీర్పులో సుప్రీం ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'న్యాయవ్యవస్థ అంటే చట్టబద్ధపాలనకు కాపలాదారు, ప్రజాస్వామ్య ప్రభుత్వానికి అది మూలస్తంభం, చట్టబద్ధ పాలనను కాపాడడంలో దీపస్తంభంలా కోర్టు నిలబడాలి. లేదంటే చట్టం అమలుపై సర్వోన్నత న్యాయస్థానం సీరియస్‌గా లేదనే భావనకు దారితీస్తున్నదని చట్టబద్ధపాలన అంటే అదృష్టవంతులైన కొందరిని కాపాడడంకాదు, ఎంతటివారైనా చట్టంముందు సమానులే. ఇక్కడ సానుభూతికి తావులేదు, పర్యవసనాలు ఎలాఉన్నా చట్టబద్ధపాలనను కాపాడాల్సిందేననిధర్మాసనం తన తీర్పులో స్పష్టం చేసింది. రిమిషన్ సవాల్ చేస్తూ బిల్కిస్ బానో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడం సమంజసమేనంటూ ఇది రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కు పిల్ చెల్లుబాటుపై సందేహం అక్కర్లేదు, దీనిపై ఇక ఎలాంటి సమాచారం అవసరం లేదని తేల్చి చెప్పింది. అంతేకాదు శిక్ష వేసేది జరిగిన దానికి ప్రతీకారం కాకూడదు. మళ్లీ అలాంటివి జరగకుండా చూడడం పరివర్తన తీసుకురావడం దాని ఉద్దేశ్యమని తీర్పులో పేర్కొంది'. విద్య, ఇతర కళల ద్వారా ఒకనేరగాడిలో మార్పు తీసుకువచ్చి ఉత్తమ పౌరుడిగా సమాజంలోకి వదిలిపెడితే అదిప్రభుత్వంపైన భారం తగ్గిస్తుంది. శిక్షాకాలం తగ్గింపునకు ఈ మౌలిక సూత్రం ప్రాతిపదికగా ఉండాలి. అంతేకానీ హీనమైన నేరాలు చేసినవారికి క్షమాభిక్ష ఎలాఇస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. మొత్తంమీద ఈ కేసు ఎన్నోమలుపులు తిరుగుతూ ఎట్టకేలకున్యాయం గెలిచిందని ప్రజాస్వామ్య ప్రియులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు రాజకీయ అవసరాల కోసం ఇష్టానుసారంగా వ్యవహరించ కూడదని ఈ తీర్పు ఎందరో నేతలకు గుణపాఠం కావాలని వారి అభిలాషిస్తున్నారు.

ఇతరులు మనం చెప్పినట్లు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.



సిసిరో

ఏ విషయమైనా కొత్తగా ఉన్నప్పుడే బాగుంటుంది. కాని స్నేహం మాత్రం పాతబడిన కొద్దీ బాగుంటుంది.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

# భిన్నత్వంలో ఏకత్వం కాదనకూడదు

ప్రతి విషయంలోనూ, కేంద్ర ప్రభుత్వానికి పాలనాపరంగా కాకుండా పార్టీపరంగా సవాళ్లు విసరటంతో ప్రభుత్వ యంత్రాంగం వేరు, పార్టీ యంత్రాంగం వేరు అన్న తేడాను కావాలనే విస్మరిస్తున్నారు. పోనుపోను ఈ తీరు అదేమాదిరి ఉంటే ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం అని గుర్తించాల్సిన అవసరం ఉంది. అయోధ్యలోని కొత్తగా కట్టిన శ్రీరాముని దేవాలయం దేశంలోని అందర్నీ కలిపేవిధంగా ప్రజలందరూ ప్రార్థించాలి. మనకున్న సెక్యూలర్ వ్యవస్థ అయోధ్య రామ య్యతోబాటు అన్ని మతాల దేవుళ్లు వుంటేనే భారతదేశపు ప్రత్యేకత ప్రజాస్వామ్య విలువలు కలకాలం నిలుస్తాయి. ఎన్నికలు వస్తాయి. పోతాయి. కానీ ప్రజలూ, ప్రభుత్వాలు ఉండక తప్పదు. భిన్నత్వంలో ఏకత్వం మన ట్రేడ్ మార్క్. భవిష్యత్తు బాగుండాలంటే దాన్ని వదులుకోకూడదు.



రావులపాటి సీతారాంరావు

జాతీయ, రాష్ట్రాల తీరుతెన్నులు 2024సంవత్సరంలో ఏవిధంగా ఉండబోతున్నదో విశ్లేషించుకున్నప్పుడు దేశంలో అనిశ్చిత పరిస్థితులతోబాటు అంతర్జాతీయంగా కూడా విదేశీ వ్యవహారాలలో ఒడిదుడుకుల సూచనలు కనపడుతున్నాయి. చైనా ఆర్థిక ఎదుగుదలలో గత సంవత్సరాలతో పోల్చుకుంటే తగ్గుదల కనిపిస్తున్నది. అయినప్పటికి జనాభా ఆధిపత్యంతో ప్రపంచ నాయకత్వం సాధించాలనే అత్యాశ వదులుకోలేదు. భారతదేశం ఈ రెండింట్లోనూ ఒకవిధంగా పైచేయి సాధించే గట్టి ప్రయత్నంలో ఉందన్న సంగతి నిపుణులు అంగీకరిస్తున్నారు. అయితే మనదేశం విదేశీ వ్యవహారాల విషయాలలో క్రమపద్ధతిలో అవగాహనతో ఆచితూచి అడుగువేసినప్పుడే సత్ఫలితాలు ఉంటాయి. రష్యా, ఉక్రెయిన్ సమస్యతో రాజకీయంగా బల హీనపడిన సూచనలు కనిపించడంతో చైనాతో మెరుగైన సంబంధాల కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నది. బైడెన్ వచ్చే ఎన్నికల్లో అమెరికాలో గెలవటం మీద స్పష్టమైన అవగాహన ఉక్రెయిన్‌తో రష్యా ఓడిపోతేనే వస్తుంది. కానీ అదిసాధ్యమా? రష్యా అన్నివిధాలా గెలిచేందుకు ప్రయత్నం చేయడంలో విపరీత చర్యలకు తలపడినా ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. హమాస్ గిల్లికజ్జా పెట్టుకున్నట్లుగా ఇజ్రాయెల్‌తో ఈ సంవత్సరం అక్టోబర్‌లో తలపెట్టిన దాడి మిడిల్ ఈస్ట్ దేశాలను వేడి ఎక్కించింది. 2024లో మరోసారి ఉధృతం అయినా ఆశ్చర్యపడాల్సిన అవసరంలేదు. వెస్ట్‌ఏసియా దేశాలలో ఈ పరిణామం ఏవిధంగా ఉండబోతుందో చెప్పడం కష్టం. ఈపరిణామాలు యు.యస్‌తోపాటు ఆసియా దేశాల శాంతిని దెబ్బతీసే ఇబ్బందులు కల్పించవచ్చు. 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో విజయం తమదేనని కేంద్రంలోని ప్రస్తుత పాలకవర్గం ధీమాగాఉంది. దానికి కారణం 2023 చివర్న జరిగిన నాలుగురాష్ట్రాల ఎన్నికలలో మూడు రాష్ట్రాల విజయమే. అయితే దేశ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు ఎన్నికల సమయంలోప్రజలలో కలిగించే అభిప్రాయాలు, ఎలాంటి ప్రభావం చూపిస్తాయో చెప్పడంకష్టం. చైనా, ఇండియా అమెరికావైపు మొగ్గు చూపుతున్న నమ్మకంతో ప్రస్తుత సంబంధాల మెరుగుదల విషయంలో ఆసక్తి కనపర్చటం లేదు. ఇండియా, చైనా బార్డర్స్‌లో ఇండియాను ఇబ్బంది పెట్టడానికి కయ్యానికికాలు దువ్వవచ్చు. ఈ నేపథ్యంలో విదేశాంగ విధానంలోని లోటు పాట్లను సవరించుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్నికల ముందు ఈ చికాకులు ఉండకూడదు. ఇక మనదేశ రాజకీయాల తీరుతెన్నులు పార్టీల భవిష్యత్తు మీద ఏవిధంగా 2024ఎన్నికలలో ఉండబోతాయో ఇప్పుడే చెప్పడంకష్టం. బిజెపి నాయకత్వంలో ఎన్డీయే ప్రస్తుతానికి 2024లో ఎన్నికల్లో కూడా విజయం దిశగా పయనించే అవకాశం కనపడుతున్నది. కానీ రాజకీయాల్లో ఎప్పుడు ఏది జరుగుతుందో ఊహించలేం. ఉత్తర భారతం బిజెపి హస్తం నుంచి మరో 'హస్తా'నికిపోయే అవకాశాలు చాలా తక్కువని రాజకీయ పండితులు ఘంటాపథంగా చెప్తున్నారు. కానీ, ఎలక్షన్ సర్వేలూ, రాజకీయ విశ్లేషణలు ఎప్పుడూ నిజంకావని చరిత్ర చెబుతున్నది. తెలంగాణా ఎన్నికలలో కాంగ్రెసులోని అందరూ కలిసి పనిచేసినట్లు ఇండియా కూటమిలోని అన్నిపార్టీలు ఏకతాటి మీదనడుస్తే ఓటర్లు మార్పును ఆహ్వానిస్తారేమో! రెండుసార్లు బిజెపిని గద్దెమీద నుంచి దించకుండా మోడీకి ఊహించనిరీతిలో అధినాయకత్వాన్నికట్టబెట్టారు. అంత ఏకచ్ఛత్రాధిపత్యంగా దేశాన్నిఅంతకుముందు ఇందిరా గాంధీ ఏలారు. అయితే మోడీఓటర్ల నాడితో ముడిపడి ఉన్న రాజ కీయాల మీదనేదృష్టిపెట్టడంతో ఆ ప్రభుత్వంతలపెట్టిన గొప్ప సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్రాలలో రావల్సినంత పేరు వచ్చినట్లు ప్రజల్లో దాఖలాలు కనపడటంలేదు. పైగా దక్షిణ దేశంలోని రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఆధిపత్యం వహిస్తున్నాయి. తెలంగాణలో కర్ణాటకలో ఈ మధ్య జరిగిన ఎన్నికలలో విజయాన్ని సాధించడం కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర (కొంతమేరకు) రాష్ట్రాలలో బిజెపికి దృఢమైన పట్టు లేకపోవడంతో లోక్‌సభ ఎన్నికల ఫలితాలు బిజెపి ఆశించిన రీతిలో వస్తాయా? పైగా అధికార పక్షం, ప్రతిపక్షాలు ఈసారి ఆటోఇటో తేల్చుకునే రీతిలో ఎన్నికల బరిలోకి దిగటం అందరం చూస్తూనేఉన్నాం. కుల రాజకీయాల ప్రభావం రాబోయే ఎన్నికలలో బాగా ఉండే సూచనలు కనపడుతున్నాయి. పైకి ప్రశాంతంగా ఉన్నా లోలోన కులాల కుంపట్లు బాగా రగులుతున్న మాటవాస్తవం. సోషల్ మీడియా ప్రభావం గణనీయంగా ఉండబోతున్నది. 'భిన్నత్వంలో ఏకత్వం క్రమేపీ కనుమరుగవుతుందా! 'ఫెడరల్ స్ట్రక్చర్' బదులు 'యూనిటరీ' దిశగా ఉండే విధంగా పాలక ప్రభుత్వం అడుగులు వేస్తుందా? ప్రస్తుత ఎన్నికల ముందు ఆ ప్రతిపాదన వెనకడుగువేసినా ముమ్ముందు రాష్ట్రాల ప్రత్యేక ప్రతిపత్తికి గండ్లుపడే విధానాలను కేంద్రంలోని వారు ప్రోత్సహిస్తున్నారనే వాదం గట్టిపడితే రాష్ట్రాలలోని ప్రాంతీయ పార్టీలు మరోవిధంగా ఎన్నికలలో వ్యవహరించబోతున్నాయా? ఈ ప్రశ్నలకు సమాధానాలు 2025 సంవత్సరంలో కొంచెంకొంచెం తెలిసే అవకాశాలు ఉండొచ్చు. పార్లమెంటులోని సెక్యూరిటీ లోపాన్ని కప్పిపుచ్చే ప్రయత్నాలు జరుగుతున్నా ప్రజాస్వామ్యవాదుల్లో సామాన్య ప్రజానీకంలో భద్రతా భయం అనుకోని రీతిలో కలిగింది. కారణాలు ఎంత బలమైనవైనా రాహుల్ గాంధీని, తృణమూల్ కాంగ్రెస్ ఎంపి మధు మొయిత్రాని లోక్‌సభ నుంచి బహిష్కరించడం అధికార పక్షానికి చెడ్డపేరే తెచ్చింది. మెజార్టీ ఉంది. ఏమైనా చేస్తాం అనే రీతిలో పాలకపక్షం వ్యవహరించడం ఏమాత్రం ప్రజాస్వామ్యంలో సమర్థనీయం కాదు. దాదాపు అన్ని వ్యవహారాలలో ఆ రీతిలోనే బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదన్న చెడ్డపేరు మూటకట్టుకుంటున్నది. రాష్ట్రాలలో గవర్నర్ల వ్యవహారం కూడా పరిపాలనకు శోభాయమానంగా లేదు. 370 ఆర్టికల్ వ్యవహారంలో సుప్రీంకోర్టు తీర్పు కూడా అనిశ్చిత పరిస్థితిని ఏర్పరిచింది. ఏవిధంగా ముందు ముందు ఈ సున్నిత వ్యవహారం పరిష్కరించబడుతుందో చూడాలి. అయితే ఈసమస్యకు సెక్యూలర్ వాదనలను సమర్థించే వారు ఎన్నికలలో వాడుకొనే అవకాశం ఉంది. నాణేనికి మరోవైపు రాష్ట్రాలలోని ప్రభుత్వాలు విపక్షపార్టీలకు సంబంధించినవైతే, కేంద్రంతో తగాదాపడటమే మార్గం అన్నట్లుగా వ్యవహరించడం శ్రుతిమించి రాగానపడుతున్నది. ప్రతి విషయంలోనూ, కేంద్ర ప్రభుత్వానికి పాలనాపరంగా కాకుండా పార్టీపరంగా సవాళ్లు విసరటంతో ప్రభుత్వ యంత్రాంగం వేరు, పార్టీ యంత్రాంగం వేరు అన్న తేడాను కావాలనే విస్మరిస్తున్నారు. పోనుపోను ఈ తీరు అదేమాదిరి ఉంటే ప్రజాస్వామ్య మనుగడకు ప్రమాదం అని గుర్తించాల్సిన అవసరం ఉంది. అయోధ్యలోని కొత్తగా కట్టిన శ్రీరాముని దేవాలయం దేశంలోని అందర్నీ కలిపేవిధంగా ప్రజలందరూ ప్రార్థించాలి. మనకున్న సెక్యూలర్ వ్యవస్థ అయోధ్య రామయ్యతోబాటు అన్ని మతాల దేవుళ్లు వుంటేనే భారతదేశపు ప్రత్యేకత ప్రజాస్వామ్య విలువలు కలకాలం నిలుస్తాయి. ఎన్నికలు వస్తాయి. పోతాయి. కానీ ప్రజలూ, ప్రభుత్వాలు ఉండక తప్పదు. భిన్నత్వంలో ఏకత్వం మన ట్రేడ్ మార్క్. భవిష్యత్తు బాగుండాలంటే దాన్ని వదులుకోకూడదు. ●

# షర్మిల కాంగ్రెస్‌కు బలమా, భారమా?

రత్నకుమారి

వైయస్ షర్మిల చాలా ఆలస్యంగా ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. తన వైయస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనంచేసి పెద్ద గుదిబండను దింపుకున్నారు. అలాగే వైయస్ షర్మిల భేషరతుగా కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని కూడా ఆహ్వానించాలి. ఆమె తన రాజకీయ భవిష్యత్తును కాంగ్రెస్‌పార్టీలో వెతుక్కుంది. అసలు వైయస్ షర్మిలకు రాజకీయపరమైన ఆశలు ఉన్నట్లు కానీ, ఆమె తెలంగాణలో వైయస్సార్ టిపిని ప్రారంభించబోతున్నట్లు కానీ లీకులువచ్చేవరకూ ఎవరుఊహించలేదు. ఆంధ్రప్రదేశ్‌లో తన సోదరుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ అధికారంలోకి రావడానికి షర్మిల ఎంతో కృషిచేశారు. వైసిపి ఒడిదుడుకులలో ఉన్నప్పుడు సోదరుడు జగన్ కారాగారంలో ఉన్నప్పుడుపార్టీని షర్మిల కాపాడారు. తీరా 2019లో ఎన్నికలలో గెలిచిన జగన్ అధికారంలోకి వచ్చాక ఎందుకోఏమో మరి పార్టీలో కానీ ప్రభుత్వంలో కానీ వైయస్ షర్మిలపాత్ర నామమాత్రంగా కూడా లేకుండాపోయింది. మీడియాలో పలు ఊహాగానాలు రావడం తప్పించి అన్నాచెల్లెళ్ల మధ్య ఏమి జరిగిందో వాస్తవం ఎవరికి తెలియదు. పార్టీలోకానీ ప్రభుత్వ పదవులలోకానీ షర్మిలకు ప్రాముఖ్యతను ఇస్తే కుటుంబ పాలన అంటూ ప్రత్యర్థులు ముద్రవేస్తారని జగన్ వెనుకడుగు వేశాడో, లేకపోతే వైసీపీలో మరో అధికార కేంద్రంగా తాను మారకూడదని షర్మిల భావించారో తెలియదు. కానీ ఆమె తెలంగాణ కోడలిగా తన హక్కును ప్రకటిస్తూ తన రాజకీయ అదృష్టాన్ని తెలంగాణలో పరీక్షించుకున్నారు. అయితే విఫలం చెందారు. వర్తమాన రాజకీయ పరిస్థితులను సమీక్షించుకొని కాంగ్రెస్ పార్టీని బెస్ట్‌ఆప్షన్‌గా ఎంచుకున్నారు. ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని కలిసి బేషరతుగా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలన్న తన తండ్రి దివంగత వైయస్ రాజశేఖర్‌రెడ్డి కలను సాకారం చేయడానికి తానుకృషి చేస్తానని వైఎస్ షర్మిల ప్రకటించారు. పనిలో పనిగా పార్టీ అధిష్టానం ఆదేశిస్తే అండమాన్‌లో కానీ ఆంధ్రప్రదేశ్‌లోకానీ పదవీ బాధ్యతను స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలియచేశారు. ఎలాగోలా షర్మిలతీరాన్ని చేరుకున్నారని స్థిమిత పడేలోపు ఆంధ్రప్రదేశ్‌లో రగడ ప్రారంభమైంది. కాంగ్రెస్ నాయకురాలుగా షర్మిల రంగప్రవేశం ఎపిలో అధికార వైసిపి ఓటుబ్యాంకును కొల్లగొట్టి జగన్‌ను ఓడిస్తుందని ఒక వర్గం, ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చడంవల్ల జగన్‌కులాభం కలుగుతుందని మరొకవర్గం వాదులాట ప్రారంభించారు. నిజమేవైఎస్ షర్మిల ఎపికాంగ్రెస్ బాధ్యతలను తీసుకుంటే జీవచ్ఛవంలా మారిన కాంగ్రెస్లో కొంత కదలిక వస్తుందన్న మాట వాస్తవమే. ఎందుకంటే అధికార వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీలో ఉన్న మెజారిటీ నాయకులు, అసంతృప్తవాదులు వైసీపీని వీడి వైయస్ షర్మిలఉన్న కాంగ్రెస్‌పార్టీలోకి వచ్చేఅవకాశం ఉంది. కాబట్టి ఆ మేరకు ఎపి కాంగ్రెస్‌కు జవసత్వాలు సమకూరుతాయన్న విశ్లేషణ ఒకటిప్రచారంలోఉంది. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ షర్మిల రాజకీయ వారసత్వ నేపథ్యం ఘనమైనది కాబట్టి వైయస్ కుమార్తె కాంగ్రెస్ తరఫున ప్రచారం నిర్వహిస్తేకొంతమేర కాంగ్రెస్ ఓటుశాతం పెరిగే అవకాశం ఉంది. ఇంతకుమించి షర్మిల వల్ల కాంగ్రెస్ అదనంగా ఒనగూడే లాభం మరి ఏమీ లేదు. ఆమెసోదరుడు జగన్ మోహన్ రెడ్డి ప్రజలలో వైఎస్ బ్రాండ్‌కు ఉన్న విలువను పసిగట్టి విజయవంతమైన ప్రణాళికలను వేసుకొని సొంతంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి కఠోరంగా వైయస్ బ్రాండ్‌ను గరిష్ఠంగా ఉపయోగించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాగలిగాడు. అదిగాక తమ అభీష్టాన్ని గౌరవించకుండా తమ విన్నపాలను పూచిక పుల్ల మాదిరిగా తీసివేసిన కాంగ్రెస్ అధిష్టానం తెలంగాణను ఏర్పాటు చేసిన గాయం సీమాంధ్ర ప్రజలలో ఇంకా మాసిపోలేదు. అన్నగారు ఎన్టీరామారావు కానీ వైయస్ రాజశేఖర్‌రెడ్డి కానీ జీవించి ఉంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి ఉండేది కాదని ఇప్పటికీ మెజారిటీ సీమాంధ్ర ప్రజలలో నమ్మకం గూడుకట్టుకొని ఉంది. ఇటువంటి వైయస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె తాము తృణీకరించిన ఎపికాంగ్రెస్‌కు ప్రాణప్రతిష్ట చేయబోయేప్రయత్నాన్ని సీమాంధ్ర ప్రజలు ఆదరిస్తారా? ఈ విషయంలో వైఎస్ షర్మిల విజయవంతం అవుతారా? అనేది భవిష్యత్తులో తేలగలిగే అంశాలు. కాకపోతే నిష్టూరమే అయినా నిజంఒకటి చెప్పాలి. వైఎస్ కుమార్తె అన్నబ్రాండ్ తప్పించి షర్మిలలో ప్రత్యేకతలుఏమీలేవు. ఆమె ఇంతవరకు తన నాయకత్వ లక్షణాలను ప్రజలలో రుజువు చేసుకోలేదు. మరైతే తెలంగాణాలో పార్టీని స్థాపించి ప్రజాఉద్యమాలు చేశారుకదా అన్నసందేహం రావచ్చు. అవన్నీ ఎవరు పట్టించుకోని తనకు తానుగాలిలో సృష్టించుకుని చేసిన గాలి ఉద్యమాలు. పరిశీలనగా చూస్తే ఎపి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల వారసులు ఎవరుఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోలేరు. వైఎస్ షర్మిల కాంగ్రెస్లోకి రంగప్రవేశం చేయడం కాంగ్రెస్ పార్టీకి శుభసూచికమేనా, ఏమో భవిష్యత్తులో తేలుతుంది. ●

# ప్రజావాక్కు



## బెదరని దక్షిణ కొరియా

**దక్షిణ కొరియాకు** ఎక్కడలేనిబలం వచ్చినట్లుఉంది. ఉత్తర కొరియాకు దీటుగా ప్రవర్తిస్తోంది. అమెరికాతో కలిసి సైనిక విన్యాసాలుచేయడం, ఉత్తరకొరియా భూభాగంలోకి చొచ్చుకెళ్లడం చేస్తోంది. ఉత్తర కొరియా స్పందిస్తే ఏ మాత్రం వెరవకుండా సమాధానంఇస్తోంది. అమెరికాతో సంయుక్తంగా ఇటీవలే సైనిక విన్యాసాలు చేసింది. దాంతో ఉత్తర కొరియా, దక్షిణ కొరియాపై దాడికి సింసిద్ధంగా లేనట్లు కనిపిస్తోంది. ఎందుకంటే రష్యా సహకారం ఉన్నా, అది ఉక్రెయిన్‌తో తలమునకలుగా ఉంది. పైగా రష్యాలో అతి త్వరలోఎన్నికలు సమిపిస్తున్నాయి. ఈనేపథ్యంలో ఉత్తర కొరియా వెనుకంజ వేస్తోంది. చైనాతోసహకారం ఉన్నా అది రష్యాపైనే ఎక్కువ నమ్మకంపెట్టుకుంది. ఎందుకంటే రష్యా, అమెరికాల మధ్య అంతసహకారం లేదు. మాటలతో ఇచ్చి పుచ్చుకున్నా అదికొంతవరకే. ఉక్రెయిన్‌కు సహకారం అందించడం రష్యాకు ఏమాత్రం గిట్టడం లేదు. అమెరికా, సహాయ, సహకారాలు లేకుంటే రష్యా ఎప్పుడో ఉక్రెయిన్‌పై విజయం సాధించేది. అమెరికా అండ, దండలతోనే ఉక్రెయిన్ పరాక్రమిస్తోంది.

-కనుమ ఎల్లారెడ్డి, టెక్సస్ స్టేట్, అమెరికా

## పథకం శీతకన్ను

ప్రపంచంలోనే అతిపెద్దఉపాధి కార్యక్రమంపైన ప్రభుత్వం పైన శీతకన్ను వేస్తున్నది. ఉపాధికి ఆధార్ సీడింగ్ కట్ ఆఫ్ డేట్‌తో కొన్ని కోట్ల మందిని ఉపాధికి దూరం చేస్తుంది. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యంకాదు. కరోనా సమయంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోకుండా కాపాడింది. మరి ఇప్పుడు కట్‌ఆఫ్ డేట్‌తో కూలీలకు కఠిన పరీక్ష పెడుతున్నది. ప్రభుత్వం వెంటనే ఆధార్‌సీడింగ్‌కి సంబంధించిన కట్‌ఆఫ్ డేట్‌ని పెంచాలి.

-భారత అవినాష్, జనగామ

## సుప్రీం తీర్పు గుణపాఠం

బిల్కిస్ బానో అత్యాచారం కేసులో నిందితులకు క్షమాభిక్ష పెట్టి ముందస్తుగా విడుదల చేస్తూ గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దుపరుస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు స్వాగతించదగినది. నిందితులను 2022లో ముందస్తు గా విడుదల చేయడంతో బాధితురాలు సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ప్రాణాలకే ప్రమాదం

**ప్రస్తుతకాలంలో** సామాజిక మాధ్యమాల వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో అంతకు రెట్టింపు నష్టాలు కూడా ఉన్నాయి. ఏదైనా ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు వైద్యుడి దగ్గరికి వెళ్లి సంప్రదించకుండా సొంతంగా యూట్యూబ్, గూగుల్ వంటి సోషల్‌మీడియాలో వెతికి వచ్చిన రోగానికి సంబంధించిన మందులను మెడికల్ దుకాణాల్లో తెచ్చుకొని వేసుకుంటున్నారు. అలాగే యాంటిబయటిక్స్ వినియోగం పరిమితికి మించి పెరుగుతూ వస్తోంది. వీటివల్ల తాత్కాలిక ఉపశమనం లభించినా దీర్ఘకాలికంగా నష్టాలే ఎక్కువగా ఉన్నాయి. అలాగే వీటి వినియోగం వల్ల శరీరంలో యాంటిబయాటిక్స్ నిరోధకత పెరిగి మందులకు లొంగని బ్యాక్టీరియా ఏర్పడి చివరకు ప్రాణాలు కోల్పోవల్సి వస్తోంది. కావునా ఏదైనా ఆరోగ్యసమస్యలు వచ్చినప్పుడు సొంత వైద్యం మానుకుని డాక్టర్ దగ్గరికి వెళ్లి వారు సూచించిన మందులు తీసుకొని వాడుకోవాలి. లేకపోతే ఆరోగ్యం విషమించి ప్రాణాలు పోయే ప్రమాదముంది.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## కోట్ల మంది ఉపాధికి శరాఘాతం

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆధార్ సీడింగ్ కట్ ఆఫ్ డేట్ జనవరి 1తో ముగియడంతో కొన్ని కోట్ల మంది ఉపాధి హామీ కార్మికులు ఉపాధికి దూరం అయ్యే అవకాశం ఉన్నది. దేశంలో నిరుద్యోగం ఏటికేడు పెరుగుతున్న ఆలోచనా విధానం ఏమిటో అర్థం కావడం లేదు. నిజంగా ఈ ప్రభుత్వానికి రోజ్గార్ కల్పించాలి అనుకుంటే ఈ కఠినమైన నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలి. అలాగే ఆధార్ సీడింగ్ డేట్‌ను కూడా పెంచాలి.

-భారత అవినాష్, జనగామ

## అల్లరి మూకలను శిక్షించాలి

**ఊరి పెద్దలు** తప్పు చేసే పిల్లలను దండించే రోజులు రావాలి. అప్పట్లో పెద్ద తప్పులుచేస్తే ఊరినుండి బయటకు పంపించేవారు. ఆ రోజులు మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. అలాంటి రోజులే గొప్ప రోజులు. నేడు తప్పు చేసే పిల్లలను మందలించే పెద్దలు కరవైనారు. అందుకనే పిల్లలు అల్లరి రౌడీలుగా తయారవుతున్నారు. ప్రతిఒక్కరు గమనిస్తున్నారు. అల్లరి పిల్లలు మోటార్ బైక్ దొంగతనాలు చేయడం, పెట్రోలు దొంగతనాలు చేయడం, దారిలో ఆడవారి మెడలో చైన్ లాగి ఇబ్బందికి గురి చేయడం, దారిలో పోతున్న చదువుకునే ఆడపిల్లలను ఎగతాళి చేయడం అత్యధికంగా దారుణంగా ఉంది.

-కొండమూరి సుబ్బరాయుడు, సాయిపేట, కడప

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# మనదేశ ఆర్థిక వృద్ధి సంపన్నులకేనా?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

మనదేశంలో పెరుగుతున్న స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) 'ఆర్థికవృద్ధి' ప్రజా శ్రేయస్సును పెంపొందించగలుగుతున్నదా? జిడిపిపరంగా నేడు అయిదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మనది. జపాన్, చైనా, జర్మనీ, యుకె, ఇండియా, యుఎస్, ఫ్రాన్స్, కెనడా, ఇటలీ, బ్రెజిల్ మొదలైనవి టాప్ టెన్ ధనిక దేశాలుగా ఉన్నాయి. ఈధనిక దేశాలు సామాజిక ప్రగతి ప్రజల సంతోషం పరంగా టాప్ టెన్ దేశాలుగా లేవు. సంతోష సూచిక రీత్యా (హ్యాపీనెస్ ఇండెక్స్) ఫిన్లాండ్, డెన్మార్క్, ఐస్లాండ్, ఇజ్రాయిల్, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, స్విట్జర్లాండ్, లగ్జంబర్గ్, న్యూజిలాండ్ మొదలైనవి టాప్‌టెన్ దేశాలుగా ఉన్నాయి. ఇవి టాప్‌టెన్ ధనిక దేశాలు మాత్రం కావు. భారత ప్రపంచ దేశాలలో జిడిపి పరంగా ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఉన్నప్పటికీ సామాజిక ప్రగతిలో, హ్యాపినెస్ ఇండెక్స్‌లో మన దేశం అత్యల్పంగా ఉంది. హ్యాపినెస్ ఇండెక్స్ అనేది కేవలం స్థూలజాతీయోత్పత్తితోనే కాకుండా తలసరి ఆదాయం, ప్రజల వినియోగస్థాయి, జీవన ప్రమాణం, ఆయుర్దాయం, సామాజిక భద్రత, స్వేచ్ఛ జీవన విధానం, అవినీతిస్థాయి, స్త్రీలసాధికారిక మొదలైన అంశాలపరంగా ప్రజల సంతోషాన్ని అంచనా వేయాలి. మన ఆర్థికవ్యవస్థ ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థ అయినప్పటికీ సంతోష సూచిక ప్రకారం 137 దేశాలలో 126వదిగా ఉన్నది. ఆయుర్దాయం పరంగా 117వ దేశంగా ఉన్నది. మానవ వనరుల అభివృద్ధి రీత్యా మనదేశం 191 దేశాలలో 132వదిగా ఉన్నది. 180దేశాలలో భారత్ అవినీతి రీత్యా 85వ స్థానంలో ఉన్నది. ఇంకెందుకు ఈ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ? పది సంవత్సరాల క్రితం ప్రపంచ దేశాలలో పదవ స్థానంలో ఉన్న భారత్‌ఇప్పుడు ఐదవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిందట. ఇక ఐదు సంవత్సరాలలో జిడిపిపరంగా మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థఅవుతుందట. చందమామను చూపించి తల్లులు తమ పిల్లలకు ఆహారాన్ని తినిపించినట్లుగానైనా ఉన్నదా? ఎందుకంటే ఇవాలా భారత్ ఆకలి రాజ్యంగా ఉన్నది. ఉచితంగా బియ్యాలు ఇస్తున్నాం, దేశంలో 70 శాతంపైగా ప్రజలు సరైన ఆహారం తీసుకోవడం లేదు. ఈఆహారం లేని ప్రజలు ఎలా దేశాన్ని మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా మార్చగలరు. ఆకలితో అలమటిస్తున్నవారి పరంగా కూడా మనదేశం అత్యంత వెనుకబడి ఉంది. ఆహారధాన్యాలు ఉత్పత్తిలో గణనీయంగా ఏడు మిలియన్ టన్నుల నుంచి 330మిలియన్ టన్నులకుఉత్పత్తులు పెరిగినప్పటికీ ప్రజాపంపిణీ ద్వారా ఆహార ధాన్యాల సరఫరా ప్రపంచంలో ఎక్కువగా మనదేశంలో ఉన్నప్పటికీ పోషక ఆహారలోపంతో ఎక్కువగా ప్రజలు ఉన్నదేశంమనది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2022 ప్రకారం 191 దేశాలలో 127వ దేశం మనది. స్టేట్‌ఆఫ్ ఫుడ్ సెక్యూరిటీఅండ్ న్యూట్రిషన్ ఇన్ ఇది వరల్డ్‌రిపోర్టు 2022 ప్రకారం ఆకలి నిలయంగా మనదేశం 224.3మిలియన్ ప్రజలు పోషక ఆహార



లోపంతో అల్లాడుతున్నాయి. 50 శాతం స్త్రీలు రక్తహీనతతో బాధపడుతున్నారు. 74 శాతం ప్రజలు మనదేశంలో ఆరోగ్యవంతమైన పోషక ఆహారం తీసుకోవడం లేదని ఇటీవల ఐక్యరాజ్యసమితి ఏజెన్సీ నివేదిక తెలియచేసింది. మన వాళ్లు మాత్రం భారత్ మెరిసిపోతుందని పేదరికం గణనీయంగా తగ్గిపోతున్నదని చెప్పుకుంటున్నారు. 33శాతం పిల్లలకుఎదుగుదలలేక పోషకఆహార లోపం వలన గడస బారిపోతున్నారు. వారి భవిష్యత్తు రాబోయే 30 సంవత్సరాలలో ఈ దేశంలో ఎలా ఉంటుంది? మహిళలు 50శాతం పాండు రోగంతో రక్తహీనతతో మధ్యవయసు వారు మనదేశంలో ఉన్నారు. కింది భాగంలో ఉన్న 50 శాతం జనాభాకు మన జాతి సంపదలో కేవలం మూడుశాతం మాత్రమే దక్కుతున్నది. ఇటీవల ఐక్యరాజ్యసమితి వారు 16 శాతం జనాభా మనదేశంలో దారిద్ర్యరేఖకు దిగువ ఉన్నదని గుర్తించడం జరిగింది. ఈ దారిద్ర్యరేఖను వారి ఆదాయ స్థాయిని బట్టి నెలసరి 1089 రూపాయలు, పట్టణ ప్రాంతాల్లోనైతే నెలసరి 1286 రూపాయలుగాను నిర్ధారించారు. ఈ మేరకు కూడా వినియోగం చేయలేని వారిని పేదలని నిర్ణయించడం జరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో సగభాగం వృత్తుల వారు. ఏ మాత్రం వాటా లేనివారిగా ఉన్నారు. మనదేశ జనాభాలో 28సంవత్సరాలలోపు ఉన్న యువత 50 శాతంగా ఉన్నది. స్టేట్ ఆఫ్ వర్కింగ్ ఇండియా నివేదిక 2023 ప్రకారం పట్టభద్రులు 25సంవత్సరాలలోపు వారిలో 42.3శాతంయువత ఉన్నదని తెలియచేసినారు. 20-24 సంవత్సరాల వయసు వారిలో 63 శాతం నిరుద్యోగులు ఉన్నారనీ సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ తెలియచేస్తున్నది. 2022లో ప్రభుత్వ విభాగాలలో 9లక్షల 64వేల359 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయలేదని పార్లమెంట్లో ఒక ప్రశ్నకు సమాధానం చెప్పడం ఉద్యోగకల్పన ఈదేశంలో ఏ విధంగా ఉన్నదో తెలుస్తున్నది. యేటా రెండు కోట్లఉద్యోగ కల్పన జరుగుతున్నదనే మాట జుమ్లాగా మిగిలిపోయింది. అందుకే యువత నేడు విదేశీబాట పట్టినారు. మనరైతులేమో పేరుకు అన్నదాతలు అయితే వారికి ఆత్మహత్యలు తప్పడం లేదు. 2020లో 10600, 2021లో 10881, 2022లో 11290 రైతులఆత్మహత్యలు జరిగినాయి. గోదాముల నిండా ఆహారధాన్యాలు నింపిన ఈ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడమేమిటి? ఈవిధంగా వివిధ వర్గాలు ఆదాయాలు లేని వారిగా దేశంలో మిగిలారు. జిడిపి రీత్యా దేశ ఆర్థికవ్యవస్థ సైజు పెద్దదోచిన్నదో చెప్పడం ఏ రీత్యానో సాహేతుకం కాదు. జిడిపి స్వరూపం ఎలా ఉన్నది అనేది ముఖ్యం. అంటే ఉద్యోగ కల్పన జిడిపి పెరుగుదలతోపాటు జరుగుతున్నదా అందరికీ అందుబాటులో తిండి, బట్ట, నివాసం లభిస్తున్నదా? మనదేశ జిడిపిలో ఆరోగ్యం పైన ప్రభుత్వం చేస్తున్న ఖర్చు2.1శాతం మాత్రమే. విద్యపైన చేస్తున్న ఖర్చు 2.9శాతం మాత్రమే. ఫలితంగా పెరిగిన జిడిపి పేదలకు అందడం లేదు. ధనికులపరమవుతున్నది. అందువలన ప్రజలు ఉచితాలవైపు పడిగాపులు కాయాల్సిందేకదా? జిడిపి పెరుగుదలతోపాటు ప్రజల ఆదాయాలుపెరిగి వారిజీవన ప్రమాణాలు పెరుగుతున్నాయా? విద్య, వైద్యంప్రజలకు అందుబాటులో ఉన్నాయా? అనేది ముఖ్యం. అప్పుడే ఇవి అన్ని అందుబాటులోఉంటే దేశంలో ఆర్థికాభివృద్ధితో పాటు జిడిపి పెరుగుదలతోపాటు సామాజిక ప్రగతి కూడా జరుగుతుంది. ప్రపంచ దేశాలన్నీ వసుధైక కుటుంబంగా ఉండాలి. ●

# ఫ్రాన్స్ నాలుగోప్రధానిగా గ్యాబ్రియేల్ అట్టల్



**పారిస్, జనవరి 9:** ఫ్రెంచ్‌లీడర్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తొలిసారిగా ఒక గే కేటగిరికి చెందిన నాయకుడు, పిన్నవయసులోని వ్యక్తికి ప్రధాని అభ్యర్థిగా ఎంపికచేసారు. గాబ్రియేల్ అట్టల్‌ను ప్రధానిగా మాక్రాన్ ఎంపికచేసారు. ప్రస్తుతం ప్రధానిగా ఉన్న 62 ఏళ్ల ఎలిసాబెత్ బోర్న్ రాజీనామా అనంతరం మాక్రాన్ ఈ చర్యలు చేపట్టారు. యూరోపియన్ పార్లమెంటుఎన్నికలు, ఒలింపిక్ క్రీడలు జరుగుతున్న క్రమంలో మాక్రాన్ ప్రక్షాళన ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఈవారంలోనే భారీ ఎత్తున మంత్రివర్గ ప్రక్షాళన కూడా ఉంటుందని తెలుస్తోంది. మాక్రాన్ తన మిగిలి ఉన్న మూడేళ్ల అధ్యక్షపదవిలో ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉండేందుకే ఆయన ఈ ప్రక్షాళన చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే గాబ్రియేల్ అట్టల్‌ను ప్రధానిగా నియమించారని ఆయనే ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కూడా ఆదేశాలు జారీచేసినట్లు అధ్యక్ష కార్యాలయం ప్రకటన జారీచేసింది. ప్రధాని కార్యాలయంలోపాటు ప్రధాని ఆధ్వర్యంలో ఒక భారీ మార్పులు తీసుకురావాలని అట్టల్ భావిస్తున్నట్లు చెపుతున్నారు. వాస్తవానికి అట్టల్ ప్రభుత్వంలో అత్యంత పలుకుబడి, పరపతి ఉన్న హోరాల మంత్రి గెరాల్ డార్మెనిన్, ఆర్థిక మంత్రి బ్రూనో లీమైరేలు ఈ నియామకాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. 2022లో రెండోసారి ఎన్నికయినప్పటి నుంచి మాక్రాన్‌కు ముళ్లబాటలే ఎదురయ్యాయి. ఫ్రాన్స్‌లో ఆయ్నపై నిరసనలు ఎక్కువయ్యాయి. అంతగా ప్రచారంలేని పింఛన్ సంస్కరణలపై తీవ్రస్థాయిలో దుమారం రేగింది. అలాగే ఇమ్మిగ్రేషన్ చట్టాలపైనా తీవ్ర నిరసన ఎదురయింది. మాక్రాన్ 2027 అధ్యక్ష ఎన్నికల్లో మళ్లీ పగ్గాలుచేపట్టే అవకాశం లేదని, ఆయన ప్రత్యర్థి లీపెన్ అధ్యక్షపదవిచ్చేందుకు మార్గం ఏర్పడుతుందని రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు. ఇక కన్సర్వేటివ్ డైలీ పత్రిక లీఫిగారో తన కథనంలో ఎలిసాబెత్ బోర్న్ ప్రస్తుతం అనిశ్చిత స్థితిలో రాజకీయాలను వదిలివెళ్లిపోయారని ప్రస్తావించింది. ఫ్రెంచ్ వనయవస్థలో అధ్యక్షుడు విధివిధానాలునిర్ణయిస్తే ప్రధానమంత్రి రోజువారి ప్రభుత్వ నిర్వహణలో కీలకంగా వ్యవహరిస్తారు. అయితే పాలనాయంత్రాంగం చిక్కుల్లోపడితే మాత్రం మళ్లీ అధ్యక్ష జోక్యం అనివార్యం అవుతుంది. వచ్చే జూన్‌లో యూరోపియన్ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. మాక్రాన్‌కు పాలనపై పట్టు రుజువుచేసేందుకు ఈ ఎన్నికలు మరింత కీలకం అవుతాయి. ఇపుడు ఫ్రాన్స్‌లో వచ్చిన కొత్తప్రధాని నాలుగో ప్రధాని అవుతారు. 2017 సంవత్సరంనుంచి అధ్యక్షభవనం ఎలిసీనుంచే మాక్రాన్ మొత్తం అధికారాలు తన గుప్పెట్లో ఉంచుకున్నారన్న విమర్శల నేపథ్యంలో తరచూ ప్రధానులు మారుతూ వస్తున్న సంగతి తెలిసిందే.

# వైబ్రెంట్ గుజరాత్ సదస్సుకు 20 దేశాలప్రతినిధులు

## నేడు గాంధీనగర్‌లో ప్రధాని మోడీ ప్రారంభం



**గాంధీనగర్(గుజరాత్),జనవరి 9:** గుజరాత్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఐన్వెస్టర్ల సదస్సు వైబ్రెంట్ గుజరాత్ గ్లోబల్ ట్రేడ్‌షోకు భారీ ఏర్పాట్లుచేసింది. మొత్తం 20 దేశాలనుంచి ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, ఇన్వెస్టర్లు వస్తున్నట్లు ప్రకటించింది. ఆస్ట్రేలియా, దక్షిణకొరియా, సింగపూర్, యుఎఇ, యుకె, జర్మనీ, నార్వే, రష్యా, జపాన్ దేశాలనుంచి పారిశ్రామిక బృందాలు వస్తున్నాయి. అంతేకాకుండా సుమారు వందకుపైగా దేశాల ప్రతినిధులు విజిటింగ్ డెలిగేషన్‌గా వస్తున్నారు. మరో 33 మంది భాగస్వాములుగా హాజరవుతున్నారు. ఈ ట్రేడ్‌షోలో సుమారు 1000మందికి పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నట్లు గుజరాత్ ప్రభుత్వం ప్రకటించింది. వివిధ ఉత్పత్తులు, సేవలు వివిధ్వరంగాలనుంచి పరిచయం అవుతున్నాయి. వీటిలో ఆగ్రో, ఆహారశుద్ధి, ఆటోమొబైల్స్, ఆటో విడిభాగాలు,సిరామిక్స్, కెమికల్స్, పెట్రో కెమికల్స్, జెమ్స్, జ్యూలరీ, ఫార్మా, ఓడరేవులు, మెరైన ఉత్పత్తులు వంటివి ఉన్నాయి. కీలక పరిశ్రమలు అయిన వస్త్రపరిశ్రమ, రెడీమేడ్ గార్మెంట్స్, విద్యుదయత్ వాహనాలు, గ్రీన్ హైడ్రోజెన్, ఎయిర్‌క్రాఫ్ట్, అనుబంధ రంగాలు, పునరుత్పత్తిత విద్యుదయత్; సెమికండక్టర్స్, ఇఎస్‌డిఎం, ఫిన్‌టెక్, సైబర్‌సెక్యూరిటీ, కృత్రిమ మేధ వంటి కీలక అంశాలు, విభాగాలు చోటు చేసుకుంటున్నాయి. అలాగే ట్రేడ్‌షోలో ఈ మొబిలిటీ పెవిలియన్‌కూడా ఏర్పాటుచేసారు. ఈ పెవిలియన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు, సుస్థిర రవాణా వ్యవస్థ, ఛార్జింగ్ మౌలికవనరులు వంటి వాటిని ఏర్పాటుచేస్తారు. కాగా ప్రధాని నరేంద్రమోడీ వైబ్రంట్ గుజరాత్ గ్లోబల్ సదస్సును గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో ప్రారంభిస్తారు. ప్రతి రెండేళ్లకోసారి ఈ సదస్సులు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

కొత్తగా నిర్వహించే సదస్సు పదో సదస్సుగా చెపుతున్నారు. గేట్‌వేటు ది ఫ్యూచర్ సందేశంతో 20 ఏళ్ల వైబ్రంట్ గుజరాత్ విజయాలకు ప్రతీకగా ఈ సదస్సు ఉంటుందని భూపేంద్రపటేల్ ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.



# వక్ఫ్ ఆస్తుల లీజులో మాజీ చైర్మన్‌పై ఇడి ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఢిల్లీ వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా ఉన్న కాలంలో అవకతవకలు జరిగాయని, మనీలాండరింగ్ జరిగిందంటూ ఈడీ అధికారులు ఆప్ ఎమ్మెల్యే అమానతుల్లాఖాన్‌పై నమోదు చేసిన కేసులో ఛార్జిషీటు దాఖలుచేసారు. మొత్తం ఐదు సంస్థలను ప్రాసిక్యూషన్ తన ఛార్జిషీటులో పేరొనకన్నది. ఖాన్ జీషన్ హైదర్, దౌద్ నసీర్, జావేద్ ఇమామ్ సిద్ధిఖీ వీరందరిని కేంద్ర ఏజెన్సీ 2023 నవంబరులోనే అరెస్టులు చేసింది. 49 ఏళ్ల ఎమ్మెల్యే ఖాన్ ఢిల్లీలోని ఓఖ్లా నియోజకవర్గంనుంచి ఎన్నికయ్యారు. అయితే ఈడీ అధికారులు ఖాన్‌ను నిందితునిగా మాత్రం ఛార్జిషీటులో పేర్కొనలేదు. అయితే చైర్మన్‌గా ఈ స్థిరాస్తులను తన సహచరులపేరిట కొనుగోలు చేసారని, అలాగే ఢిల్లీ వక్ఫ్‌బోర్డులో అక్రమ నియామకాలనుచేసారని, తద్వారా భారీ సొమ్ములు కూడబెట్టి ఆ సొమ్ముతో తన సన్నిహితులపేర్లతో స్థిరాస్తులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈడీ ఇందుకు సంబంధించి ఒక ప్రకటన కూడా జారీచేసింది. ఢిల్లీ వక్ఫ్‌బోర్డులో ఉద్యోగనియామకాల్లో భారీ సొమ్ములు గుంజారని, వక్ఫ్‌బోర్డు ఆస్తులను అక్రమ పద్ధతుల్లో లీజుకిచ్చి నష్టం కలిగించారని ఆరోపించింది. 2018 నుంచి 2022 వరకూ అమానతుల్లా ఖాన్ చైర్మన్‌గా ఉన్నకాలంలోనే ఈ అవకతవకలు అవినీతి చోటుచేసుకున్నదని ఆరోపించింది. సిబిఐ ఎఫ్ఐఆర్, ఢిల్లీపోలీసుల ఫిర్యాదులు అధారంగా మనీలాండరింగ్‌కేసు నమోదుచేసారు. ఈకేసులో ఖాన్ మనీలాండరింగ్‌చేసారని ఆరోపించారు. ఆప్‌జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇదే విషయమై స్పందిస్తూ తమ పార్టీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి రాజకీయంగా నిస్తేజ పరిచేందుకే ఎన్డీయే ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు.

# లాలూ కుటుంబసభ్యులపై ఇడి తొలి చార్జిషీటు

## భూమికి ఉద్యోగం కేసు




**న్యూఢిల్లీ, జనవరి 9:** భూమికి ఉద్యోగం కుంభకోణంతో సంబంధం ఉన్న మనీలాండరింగ్ కేసులో ఇడి తొలి చార్జిషీటును దాఖలు చేసింది. లాలూ కుటుంబ సభ్యులు ముగ్గురితోపాటు మరో ఇద్దరు వ్యక్తులు, రెండు సంస్థల పేర్లను ఇందులో చేర్చింది. లాలూ సతీమణి, బీహార్ మాజీ సీఎం రబ్రీదేవి, కుమార్తెలు ఎంపీ మీసాభారతి, హేమ యాదవ్, లాలూ కుటుంబ సన్నిహితుడు అమిత్ కత్యాల్, రైల్వే ఉద్యోగి, లబ్దిదారుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న హృదయానందర్ చౌదరిల తోపాటు ఏ కోర్టులో ఇడి చార్జిషీటును సమర్పించింది. నిందితులను ప్రాసిక్యూట్ చేయాలని కోర్టును అభ్యర్థించింది. ఈ వ్యవహారంలో ఇంతకు ముందు అటాచ్ చేసిన ఆస్తులను జప్తు చేయాలని కోరింది. జనవరి 16న ఈ కేసు విచారణకు రానున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మనీలాండరింగ్ కేసులో ఇడీ అధికారులు గత ఏడాది నవంబర్‌లో కత్యాల్‌ను అరెస్టు చేశారు. వాదనలు రికార్డు చేసేందుకు హాజరు కావల్సిందిగా లాలూకు సమన్లు పంపినా.. ఇంకా విచారించలేదు. ఆయన కుమారుడు, బీహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ ఒకసారి హాజరయ్యారు. మరోసారి విచారణకు రావాల్సిందిగా ఇటీవల నోటీసులు వచ్చాయి. 2004 నుంచి 2009 మధ్య లాలూ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో భారతీయ రైల్వే గ్రూప్‌లో గ్రూప్–డి ఉద్యోగాల నియామకాల్లో అవకతవకలు జరిగినట్లు సీబీఐ అభియోగాలు నమోదు చేసింది. ఇదే వ్యవహారంపై నగదు అక్రమ చలామణి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఇడీ.. గతేడాది మార్చిలో ఢిల్లీ బీహార్, ముంబయిలో మొత్తం 25 కోట్ల సోదాలు చేపట్టింది. తేజస్వీ నివాసం తోపాటు లాలూ కుమార్తెలు, బంధువుల తనిఖీలు జరిపింది. రూ. 6కోట్లకు పైగా ఆస్తులను ఆటాచ్ చేసింది.



# మహిళను విడియో తీస్తున్న వ్యక్తికి దేహశుద్ధి

**హుబ్బలి, జనవరి 9:** పొరుగుననే నివసిస్తున్న ఒక మహిళ స్నానం చేస్తున్న దృశ్యానిక దొంగచాటుగా విడియో రికార్డుచేస్తున్న వ్యక్తికి ఇరుగుపొరుగు వాసులు దేహశుద్ధిచేసి వీధిలో స్తంభానికి కట్టివేసారు. కర్ణాటకలోని హుబ్బలి జిల్లాలో జరిగిన ఈ సంఘటనపై కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. లాడ్ సాహబ్ పేరున్న ఈ వ్యక్తి పొరుగుననే పనులుచేసుకుంటున్నాడు. మహిళ స్నానంచేస్తుండటాన్ని గుర్తించిన వెంటనే దొంగ చాటుగా ఒక పక్కనుంచి విడియోరికార్డింగ్ చేయడాన్ని ఆ మహిళ గుర్తించి పెద్దగా కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వాళ్లు అక్కడకు చేరుకుని ఉదయం ఏడు గంటలప్రాంతంలో గోకుల్‌రోడ్ ఏరియాలో ఈ సంఘటన జరిగింది. స్థానికులు ఈసంఘటనలో ఆయువకుడిని ఈడ్చుకొచ్చి విద్యుత్ స్తంభానికి కట్టేసి చితకబాదారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని ఆయువకుడిని అదుపులోనికి తీసుకుని వైద్యపరీక్షలకు పంపించారు. తదుపరి కేసును దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# మోడీకి మద్దతుగా శరద్‌పవార్.. ప్రధానిని ఏమైనా అంటే ఊరుకోం



**కవరెట్టీ,జనవరి 9:** లక్షద్వీప్ విషయంలో మాల్దీవు– భారత్ మధ్య దౌత్యపరమైన విభేదాలు కొనసాగుతున్నాయి. ప్రధాని మోడీ లక్షద్వీప్ పర్యటన అనంతరం భారత్‌పై మాల్దీవ్ మంత్రులు వ్యంగ్య వ్యాఖ్యలు చేయడంతో ఇరు దేశాలమధ్య వివాదస్పద వాతావరణం తలెత్తిన విషయం తెలిసిందే. తాజాగా మాల్దీవుల వివాదంపై ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవర్ స్పందించారు. ఈ విషయంలో మోడీకి మద్దతుగా నిలిచి శరద్ పవార్. ఇతర దేశాలకు చెందిన వారు ప్రధానికి వ్యతిరేకంగా ఎలాంటి వ్యాఖ్యలు చేసినా తాము అంగీకరించబోమని తేల్చి చెప్పారు. మీదీ దేశానికి ప్రధానమంత్రి.. వేరే దేశస్థులు మాప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే వాటిని మేము అంగీకరించము. మేము ప్రధానమంత్రి పదవి గౌరవిస్తాం. ఆయనకు వ్యతిరేకంగా బయటి వాళ్లు ఏం మాట్లాడినా మేం ఊరుకోం అని పేర్కొన్నారు. కాగా గతవారం ప్రధాని లక్ష్యద్వీలో పర్యటించిన విషయం తెలిసిందే. అక్కడ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఆయన.. కొన్నిగంటలపాటు సముద్ర తీరంలో సేద తీరారు. ఆఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. లక్షద్వీప్‌ను పర్యాటకధామంగా మార్చాలంటూ పేర్కొన్నారు. ఈఫొటో నెట్టింట్లో వైరల్‌గా మారడంతో పలువురు నెటిజన్లు లక్షద్వీప్‌ను మాల్దీవులతో పోల్చారు. దీనిపై మంత్రులు వ్యంగ్యంగా స్పందించారు. లక్షద్వీప్‌పై అక్కసు గక్కుతూ మోడీని జోకర్‌గా, తోలుబొమ్మగా పేర్కొంటూ ట్వీట్లు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీపై కించపరిచేలా వ్యాఖ్యలు చేశారు. ఇది ఇరుగుదేశాల మధ్య వివాదాస్పద వాతావరణం ఏర్పడటానికి కారణమైంది. ఈ క్రమంలో ప్రపంచ పర్యాటకులంతా లక్షద్వీప్ వైపు చూస్తున్నారు. చాలా వరకు భారతీయులు మాల్దీవుల పర్యటను రద్దు చేసుకుంటున్నారు. బైకాట్ మాల్దీవులు అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. మరోవైపు తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు మాల్దీవ్ ప్రభుత్వం సిద్ధమైంది. భారత్‌పై విమర్శలు చేసిన మంత్రులపై వేటు వేసింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకునే దిశగా ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో త్వరలోనే మాల్దీవు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు భారత్ పర్యటనకు రానున్నట్లు అంతర్జాతీయ మీడియా వెల్లడించింది.

# తమిళనాడు డిప్యూటీ సిఎంగా ఉదయనిధి స్టాలిన్?



**చెన్నై, జనవరి 9:** డీఎంకే నేత, క్రీడాశాఖా మంత్రి ఉదయనిధి స్టాలిన్‌ను తమిళనాడు ఉపముఖ్యమంత్రిగా చేయనున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫిబ్రరిలో స్టాలిన్ విదేశీపర్యటనకు వెళ్లే క్రమంలో ఉదయనిధిని డిప్యూటీ సీఎం హోదాలో ఉంచనున్నారని డీఎంకే వర్గాలు తెలిపాయి. జనవరి 21న సేలంలో జరగనున్న పార్టీ యూత్‌వింగ్ సమావేశం తర్వాత దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా చేసేది ముఖ్యమంత్రి మాత్రమేనని డీఎంకే ఆర్గనైజేషనల్ సెక్రటరీ ఎలంగోవన్ అన్నారు. ఉదయనిధిని డిప్యూటీ సీఎంగా చేయనున్నారనే విషయం తనకు తెలియదని చెప్పారు. అయినప్పటికీ ఉదయనిధి పార్టీలో చాలా చురుకుగా ఉంటారు. డిప్యూటీ సీఎం హోదా ఇవ్వడంలోఎలాంటి తప్పులేదని చెప్పారు. ఈ అంశంపై ఉదయనిధిని ప్రశ్నించగా. ఆయన పుకారుగా పేర్కొన్నారు. ఉదయనిధిని ఉపముఖ్యమంత్రిగా చేస్తున్నారనే వార్తలపై అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం విమర్శించింది. ఉదయనిధికి ఎన్నికల్లో టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత మంత్రిగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా ఉపముఖ్యమంత్రిగా ఎన్నుకుంటారు. 2026లో ఉదయనిధిని ముఖ్యమంత్రిని చేయాలనుకుంటారు. డీఎంకేలో పరివార్ వాదానికే ప్రాధాన్యం ఉందని, ప్రజాస్వామ్యం లేదని ఏఐఏడీఎంకే నేతలు విమర్శించారు.

# చంద్రుడిపైకి అమెరికా ల్యాండర్ ప్రయోగం విఫలం!



**వాషింగ్టన్, జనవరి 9:** అమెరికా నుంచి దాదాపు 50 యేళ్ల తర్వాత చందమామపైకి ఒక ల్యాండర్ పంపాలని చేసిన ప్రయోగం దాదాపు విఫలమైంది. పెరిగ్రిన్ వ్యోమనౌకగా చంద్రుడిపై దింపాలని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని విరమించుకుంటున్నట్లు దాన్ని అభివృద్ధి చేసిన ప్రైవేట్ కంపెనీ ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ ప్రకటించింది. ఈ మిషన్ లక్ష్యాలను ప్రస్తుతం పునఃసమీక్షించే పనిలో ఉన్నట్లు వెల్లడించింది. ఇంధన లీక్ కారణంగా వ్యోమనౌక కీలక ప్రొపెల్లెంట్‌ను కోల్పోయిందని ఆ సంస్థ తెలిపింది. సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి పెరిగ్రిన్‌ను నింగిలోకి ప్రయోగించిన విషయం విదితమే. ఏడు గంటల తర్వాత ఈ వ్యోమనౌకలో ఇబ్బంది తలెత్తింది. ల్యాండర్‌కు సంబంధించిన సౌరఫలకం, సూర్యుడికి అభిముఖంగా లేదని ఇంజినీర్లు గుర్తించారు. ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్లే ఈ సమస్య తలెత్తినట్లు వెల్లడించారు. దీనివల్ల పెరిగ్రిన్ బ్యాటరీల ఛార్జింగ్ కోసం కావాల్సిన విద్యుదుత్పత్తి జరగడం లేదని చెప్పారు. బ్యాటరీల సమస్యను ఎట్టకేలకు శాస్త్రవేత్తలు పరిష్కరించారు. కానీ ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్ల తలెత్తిన అసలు సమస్యను మాత్రం సరి చేయలేకపోయామని వెల్లడించారు. పెరిగ్రిన్ దిశను సమయానుకూలంగా మార్చే 'యాటిట్యూడ్ కంట్రోల్ సిస్టమ్'లోని థ్రస్టర్లు ఇంధన లీక్ కారణంగా నిర్దేశిత క్రమంలో పనిచేయడం లేదని ఆస్ట్రోబోటిక్ ప్రకటించింది. అవి గరిష్టంగా మరో 40 గంటలు మాత్రమే పనిచేసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. ఆ తర్వాత సూర్యుడికి అభిముఖంగా వ్యోమనౌక దిశను మార్చడం కుదరదని, ఫలితంగా విద్యుదుత్పత్తి నిలిచిపోతుందని వివరించింది. ఆలోపే పెరిగ్రిన్‌ను చంద్రుడికి వీలైనంత దగ్గరగా తీసుకెళ్లడమే తమ ప్రస్తుత లక్ష్యమని వెల్లడించింది. అంటే చంద్రుడిపైకి చేరుకోవాలన్న లక్ష్యం దాదాపు విఫలమైనట్లు! పెరిగ్రిన్ ల్యాండర్ కోసం 108 మిలియన్ డాలర్లకు ఆస్ట్రోబోటిక్‌తో అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ వ్యోమనౌక ఎత్తు ఆరు అడుగులు. ఇందులో జాబిల్లిపై నీటి తీరుతెన్నులను శోధించే పెరిగ్రిన్ అయాన్ మాస్ స్పెక్ట్రోమీటర్' సహా పలు సైన్స్ పరికరాలు ఉన్నాయి. ఇంకా అనేక వస్తువులను భూమి నుంచి మోసుకెళ్లింది. వాటిలో ఎవరెస్టు పర్వతం నుంచి సేకరించిన రాతి తునక, చిన్న రోవర్లు, మెక్సికోకు చెందిన చక్రాల రోబోలు, వికీపీడియా ప్రతి, ఒక బిట్‌కాయిన్, కొన్ని ఫోటోలు, డ్రాయింగ్స్, ఆడియో రికార్డింగ్‌లు ఉన్నాయి. అమెరికా మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెనెడీ, జార్జ్ వాషింగ్టన్, ఐజన్‌హోవర్, 'స్టార్ ట్రెక్' టివి ధారావాహిక సృష్టికర్త జీన్ రాడన్‌బెర్రీ, ప్రముఖ సైన్స్ కాల్పనిక సాహిత్య రచయిత ఆర్థర్ సి క్లార్క్‌కు సంబంధించిన అవశేషాలు, డిఎన్ఎనూ ఈ వ్యోగనౌక వెంట తీసుకెళ్లింది.

# అయోధ్యకు చేరుకున్న 44 అడుగుల ధ్వజస్తంభం



**న్యూఢిల్లీ, జనవరి 9:** అయోధ్య రామమందిర ప్రారంభోత్సవానికి శరవేగంగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఆలయం ముందుప్రతిష్టించనున్న ధ్వజస్తంభాన్ని భారీ రవాణా సదుపాయంతో అయోధ్యకు తీసుకుని వచ్చారు. గుజరాత్‌లోని శ్రీ అంబికా ఇంజనీరింగ్‌వర్క్స్ ఈ ధ్వజస్తంభం తయారుచేసింది. అక్కడినుంచి అయోధ్యకు చేరింది. మొత్తం 5500 కిలోల బరువున్న ఈ ధ్వజస్తంభం 44 అడుగుల పొడవున ఉంది. అయోధ్య రామమందిరం ముందు ఈ ధ్వజస్తంభాన్ని ప్రతిష్టచేయనున్నారు. హిందూ శాస్త్రాల ప్రకారం ధరిత్రికి స్వర్గానికి అనుసంధానంగా ఈ ధ్వజస్తంభం నిలుస్తుందని చెపుతారు. గుజరాత్‌లో ఈ ధ్వజస్తంభ వాహనానికి ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ జెండా ఊపి ప్రారంభించారు. సీనియర్‌బిజెపినాయకుడు నితిన్‌పటేల్, జగద్గురు రామ్‌భట్టాచార్య మహరాజ్, మహామండ్లేశ్వర్‌మా విశ్వేశ్వరి భారతీజీ, మహామండ్లేశ్వర్ రిషి భర్తీబాపు ఇతరులు ఈ వాహనం వెంట వచ్చారు. ప్రధాని నరేంద్రమోడీ ఈ ధ్వజస్తంభంపై కాషాయ జెండాను ఎగురవేస్తారని చెపుతున్నారు. ప్రాణప్రతిష్టరోజుననే ఈ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కూడా జరుగుతుంది. ధ్వజస్తంభం లేదా ధ్వజదండ్ అని పేర్కొంటున్న ఈ స్తంభం మొత్తం ఇత్తడిపూతతో తయారుచేసారు. స్తంభానికిపైనున్న ధ్వజదండ్‌ను మందిరం టాప్‌లో ఏర్పాటుచేస్తారు. మా సంస్థ అంబికా ఇంజనీరింగ్ ఏర్పాటయిన 81 ఏళ్లలో ఇంతటి భారీప్రాజెక్టుచేయలేదని, అది మాకు లభించిన అదృష్టంగా భావిస్తున్నట్లు సంస్థ ఎండి భరత్ మేవాడా అన్నారు.

# అమెరికాలో కలకలం..శ్వేతసౌధం గేటును ఢీకొన్న వాహనం

**వాషింగ్టన్, జనవరి 9:** అమెరికా అధ్యక్ష భవనమైన శ్వేతసౌధం వెలుపలి గేటును ఓ వ్యక్తి వాహనంతో ఢీకొట్టాడు. ఈ ఘటన సోమవారం చోటు చేసుకొంది. స్థానిక మీడియా కథనం ప్రకారం, సాయంత్రం 6 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు యునైటెడ్ సీక్రెట్ సర్వీస్ ప్రతినిధి ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన భద్రతా సిబ్బంది డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆ సమయంలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైట్‌హౌస్‌లో లేరు. ఈ ఘటన జరిగినప్పుడు 15 స్ట్రీట్‌తో పాటు పెన్సిల్వేనియా అవెన్యూ వద్ద రద్దీ ఎక్కువగా ఉంది. అయితే ఇది ట్రాఫిక్ సమస్య కారణంగా జరిగిందా, ఉద్దేశపూర్వకంగా చేసిందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2017లో ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఓ వ్యక్తి కంచె దాటి అధ్యక్ష భవనంలోకి చొరబడేందుకు ప్రయత్నించాడు. ఆ సమయంలో ట్రంప్ లోపలే ఉన్నారు. బరాక్ ఒబామా హయాంలో ఆర్మీ సీనియర్ అధికారి ఒకరు జేబులో కత్తి పెట్టుకుని వైట్ హౌస్‌లోకి వచ్చేందుకు యత్నించడం కలకలం సృష్టించింది.

# జపాన్‌లో మళ్లీ భూకంపం



**టోక్యో, జనవరి 9:** జపాన్ కేంద్ర ప్రాంతంలో మరోసారి భూకంపం సంభవించింది. ఇటీవలే ఒకేసారి 50 భూకంపాలు సంభవించి ప్రజలను అతలాకుతలం చేసిన జపాన్ మరోసారి భూకంపాన్ని చవిచూసింది. రిక్టర్ స్కేలుపై 6.0గా నమోదయిందని సీస్మాలజీ అధికారులు తెలిపారు. జపాన్ తీరంలో మంగలవారం ఈ ప్రకంపనలు వచ్చాయని అధికారులు తెలిపారు. కొత్తసంవత్సరంరోజున సెంట్రల్ జపాన్‌లో ఎక్కడయితే విధ్వంసం జరిగిందో మళ్లీ ఆదే ప్రాంతంలో భూకంపంసంభవించింది. దీనితో వెంటనే కిషిడా ప్రభుత్వం మాత్రం ప్రజలను అప్రమత్తం చేసింది. ఇటీవలి భూకంపాల్లో 200 మందికిపైగా చనిపోయినట్లు తెలిసిందే. ఇప్పటికీ ఆనాటి ఛాయలు కనిపిస్తూనే ఉన్నాయి. ఇంకా అదికారులు సైతం పునరావాసచర్యలు చేపడుతున్నారు. వజీమా కోస్తా నగరంలోనే 81 మంది వరకూ ఈ భూకంపం బారినపడి చనిపోయినట్లు తెలిసింది. ఈ తాజా భూకంపంపై మరిన్ని వివరాలు సేకరించేందుకు సీస్మాలజీ అధికారులు ఆప్రాంతానికి చేరారు.

# లక్షద్వీప్‌లో రెండో ఎయిర్‌పోర్టుకు కేంద్రం ప్రణాళిక

## మినికోయ్‌దీవుల్లోనే బహుళార్థ ఎయిర్‌పోర్టు నిర్మాణం

**కవరట్టి,జనవరి 9:** లక్షద్వీప్‌లో ప్రధానిమోడీ ఇటీవల నిర్వహించిన పర్యటనతో ఆ దీవుల పేరు ఇపుడు పర్యాటక రంగంలో మారుమోగుతోంది. భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పర్యాటకులు ఆసకినతచూపిస్తున్నారు. ఈ దీవులకోసం నెట్టింట శోధన పెరిగిపోయింది. కేంద్రప్రభుత్వం కూడా లక్షద్వీప్‌లో మౌలిక వనరులను మరింత మెరుగు పరుస్తోంది. ఈ క్రమంలోనే అక్కడ కొత్తగా మరో ఎయిర్‌పోర్టు నిరినమంచేందుకు ప్రణాళికలు అమలుచేస్తోంది. మిలిటరీ, వాణిజ్య అవసరాల కోసం మినికోయ్‌లో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సన్నాహాలుప్రారంభించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఫైటర్‌జెట్‌లు,సైనిక రవాణా ఎయిర్ క్రాఫ్టలతోపాటు వాణిజ్య విమానాల నిర్వహణ సామర్థ్యం ఉండేలా ద్వంద్వ ప్రయోజనాలతో కొత్తగా ఎయిర్‌పోర్టు నిర్మించేందుకు కేంద్రం సిద్ధం అవుతోంది. మినికోయ్ దీవుల్లో ఈ విమానాశ్రయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని చూస్తున్నట్లు లక్షద్వీప్‌ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. మినికోయ్‌దీవుల్లో రక్షణరంగ అవసరాలకోసం ఎయిర్‌ఫీల్డ్‌ను నిర్మించాలని గతంలోనే ప్రతిపాదనలు వచ్చాయి.

# బ్రెజిల్‌లో ఘోర రోడ్డుప్రమాదం

## టూరిస్టు బస్సు, ట్రక్కు ఢీ, 25 మంది దుర్మరణం

**బ్రసిలియా, జనవరి 9:** బ్రెజిల్‌లో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. పర్యాటకులతో వెళ్తున్న టూరిస్టు బస్సు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 25 మంది దుర్మరణం పాలయ్యారు. బ్రెజిల్‌లోని ఈశాన్య రాష్ట్రమైన బహియాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. తీరప్రాంత పర్యటన నుంచి పర్యాటకులను తీసుకువస్తున్న మినీ టూరిస్టు బస్సు అదుపుతప్పి ట్రక్కును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మరో ఆరుగురు గాయపడ్డారని అధికారులు తెలిపారు. లోతట్టు బాహియాలోని నోవా ఫాతిమా – గవియావో నగరాల మధ్య ఫెడరల్ రహదానిపై రాత్రిపూట ఈ ప్రమాదం జరిగిందన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించినట్లు వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు జరుగుతోందని బహియా సివిల్ పోలీసులు చెప్పారు.





తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త




# విహారయాత్రలో విషాదం...

## ఇద్దరు మృతి....

రంపచోడవరం జనవరి 9 ప్రభాతవార్త.

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ పోలవరం  సమీపంలో ఉన్న సీతపల్లి వాగులో విహారయాత్రకు వచ్చిన నలుగురిలో ఇద్దరు ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందారు. మృతులు మహమ్మద్ జబ్బిర్ 18. సుభార్జిని 17 . వీరు రాజమండ్రి ఆర్ట్స్ కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. సెలవులు చివరి రోజు కావడంతో స్నేహితులతో కలిసి వచ్చినట్టు తోటి స్నేహితులు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కి రంపచోడవరం ఏరియా ఆసుపత్రి తరలించారు. సిఐ వాస వెంకటేశ్వర్రావు ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.





# కలక్టరేట్ ముట్టడి..

## అంగన్వాడి ఉద్యమానికి అండగా ఉంటాం..

## .వామపక్షాలు, జనసేన

అమలాపురం,జనవరి9,ప్రభాతవార్త.

గత 29 రోజులుగా రాష్ట్రవ్యాప్తం గా జరుగుతున్న ఉద్యమంపై యస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వ్యతిరేకిస్తూ కలక్టరేట్ ముందు వివిధ పక్షాల ఆధ్వర్యంలో ముట్టడి, ధర్నా జరిగింది. సిపిఎం, సిపిఐ, జనసేన,కాంగ్రెస్, సిఐటియు, ఏఐటియుసి టిఎన్టియుసి రైతు కౌలు రైతు వ్యవసాయ కార్మిక మహిళా సంఘాల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కారెం వెంకటేశ్వరరావు,కే సత్తిబాబు, డిఎంఆర్ శేఖర్,అయితా బత్తుల సుభాషిని,అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే కృష్ణవేణి,జి దుర్గాప్రసాద్ తదితరులు నాయకత్వం వహించారు.తక్షణం అంగన్వాడీల పై ఎస్మా ప్రయోగాన్ని వెనక్కి తీసుకోవాలని జీవో నెంబర్ 2 ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని జగన్ ప్రభుత్వం రాబోయే కాలంలో బంగాళాఖాతంలో కలిసిపోతుంద ని దుయ్యబట్టారు.రాబోయే ఎన్నికల్లో మన ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.ఒకపక్క అంగన్వాడీలు మరోపక్క మున్సిపల్ వర్కర్లు, సర్వ శిక్ష ఉద్యోగులు,కార్మికులు భూ హక్కుల చట్టానికి వ్యతిరేకంగా లాయర్లు సమ్మె చేస్తున్నా పట్టించుకున్న దాఖలాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమ్మెకు అఖిలపక్ష పార్టీలు, సంఘాలు అండగా నిలబడతాయని వారికి సందర్భంగా తెలిపారు.ఒక దశలో కలెక్టరేట్లో దూసుకు వెళ్లడానికి ప్రయత్నం చేశారు. గేట్లు తోసుకుంటూ నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోనాయకులు స్టాలిన్, టి నాగ వరలక్ష్మి, పీతల రామచంద్రం, ఇసుక పట్ల మంగాదేవి, బి ఎస్తేరు రాణి, మున్సిపల్ ప్రతిపక్ష నేత ఏడిద శ్రీను, కుడుపూడి శ్రీనివాస్, తదితరులు ఈ ధర్నాలో పాల్గొని తమ మద్దతుని తెలియజేశారు





# నిబంధనలకు విరుద్ధంగా సరుకు  తరలిస్తే చర్యలు

## ఎంవిఐ శ్రీనివాస్

శంఖవరం జనవరి 9 ప్రభాత వార్త

నిబంధనలకు విరుద్ధంగా సరుకు తరలిస్తే కేసులు నమోదు చేయడం జరుగుతుందని కత్తిపూడి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బొక్క శ్రీనివాస్ పేర్కొన్నారు మంగళవారం తనిఖీల్లో భాగంగా హైదరాబాద్ నుండి గొల్లప్రోలుకు భారీ ఎత్తు,వెనుక ప్రమాద భరితంగా పెంచి సరుకుతో హైవే పై వెళుతున్న వాహనం పై కేసు నమోదు చేసి సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగిందన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధంగాసరుకు రవాణా చేయడం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉందని కావున వాహన యజమానులు పరిమితి మేరకే సరుకును తరలించాలని తెలిపారు అదేవిధంగా వాహన యజమానులు సకాలంలోవాహనాలకు పన్నులు చెల్లించాలని వాహనాలు నడిపే వారికి విధిగా లైసెన్స్ కలిగి ఉండాలని మద్యం తాగి వాహనాలు నడపరాదని వాహన యజమానులు రవాణా శాఖ నియమాలను తప్పక పాటించాలని ఆయన కోరారు



# జగన్ పాలనతో ఆంధ్ర రాష్ట్రాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారు

## -గోరంట్ల

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో

జనవరి 9 (ప్రభాతవార్త):

ఒకరి వల్ల ఒక రాష్ట్రం ఒక తరం కోట్లాదిమంది ప్రజలు నష్టపోయిన సందర్భం దేశంలో ఎక్కడా లేదని ఆంధ్ర రాష్ట్రంలోనే ఉందని జగన్ ప్రజా వేదిక కూల్చివేతతో అధికారం చేపట్టి నేడు రాష్ట్రాన్ని అన్ని విధాల కూల్చి వేశాడని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గోరంట్ల మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని విధాల జగన్మోహన్ రెడ్డి నాశనం చేశాడని,ఆంధ్రప్రదేశ్ పచ్చని పంటలకు నిలయం అని అలాంటి రాష్ట్రంలో రైతన్నలు పంటలు పండించలేక పండించిన పంటను అమ్ముకోలేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, కౌలు రైతులు అయితే పంట నష్టపోయిన చిత్తు కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆంధ్ర రాష్ట్రంలో రోజుకి ముగ్గురు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని,జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేశారని గోరంట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్రంలో యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక వేరే రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని తెలుగుదేశం పార్టీ హయాంలో అనేక పరిశ్రమలు రాష్ట్రంలోకి తీసుకుని వస్తే జగన్ గంజాయిని తీసుకొచ్చారని గోరంట్ల ఎద్దేవా చేశారు.వైసిపి ప్రభుత్వం చేస్తున్న గుండా రాజకీయాలకు రాష్ట్రంలో పరిశ్రమలు రావడంలేదని ప్రతి సంవత్సరం జనవరి 1కి జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తానన్న జగన్ తను అధికారం చేపట్టాక ఎన్ని లక్షల ఉద్యోగాలు ఇచ్చారని గోరంట్ల ప్రశ్నించారు.

నేడు జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక అధిక ధరల పేరుతో ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశారని, నిత్యవసర వస్తువులు, కరెంటు బిల్లులు ఇతర వస్తువులపై అధిక ధరలు పేరుతో ప్రజలను అష్ట కష్టాలు పెడుతున్నారని, రాష్ట్రంలో ఉన్న ఖనిజ సంపదను,ఇసుక,మట్టి, మైనింగ్ మాఫియా ముఖ్యమంత్రి కనుసన్నల్లో జరుగుతుందని,వైసిపి ప్రభుత్వ నాయకులుకు రంగుల పై పేర్లపై ఉండే పిచ్చి రాష్ట్ర అభివృద్ధిపై ఉంటే బాగుండేదని జగన్ తన ఎమ్మెల్యేల పనితీరు బాగోలేదని దానివల్ల వారిని మార్పులు చేస్తున్నామని జగన్ చెప్పడం హాస్యాస్పదమని రాష్ట్రం లోని ప్రజలు ముఖ్యమంత్రినే మార్చాలి అనుకుంటున్నారని అది జగన్ కు తెలియడం లేదని గోరంట్ల అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యదర్శి ప్రత్తిపాటి రామారావు చౌదరి,జిల్లా కార్యదర్శి పిన్నింటి ఏక బాబు,తలారి మూర్తి, పిన్నింటి రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రాన్ని ఆందోళనాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత సిఎం జగన్ దే



7 లో

# గిరిజనులకు నూరు శాతం సంక్షేమ పథకాలు అమలు చేయాలి

## -రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

## -ప్రత్తిపాడు మండలం గిరిజన గ్రామాల్లో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో

జనవరి 9 (ప్రభాతవార్త):

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు గిరిజన గ్రామాల ప్రజలకు నూరు శాతం అందేలా అధికారులు ప్రత్యేక కృషి చేయాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా తొలిరోజు మంగళవారం ప్రత్తిపాడు మండలంలోని మెట్టచింత, గిరిజాపురం గిరిజన గ్రామాలను సందర్శించారు. ప్రతీ గిరిజన కుటుంబం దగ్గరకు ఆయన స్వయంగా వెళ్లి వాళ్ల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు.వారు గుర్తించిన ప్రధాన సమస్యలైనా కుల ధ్రువీకరణ, సధరం పత్రాల జారీలో అలసత్వం, గిరిజనులకు పక్కా ఇల్లు, సీసీ రోడ్లు, డ్రైనేజ్, త్రాగునీరు, కరెంటు వంటి సమస్యలు, ఆశ వర్కర్ యొక్క సమస్య, చెక్ డ్యాం లోపం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం, నిరుద్యోగం వంటి సమస్యలను గిరిజనులు కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ కు విన్నవించుకున్నారు.ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ గిరిజన గ్రామాల సమస్యలపై రెవెన్యూ, హౌసింగ్, విద్యుత్, విద్యా,



ఆరోగ్యం, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ, ఉపాధి హామీ ఇతర మండల స్థాయి అధికారులతో సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాలు ప్రకారం గిరిజనులకు అందవలసిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను నూరు శాతం అందేలా అధికారులు కృషి చేయాలన్నారు. అపరిష్కృత మైన సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను సక్రమంగా అమలు చేయాలేని సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈసందర్భంగా తెలిపారు. వడిత్యా శంకర్ నాయక్ ఎస్టీ కమిషన్ సభ్యులు మంగళవారం రాత్రి గిరిజాపురంలోనే బస చేసి, రెండో రోజు మిగిలిన గ్రామాల్లో పర్యటించనున్నారు.ఈ పర్యటనలో ఎస్టీ కమిషన్ సభ్యులు వెంట జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని ఏ. విజయశాంతి, ప్రత్తిపాడు డిప్యూటీ తహసీల్దార్ కే.పుణ్యవతి, ఎంపీడీవో కుమార్ బాబు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, గిరిజన ప్రజా సంఘ నాయకులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# 'భాష్యం'లో సంక్రాంతి సంబరాలు..

## సంప్రదాయ వస్త్రధారణతో ఉట్టిబడిన తెలుగుదనం..

**కొత్తపేట రూరల్ జనవరి 9, ప్రభాతవార్త..**



ప్రతిరోజూ ఏకరూపు దుస్తులలో కనిపించే ఆ విద్యార్థులంతా వివిధ రంగులతో కూడిన సంప్రదాయ దుస్తులు ధరించడంతో ఆ ప్రాంతమంతా వింత శోభ సంతరించుకుని, పండుగ వాతావరణం నెలకొంది. కొత్తపేట భాష్యం స్కూల్లో మంగళవారం జరిగిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, భోగి మంట, గొబ్బెమ్మలు, పిండివంటలు, భోగి పళ్ళు, పాటలు, కోలాట నృత్య ప్రదర్శనలతో పాటు ప్రభల తీర్థం సన్నివేశాలు అలరించాయి. హరిదాసులు బుడబుక్కల వేషదారులు,గంగరెద్దు కళాకారులు, కొమ్మ దాసుల వేషధారణలో విద్యార్థులు తెలుగువారి ఆచార వ్యవహారాలకు, సంప్రదాయాలకు అనుగుణంగా చూపరులకు కనివిందు చేశారు. సంప్రదాయబద్ధంగా రంగవల్లులు వేసారు.తొలుత భోగిమంటను వెలిగించి పిడకల దండలు వేశారు.మంట చుట్టూ విద్యార్థులు తిరుగుతూ పాటలు పాడారు.ప్రిన్సిపాల్ ఎమ్. లోకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చాంప్స్ ప్రిన్సిపాల్ రమాజ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఓఎన్జీసీ సౌజన్యంతో మహిళలకు కుట్టుమిషన్లు

**అల్లవరం, జనవరి 6 (ప్రభాతవార్త) :**

ఓఎన్జీసీ సౌజన్యంతో మహిళలకు కుట్టు మిషన్లు అమలాపురం ఎంపీ చింతా అనురాధ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఓఎన్జీసీ ది యంగ్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అల్లవరంలోని బసవ కళ్యాణ మండపంలో నిర్వహించిన కుట్టు మిషన్ల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం సందర్భంగా మిషన్లను మహిళలకు అందచేశారు. ఓఎన్జీసీ ఇడి అమిత్ నారాయణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న గోడిలంక, తుమ్మలపల్లి గ్రామాలకు చెందిన మహిళలకు కుట్టు మిషన్లు మరియు శిక్షణ పొందిన సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అనురాధ మాట్లాడుతూ, కుట్టు పని యొక్క ఆదరణ రోజు రోజుకి పెరుగుతోందని, దీన్ని వృత్తిగా ఎన్నుకున్న మహిళలకు అభినందనలు తెలియజేశారు. మహిళల స్వయం ఉపాధికి, సాధికారతకు కుట్టు మిషన్లు మెరుగైన సాధనాలని చెబుతూ, అందరూ బాగా రాణించి, మరి కొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఓఎన్జిసి అధికారులు, శిక్షణా కార్యక్రమం మండలాధ్యక్షుడు యిళ్ల శేషారావు, జెడ్పీటీసీ సభ్యురాలు కొనుకు గౌతమిమహేష్ లతోపాటు పలువురు అధికారులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలు సంఘాల నేతలు అరెస్టులు.

## ఉద్యమం ఆగదంటూ నినాదాలు

**,రాజవొమ్మంగి,, జనవరి 9, ప్రభాత వార్త**

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో అంగన్వాడీలు, ప్రజాసంఘాల నేతలను పోలీసులు అరెస్ట్ చేసి వ్యక్తిగత పూచీకత్తులపై విడుదల చేసారు. ప్రభుత్వం ఉక్కుపాదంతో కార్మికులను అణిచివేయాలని చూస్తే ఉద్యమం ఆగదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి రామరాజు, అంగన్వాడి యూనియన్ నాయకులు కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారిలు అన్నారు. 29వ రోజు సమ్మె కొనసాగింది. అంగన్వడీలు మంగళవారం రాజవొమ్మంగిలో భారీ ర్యాలీ నిర్వహించారు. అల్లూరి జంక్షన్ వద్ద మానవహారం,రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు,. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు అంగన్వాడీలను సిఐటియు, గిరిజన సంఘం డివైఎఫ్ఐ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు,దీంతో కార్మికులు పోలీస్ స్టేషన్ లోనే బైఠా యించారు. ,జైలు బరో కార్యక్రమం చేపట్టి, ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, తమ సమస్యలు పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని లేని పక్షంలో ఐక్య ఉద్యమాలు చేపడతామని తెలిపారు. అంగన్వాడీల సమ్మెకు టిడిపి మండల అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు మద్దతు తెలిపారు, ప్రభుత్వ వైఖరిని అయన దుయ్యబట్టారు.ఈ కె. సూరిబాబు, కె. జగన్నాధం పుట్టా రామరాజు, టి. శ్రీనివాస్, ,ఎల్ సత్యవతి, నూకరత్నం,కె లక్ష్మీ,చిన్నమ్ములు,రమణి, రమణ,రత్నం,రాజేశ్వరి,మంగ, రాధ, భవాని, అంగన్వాడీలు పాల్గొన్నారు.




# సర్పవరం లో 3.85 కోట్ల అభివృద్ధిపనుల ప్రారంభోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు

## : ఘన స్వాగతం పలికిన వైకాపా నేత పుల్ల చందు

**కాకినాడ రూరల్, జనవరి 9(ప్రభాతవార్త):**



రూరల్ మండలంలోని సర్పవరం గ్రామంలో వైసిపి నేత పుల్ల చందు నేతృత్వంలో 3.85 కోట్ల రూపాయలతో నిర్మించిన అభివృద్ధి పనులకు గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు చేతులు మీదుగా ప్రారంభోత్సవం చేశారు. సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, వైసిపి నేత పుల్ల చందు భారీ ఎత్తున బాణాసంచా కాల్చి గజమాలతో ఎమ్మెల్యే కన్నబాబుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పరిపాలనలో పెద్ద ఎత్తున సంక్షేమం, అభివృద్ధి ఒక ఉద్యమంలా కొనసాగుతోందని అన్నారు. గ్రామంలో వసంత నగర్‌లో జలజీవన్ మిషన్ నిధులు 138.18 లక్షలతో ఇంటింటికి తాగునీటి సరఫరా, బిసి పేటలో 138.18 లక్షలతో ఇంటింటికి కుళాయి ద్వారా తాగునీటి సరఫరా, సుమారు 20.80 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లీనిక్, ఎస్సీ పేటలో 40లక్షలతో అంబేద్కర్ భవనం ప్రారంభం, భవన్నారాయణ పురంలో 40లక్షల వ్యయంతో సచివాలయం%--%3, 57.30లక్షలతో ఇంటింటికి కుళాయి, భవన్నారాయణపురంలో 17.20లక్షలు ఇంటింటికి కుళాయి పైపులైను నిర్మాణంకు భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఎప్పటి నుంచో ఎస్సీ కాలనీ లో చిరకాల వాంఛగా ఉన్న అంబేద్కర్ భవనం ప్రారంభించడం చాల సంతోషంగా ఉందన్నారు. సర్పవరం గ్రామన్ని ప్రగతి పథంలో తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్న వైకాపా నేత పుల్ల చందును ఎమ్మెల్యే కన్నబాబు ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో ఇప్పటికే రోడ్లు, డ్రైన్లు నిర్మాణం, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇతర ప్రాంతాల నుంచి చాలా మంది సర్పవరం వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవడానికి ఇష్టపడుతున్నారన్నారు. ఇక్కడ తాగునీటికి, ప్రశాంతమైన వాతావరణానికి, ఆలవాలంగా ఉండటంతో ప్రతీవారు సర్పవరం వైపు చూస్తున్నారన్నారు. విజయవాడ నడిబొడ్డులో 404కోట్ల వ్యయంతో అతి భారీ అంబేద్కర్ విగ్రహాన్ని జగన్మోహనరెడ్డి నిర్మాణం పూర్తి చేసారని, ఈ నెలలో ఆ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతోందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గోపిశెట్టి బాబ్జీ, సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ,ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకరరావు, వార్డు సభ్యులు గంటసాల సతీష్, పుల్లనూకరత్నం స్వాములు, పుల్ల చక్రధర్, జోకా సత్తిబాబు, వాసంశెట్టి గోవిందు, గుత్తుల రవికుమార్, ఎంపీటీసీలు పుల్ల కోటేశ్వరరావు, సారా రాజేష్, గుత్తుల శ్రీనివాసరావు, బావనారాయణ స్వామి ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు , గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి, వీఆర్వో సాయి, పుల్ల శ్రీను, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ కె.వివి చౌదరి, డీఈ శ్రీదేవి, జెఈ బి.వి.మారుతీరావు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు చందు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆమరణ నిరాహారదీక్ష లో పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ)

## జగన్ అన్నా మా జాబ్ కాలెండర్ ఎక్కడ ?

**కొత్తపేట రూరల్ జనవరి 9 ప్రభాతవార్త**

విజయవాడలో జింఖాన మైదానంలో రాష్ట్ర బీజేపీ యువ మోర్చా అధ్యక్షుడు మిట్టా వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహారదీక్ష కార్యక్రమంలో కొత్తపేట కి చెందిన రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ(జేపీ) ప్రభుత్వ నికి వ్యతిరేకంగా ఆమరణ నిరాహారదీక్ష లో పాల్గోన్నారు . జగన్ అన్నా మా జాబ్ కాలండర్ ఎక్కడ? జగన్ 2019 లో ఎన్నికల ముందు పాదయాత్రలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 1 వ తేదీన జాబ్ కాలండర్ రిలీజ్ చేస్తాను అని మాట ఇచ్చి నిరుద్యోగులను మోసం చేశారు అని జేపీ అన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖ లలో 2.30 లక్షల జాబ్ లు ఖాళీగా ఉన్న కూడా వాటిని భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేసిందని ఆయన అన్నారు.




# తుని రా కదిలి రా బహిరంగ సభకు పదివేల మంది తరలింపు

## -రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త):**



జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10వ తేదీ బుధవారం తునిలో నిర్వహించ తలపెట్టిన రా కదలిరా బహిరంగ సభకు జగ్గంపేట నియోజకవర్గం నుండి బస్సులు, కార్లు, ఆటోలలో పదివేల మంది బయలుదేరి వెళ్లడం జరుగుతుందని జగ్గంపేట మండలం ఇర్రిపాక శివాలయం వద్ద రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ విలేకరులకు తెలిపారు.ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుకు ఆంధ్రుడా రా కదలిరా అనే నినాదంతో కాకినాడ జిల్లా తునిలో టిడిపి జనసేన జనచైతన్య యాత్రకు ఎన్నికల రణ క్షేత్రానికి నాంది పలికి ఆంధ్ర రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి ఈ సభ ద్వారా జగన్ ప్రభుత్వానికి ఆంధ్ర రాష్ట్రంలో చోటు లేకుండా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనీష్ నెహ్రూ, దాపర్తి సీతారామయ్య, అడబాల సత్తిబాబు, జ్యోతుల సత్యమూర్తి, మండపాక అప్పన్న దొర తదితరులు పాల్గొన్నారు.

# విక్షిత్ భారత్ లో భాగంగా ఉపన్యాస పోటీలు

**యానం జనవరి 9, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విక్షిత్ భారత్ లో భాగంగా 40 మంది విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. భారతదేశంఏ 2047 అనేది 2047కు స్వాతంత్ర్యం సాధించి 100 సంవత్సరాల నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం. ఈ సందర్భంగా ఈ పోటీ భారతదేశంలోని అభివృద్ధి చెందిన దేశంగా ఎలా తయారు చేయాలనే దానిపై మరియు వీక్షిత్ భారత్ఏ2047 యొక్క విజన్ సాకారం చేయడంపై సమాజంలోని అన్ని వర్గాల యువతతో వాళ్ళ ఆలోచనలను పంచుకోవడానికి వేదికలను లక్ష్యంగా పెట్టుకుంది. యువతకు ఉపన్యాస పోటీలు జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో నిర్ణయించబడ్డాయి. దీనిలో భాగంగా 40 మంది విద్యార్థులు పాల్గొనగా గొల్లపల్లి కుమార్ రాజా మొదటి స్థానం మాగాపు దీపిక రెండవ స్థానం నివేత అంగుస్వామి మూడవ స్థానంలో నిలిచారు. విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ స్థానం సాధించిన వారికి లక్ష రూపాయలు రెండవ స్థానం సాధించిన వారికి 50 వేల రూపాయలు మూడవ స్థానం సాధించిన వారికి 25 వేల రూపాయలు నగదు బహుమతిగా ఇస్తారని జిల్లా యువజన అధికారి తిర్రి గోపి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సుధాకర్ పాల్గొన్నారు.




# సాంప్రదాయబద్ధంగా సంక్రాంతి సంబరాలు

**శంఖవరం జనవరి 9 ప్రభాత వార్త**

మండలంలోని మండపం శ్రీ సత్య భారతి స్కూల్లో మంగళవారం సాంప్రదాయ బద్ధంగా సంక్రాంతి సంబరాలు కరస్పాండెంట్ కోలాచంద్ర రావు, పన్నీరు వీరబాబు, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు అంతరించిపోతున్న మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రస్తుత సమాజానికి నేటి విద్యార్థులకు తెలియచేయాలని ఉద్దేశంతో శ్రీ సత్యభారతిపాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల చేత ఏర్పాటు చేశారు హరిదాసు ,శ్రీకృష్ణుడు, ఎద్దుల బండి ,కోడిపుంజులు, రంగవల్లులు, భోగి మంట,చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి సంక్రాంతి విశిష్టత ఉట్టిపడేలా ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఏర్పాటు చేశారు చదువు రాకపోతే కుటుంబాలు ఏ విధంగా ఇబ్బందులు ఎదుర్కొంటారో ప్రజలకు తెలిసేలావిద్యార్థుల చేత నాటికనుమరియు డాన్సులు ప్రదర్శింపజేశారు ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల శ్రీ సత్య భారత్ స్కూల్ యాజమాన్యం మరియు టీచర్లను విద్యార్థుల తల్లిదండ్రులు ప్రజలు అభినందించారు ఈ కార్యక్రమంలో అల్లు బాబు,కోలా గణేష్ ,పి.లవ కుశలు, ఎమ్.జోసెఫ్, కే సుజాత,కె.అనూష, కే రమ్య,వి దివ్య,వి. నాగలక్ష్మి ,వెంకటలక్ష్మి గంగాభవాని, సీతా బాల,భవాణి,గంగదుర్గ,ఝాన్సీ,గంగలక్ష్మి, అధిక సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు




# రాష్ట్రాన్ని ఆందోళనాంధ్రప్రదేశ్ గా మార్చిన ఘనత సిఎం జగన్ దే

## -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో జనవరి 9 (ప్రభాతవార్త):**

రాష్ట్రాన్ని ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆయనకు పాలన సాగించి వారి సమస్యలు పరిష్కరించేందుకు ఖాళీ లేనందున తక్షణం పదవి నుంచి తప్పుకుని ఆ పార్టీలో సీనియర్ నాయకులు బొత్సా సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సిఎం పదవి అప్పగిస్తే మేలని రామకృష్ణ వ్యాఖ్యానించారు. రాష్ట్ర రైతు మహాసభల్లో పాల్గొనేందుకు మంగళవారం రాజమహేంద్రవరం వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ రివర్ బే ఆహ్వానం ఫంక్షన్ హాల్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒక వైపు అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మె చేస్తుంటే మరొకవైపు ఉద్యోగులు, కార్మికులు ఆందోళనలకు సిద్ధమవుతున్నారన్నారు. వారి సమస్యలపై చర్చించాల్సిన సిఎం జగన్మోహన్ రెడ్డి వైసిపి అధ్యక్షుడిగా ఎమ్మెల్యేలు, ఎంపీలను బదిలీచేసే పనిలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేసారు. ఆయన తక్షణం పదవి నుంచి తప్పుకుని సీనియర్ మంత్రులు బొత్స, పెద్దిరెడ్డిలో ఎవరికైనా పదవి అప్పగిస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం చేసారు.అలాగైనా కనీసం వారి సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. రుషికొండను బోడి గుండు చేసి సిఎం కార్యాలయం పేరుతో 451 కోట్లతో భవనాలు కడుతున్న జగన్‌కు అంగన్‌వాడీలకు వేతనాలు పెంచడానికి డబ్బులు లేవా అని ప్రశ్నించారు. అసల్కైన పెత్తందారు ఆయనేనని, ప్రభుత్వ సొమ్మును దుబారా చేస్తూ 11 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆందోళన వ్యక్తం చేసారు. ఆయనకు రాష్ట్రంలో పాలనకంటే మళ్లీ అధికారంలోకి రావడానికి పార్టీలో ఎమ్మెల్యేలను మార్చడంపైనే ఎక్కువగా దృష్టిసారిస్తున్నారని మండిపడ్డారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్న జగన్‌కు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదని,రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న ప్రధాని మోదీకి రాయాలయం ప్రారంభించే అర్హత లేదని విమర్శించారు. సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ,జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, స్థానిక నాయకులు కూండ్రపు రాంబాబు, వంగమూరి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408.
RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మహిళా సంఘాల ద్వారా సేంద్రీయ ఆహార పదార్థాల విక్రయాలు

**గోకవరం జనవరి 9 ప్రభాత వార్త**

గోకవరం మండలం వీర్లంకి పల్లి గ్రామంలో సేంద్రియ ఎరువులతో పండించిన అప్పల స్వామి తోటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం తో శిరీష మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ అభివృద్ధిలో డ్వాక్రా మహిళలను వినియోగించడం ద్వారా, సత్ఫలితాలను పొందగలిగామని ప్రముఖ సేంద్రీయ ఆహార ఎగుమతి చేసే లోలా కంపెనీ సీఈవో తలారి శిరీష అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 2000 ఎకరాల్లో మహిళలు, రైతుల సహకారంతో సేంద్రియ ఆహార ఉత్పత్తులను సాగు చేయగలిగామన్నారు. మంగళవారం గోకవరం మండలం, వీర్లంకపల్లిలో సేంద్రీయ మామిడి వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సేంద్రియ వ్యవసాయంలో నూతన విధానాలను, రైతులకు పరిచయం చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి లోలా కంపెనీ కృషి చేస్తుందన్నారు. రంపచోడవరం ఐటీడీఏ సహకారంతో ఇప్పటివరకు సుమారు 2000 కేజీల పసుపు, అటవీ తేనెలను విదేశాలకు ఎగుమతి చేయగలిగామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా సేంద్రియ ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల ఏర్పాటుకు అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారుఅనంతరం అనంతరం సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు క్యాలెండర్ ని ఆవిష్కరించారు . ఈ కార్యక్రమంలో రైతు అప్పలస్వామి. యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.



# సంక్రాంతి శెలవుల రోజుల్లో బడి తరగతులు నిర్వహిస్తే చర్యలు..

## ఎంఈఓ వెంకటేశ్వరరావు..

**అంబాజీపేట, జనవరి 9, ప్రభాతవార్త..**

సంక్రాంతి శెలవులను పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని మండల విద్యాశాఖాధికారి-1 కె.వెంకటేశ్వరరావు మంగళవారం హెచ్చరించారు. ఈ నెల 8 నుంచి 18 వరకు సంక్రాంతి సెలవులను ప్రభుత్వం ప్రకటించించాన్నరు. ఈ నెల 19 నుంచి పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయన్నారు.

# దుర్గంధ కొడుతున్న ఆర్టీసీ కాంప్లెక్స్

**గోకవరం జనవరి 9 ప్రభాత వార్త**



గోకవరంఆర్టీసీ డిపో మేనేజ్మెంట్ నిర్లక్ష్య ధోరణి స్పష్టమవుతుంది ఆర్టీసీ ప్రాంగణమంతా దుర్వాసన వెదజల్లుతుంది ఆర్టీసీ డిపో నుండి ఆర్టీసీ బస్సు బయటికి వచ్చే మార్గంలో మురికి నీరు రోడ్డు మీదకి చేరడంతో దుర్వాసన వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు దీనివల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దీనికి కారణం ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్న హోటల్ కారణంగా హోటల్ లో ఉన్న మురికి నీరు బయటకి విడుదల చేస్తున్నారు దీనివల్ల ప్రయాణికులు ప్రజలు కూడా ఎవరు నిలబడలేని పరిస్థితి నెలకొని ఉన్న సంబంధిత డిపో మేనేజర్ కానీ శానిటేషన్ కాంట్రాక్టర్ గాని పట్టించుకోక పోవడం పలు అనుమానాలకు తలస్తోందని రెండు నిమిషాలు ఇక్కడ నిలబడితే చాలు స్పృహ తప్పి పడిపోవడమే ఎంత దుర్భరమైన పరిస్థితి గత వారం పది రోజులుగా ఉన్నా డిపో మేనేజర్ పట్టించుకోవడం పట్ల ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే తగుచర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రయాణికులు అంటున్నారు

# రౌతులపూడిలో భవాని కన్వెన్షన్ హాల్ ప్రారంభం

**రౌతులపూడి,జనవరి 9( ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన రౌతులపూడిలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పైల సాంబశివరావు నిర్మించిన భవాని కన్వెన్షన్ హాల్ను శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, మాజీ మంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, నిమ్మకాయల చినరాజప్ప తదితరులు హాజరై ప్రారంభించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు కన్వెన్షన్ హాల్ సౌకర్యం అందుబాటులోకి తీసుకురావడం ఎంతో శుభ పరిణామమని వారన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జ్యోతులనవీన్ కుమార్, నియోజవర్గం ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా, ఏలేశ్వరం, రౌతులపూడి ఎంపీపీలు గొల్లపల్లి బుజ్జి, గంటి మల్ల రాజ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఇటం శెట్టి సూర్య భాస్కర్ రావు, వేణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ-పంట నమోదు చేయించుకోవాలి..

## మండల వ్యవసాయాధికారి విజయకుమార్..

**అంబాజీపేట, జనవరి 9, ప్రభాతవార్త..**

రబీ పంటకు సంబంధించి ప్రతీ రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి సీహెచ్.డి.విజయకుమార్ మంగళవారం తెలిపారు. మండలంలో ఇప్పటి వరకూ 30 ఎకరాల్లో ఈ పంట నమోదు జరిగిందన్నారు. మిగిలిన రైతులు త్వరితగతిన నమోదు చేయించుకోవాలన్నారు. మండలంలో 3016 ఎకరాల్లో వరి సాగు చేపట్టారన్నారు. ఇప్పటి వరకు 50 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పూర్తయ్యాయన్నారు. 15 నుంచి 20 రోజులు ఉన్న నారుతో వరి నాట్లు వేయడం వల్ల వరి దుబ్బు బాగా చేసి అధిక దిగుబడులు ఇస్తుందన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి నాట్లు వేసుకోవాలని సూచించారు.

# విద్యాలయాల్లో సంక్రాంతి సంబరాలు...

**ప్రత్తిపాడు జనవరి 9 ప్రభాతవార్త**



మండలంలో గల స్థానిక మినర్వ విద్యాల ప్రాంగణము నందు వొమ్మంగి గ్రామంలో గల శ్రీ భారతి విద్యా సంస్థల యందు సంక్రాంతి వేడుకలను చిన్నారులచే వైభవంగా నిర్వహించారు. విద్యాలయ ప్రాంగణములను ముగ్గులతో అలరించి, భోగిమంటలు వేశారు. విద్యార్థులు హరిదాసు వేషధారణతో అలరించి, సంక్రాంతి పాటలు పాడుకుంటూ సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. క్రమంలో కార్యక్రమంలో చిన్నారులచే కోలాట ప్రదర్శన సాంస్కృతి ప్రదర్శనలు నిర్వహించారు కాలేజీ విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. కార్యక్రమంలో మినార్వ విద్యాసంస్థల పౌండర్ డివిఎస్ రాజు చైర్మన్ మురళీకృష్ణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చౌదరి, మట్టపర్తి లక్ష్మణ్ కుమార్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వొమ్మంగి శ్రీ భారతి లో సంక్రాంతి సంబరాలు-: వొమ్మంగి శ్రీ భారతి విద్యానికేతన్ మరియు ఎస్ ఎస్ ఎన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు.. కళాశాల కరస్పాండెంట్ సుంకర గంగాధర రామారావు, శ్రీ భారతి విద్యానికేతన్ కరస్పాండెంట్ సుంకర వీరబాబు, ప్రిన్సిపాల్ రామిశెట్టి బుల్లి రమణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భోగి మంటలు సాంప్రదాయ క్రీడలసే విద్యార్థులకు పోటీ నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. చిన్నారులకు పండగల యొక్క ఆవశ్యకతను వివరించి పండగ సాంప్రదాయాలను తెలిసేలా ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగిందని కరస్పాండెంట్ సుంకర వీరబాబు తెలియజేశారు.

# ఆదిత్యలో విద్యార్థులకు మానవ వనరులపై అవగాహన

**గండేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్ నందు బిజినెస్ స్కూల్ విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ ఎం.నాగి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మానవ వనరుల విభాగంపై ఎం.నాగిరెడ్డి తన విశేష అనుభవం తో కూడిన ప్రసంగం ఎంతో విజ్ఞానదాయకంగా సాగింది. వివిధ పరిశ్రమల్లో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి అనుసరిస్తున్న విధానాలు గురించి విద్యార్థులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని సూచించారు. అనంతరం ఆదిత్య యాజమాన్యం తరపున ఎం.నాగి రెడ్డి నిదుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్. డా. సంజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఎ.విజయ భార్గవి,మేనేజ్మెంట్ విభాగాధిపతి ఎం.గోవర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆదిత్య మెంఫిస్ యూనివర్సిటీ తో ఒప్పందం

**గండేపల్లి జనవరి 9 ప్రభాతవార్త**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల యూ.ఎస్.ఏ కు చెందిన మెంఫిస్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ ఒప్పందం 5 సంవత్సరాల పాటు కొనసాగుతుందని తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా ఉభయ విద్యా సంస్థలకు చెందిన అధ్యాపకులు,విద్యార్థులు బదిలీ చేసుకునే వెసులుబాటు ఉంటుందని ఆదిత్య ఉపాధ్యాయులు మెంఫిస్ యూనివర్సిటీ లో పోస్ట్ డాక్టరేట్ చేసే అవకాశం ఉందని. ఇరు సంస్థలు సంయుక్తంగా పరిశోధనలు చేసేందుకు,పరిశోధనా పత్రాలు ప్రచురించేందుకు,అవకాశం ఉంటుందని తెలిపారు. ఆదిత్య విద్యార్థులు,ఎం.ఎస్.,పి.హెచ్.డి వంటి ఉన్నత చదువులకు అడ్మిషన్ లు పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. మెంఫిస్ యూనివర్సిటీ కంప్యూటర్ సైన్స్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సజ్జన్ శివ, ఆదిత్య సంస్థల డైరెక్టర్ డా.ఎం.శ్రీనివాసరెడ్డి ఈ ఒప్పంద పత్రాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా డా. సజ్జన్ శివ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీన్ ఆర్. డి డా. కె.వి.ఎస్ రామచంద్ర మూర్తి,వివిధ విభాగాల అధిపతులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.



# అంగన్వాడీ సమ్మెకు జనసేన మద్దతు.

**సీతానగరం జనవరి 9 ప్రభాతవార్త.**

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జనసేన నాసేన నావంతు జిల్లా కొర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మీ అన్నారు. మండలంలో తాసీల్దార్ కార్యాలయం వద్ద 29వ రోజు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, కనీస వేతనం అందిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగస్వాములు చేయాలని అన్నారు. వీరిపట్ల ప్రభుత్వ నిరంకుశంగా ప్రవర్తిస్తూ, ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత ఒక మాట మాట్లాడి వీరి జీవితాలతో ఆడుకోవడం సరికాదని అన్నారు. మండల అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం దిగి వచ్చి తమ డిమాండ్లను అమలు చేసే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సుపరిపాలనకు నాంది ప్రజా సంకల్ప పాదయాత్ర

## మాజీ మంత్రి తోట నరసింహం

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త)**

జగనన్న సుపరిపాలనకు నాంది ప్రజా సంకల్ప పాదయాత్ర అని జగ్గంపేట నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ ఇన్చార్జి,మాజీమంత్రి తోట నరసింహం అన్నారు. జగ్గంపేట నియోజకవర్గ కేంద్రంలో పార్టీ సీనియర్ నేత ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వర్గీయ రాజశేఖరరెడ్డి విగ్రహానికి యువనేత తోట రాంజీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి సంబరాలు జరిపారు. ఈ సందర్భముగా రఘురామ్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు పరుస్తున్న నవరత్నాలు జగనన్న పాదయాత్రలో ప్రజల కష్టాలు తెలుసుకోవడం ద్వారా ఉద్భవించినవన్నారు. నరసింహం మాట్లాడుతూ పేదల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని 2024 లో మరొకసారి జగన్మోహన్ రెడ్డి కి మద్దతు ఇచ్చి జగ్గంపేటలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు. జగ్గంపేటను అన్ని రకాలుగా అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానన్నారు. కార్యక్రమంలో సీనియర్ నేత అత్తులూరు సాయిబాబు, ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, పెద్దాడ రాజబాబు,కీలపర్తి వీరబాబు, రామకుర్తి జగాలు,కాపవరపు రమణ, భూమాడ గణపతి, సప్పా రఘునాధ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల సమస్యలు పట్టవా.

## బీసీ నాయకులు బర్ల.

**సీతానగరం జనవరి 9 ప్రబాతవార్త.**

అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలుపుతున్నట్లు బీసీ నాయకులు బర్ల బాబూరావు అన్నారు. తాసీల్దార్ కార్యాలయం వద్ద 29వ రోజు దీక్ష చేస్తున్న అంగన్వాడీల శిబిరం వద్దకు వెళ్ళి మద్దతు తెలిపారు. బర్ల మాట్లాడుతూ అంగన్వాడీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. స్థానిక శాసనసభ్యులు ఇప్పటివరకూ వారికి వున్న సమస్యలను తెలుసుకోవడం కానీ పరిష్కారానికి కృషి చేస్తానని కానీ తెలపలేదని అన్నారు. ఎన్నికలముందు ప్రతీ సమస్య పోరాడిన మీరు ఈ సమస్యపై స్పందించడం లేదని అన్నారు. చట్టాలను తీసుకొచ్చి ఉద్యమాలను అణచివేయాలని అనుకోవడం దారుణమని తక్షణమే డిమాండ్లను పరిష్కరించాలని బర్ల బాబూరావు అన్నారు.



# ఎమ్మార్పీఎస్ నాయకునికి మాతృ వియోగం.

**మామిడికుదురు.జనవరి09 ప్రభాతవార్త.**



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం ఈదరాడ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ముసూడి నరసింహస్వామి తల్లి ఆదిలక్ష్మి మంగళవారం స్వర్గస్తులయ్యారు. ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి నూటికుర్తి సత్యనారాయణ,ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్లి శ్రీనివాస్ తదితరులు నరసింహస్వామి ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు.

# సంక్షేమం,అభివృద్ధి టిడిపితోనే సాధ్యం..

## క్లస్టర్ ఇన్చార్జి దాసరి..

**అంబాజీపేట,జనవరి 9, ప్రభాతవార్త..**

రాష్ట్రంలో అన్ని వర్గాలలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో పయణింపజేసేది తెలుగుదేశం పార్టీయేనని క్లస్టర్ ఇంచార్జి దాసరి వీర వెంకట సత్యనారాయణ అన్నారు. మండలంలోని పుల్లేటికుర్రు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బినీడి రాంబాబు ఆధ్వర్యంలో వ్యాఘ్రేశ్వరం బూత్ నెంబర్147లో మంగళవారం నిర్వహించిన బాబు షూరిటీ...భవిష్యత్ గ్యారెంటీ.. కార్యక్రమంలో డివి పాల్గొన్నారు. బూత్ ఇన్చార్జి కొండ్రెడ్డి శ్రీనివాస్, యూనిట్ ఇన్చార్జి దాసరి శ్రీనివాస్ ల సహకారంతో ఇంటింటికీ తిరిగి భవిష్యత్ గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాసరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలు (సూపర్ సిక్స్) తో అధికార పార్టీ వైసీపీలో అలజడి మొదలైందని, వైసీపీకి పరాజయం కళ్ళ ముందు కదలాడుతుందన్నారు. బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న వైసీపీ ప్రభుత్వం పెరిగిన ధరల గురించి పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, మరోసారి వైసీపీ ప్రభుత్వం ఏర్పడితే యువత, కార్మికుకు లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోతుందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మందపాటి కిరణ్ కుమార్, బొలిశెట్టి నాగేశ్వరరావు, సూరిబాబు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



# దివాకర్ దంపతులకు సన్మానం

**అమలాపురం,జనవరి9,ప్రభాతవార్త.**



రాజమండ్రి గైట్ కళాశాలలో అంతర్జాతీయ తెలుగు మహా సభలలో పాల్గొనేందుకు వచ్చిన, ఆంధ్ర రెవిన్యూ జేఏసీ రాష్ట్ర చైర్మన్,కోనసీమ జేఏసీ చైర్మన్ వాసా దివాకర్ ,గీత దంపతులను ఘనంగా సన్మానించారు.వైఎస్ ఆర్ సి పి మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి,అమలాపురం డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలు,గీత ఫౌండేషన్ చైర్ పర్సన్ గీతలను శాలువా కప్పి ,పూలమాలలు వేసి మెమెంటోను బహూకరించి సత్కరించారు.కిమ్స్ చైర్మన్ చైతన్య రాజు మాట్లాడుతూ వివిధ వర్గాలకు దివాకర్ దంపతులు అందిస్తోన్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

# క్రిస్టియన్ అయినా కోటిమట్టి శివలింగాల తయారీలో..

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి వున్న భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద నిర్వహించ తలపెట్టిన మహా కుంభాభిషేకం కోసం కోటి మట్టి శివలింగాల తయారీ జరుగుతున్న విషయం విధితమే. క్రిస్టియన్ అయినా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అంగన్వాడి విభాగం ఉపాధ్యక్షురాలు పోలినాటి ధర్మానందకుమారి మతసామరస్యాన్ని చాటుతూ కోటిమట్టి శివలింగాల తయారీలో పాల్గొని తయారు చేసిన లింగాలను నెహ్రూ సతీమణి జ్యోతుల మణికి అందించారు.ఈ కార్యక్రమాన్ని జ్యోతుల నెహ్రూ పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అడబాల సత్తిబాబు, జె కొత్తూరు టిడిపి మహిళా అధ్యక్షురాలు తిప్పన సత్యవతి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**రావులపాలెం (ఆలమూరు)జనవరి 9, ప్రభాతవార్త**

ఆలమూరు మండలం పెద్దపల్ల వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఆలమూరు ఎస్సై ఎల్ శ్రీను నాయక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ప్రకారం రావులపాలెం మండలం ఊబలంక గ్రామానికి చెందిన ఈతకోట శ్రీనివాసరావు (45) ఎలక్ట్రికల్ స్కూటీ పై వెదురుమూడి వైపు నుండి కొత్తూరు సెంటర్ వైపు వెళ్ళుచుండగా మార్గమద్యంలో పెదపల్ల కోళ్ళ ఫారం సమీపంలో వెనుక నుండి లారీ వేగంగా వచ్చి వచ్చి ఢీకొనడంతో ఈతకోట శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. దీనిపై ఆలమూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రి తరలించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ను సద్వినియోగం చేసుకోవాలి

**యు.కొత్తపల్లి, జనవరి 9ప్రభాతవార్త :**

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఇమ్యూనిటీ అధికారి రత్నకుమార్ అన్నారు. మండలంలోని మూలపేటలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమాన్ని నాగులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఇద్దరు వైద్యులు, స్త్రీల ప్రసూతి, చిన్నపిల్లల, కంటి వైద్య నిపుణులు పాల్గొంటున్నారన్నారు. వీరితో పాటు వైద్య పరీక్షలు కూడా అందుబాటులో ఉంటున్నాయని, రోగులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 100% టీకా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కృష్ణారావు, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రకృతి వ్యవసాయం అధిక లాభాలు

## -రీజినల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అరుణ

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త):**

జగ్గంపేట ఎడిఏ డివిజన్ పరిధిలో ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి 2024 –25 సంవత్సరంకు రసాయన వ్యవసాయం చేస్తున్న రైతులను ఏవిద%శీ%గా ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకురావడంపై శిక్షణ ఇవ్వడం జరిగి%శీ%ది. ఆర్ వై స్ స్ నుండి వచ్చిన రీజనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అరుణ ఇప్పటివరకు గ్రామాల్లో గ్రామ సంఘం పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు. వారిని పూర్తిగా ప్రకృతి వ్యవసాయం నడిపించే విధంగా సిబ్బంది ప్రణాళికలు తయారు చేసుకోవాలని ప్రగతి చూపించాలని తెలియజేశారు. రైతులకు ఉన్న అపోహలను తొలగించి, అదే గ్రామంలో ఉన్న మోడల్ రైతులను ఉపయోగించి ప్రక్క రైతులకు ఆ విజయ%శీ% సాధించిన కథలు వినిపించి రైతులను పూర్తి ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించేటట్లు సిబ్బంది పనిచేయునట్లు చూడాలని తెలియజేశారు. వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్తి ప్రజల భాగస్వామ్యంతో నడుస్తున్న ఈ ప్రకృతి వ్యసాయం రైతుల నుండి రైతులకు ప్రకృతి వ్యవసాయ విజ్ఞానం అందేటట్లు ప్రతి ప్రకృతి వ్యవసాయ కార్యకర్త కృషి చేయాలని ప్రకృతి వ్యసాయం, గ్రామం లో రైతులు అందరూ చెయ్యాలి అంటే ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయి అనే అంశం పై గ్రామాల్లో చర్చించాలి అని సూచించారు. జిల్లా ప్రాజెక్ట్ అధికారి అయిన ఎలియాజార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న 157 గ్రామ పంచాయతీల్లో మార్చి 2025 నాటికి రసాయన వ్యసాయం చేసే రైతులు ఉండకూడదని పొదుపు సంఘాలైన గ్రామసంఘం, మండల సంఘ సమావేశాల్లో ఈ ప్రకృతి వ్యసాయం పై చర్చ జరిగేటట్లు చూడాలని సిబ్బంది కి చూచించారు..ఈ సమావేశానికి జిల్లా కో ఆర్డినేటర్ వై. యం గణేష్, ఎన్ పే ఏ లు హేమలత, దేవి,ఎ న్ ఎ ఫ్ ఏ దేవి, అప్పలనాయిడు, పడాల.రాజేష్, ప్రత్తిపాడు, గండేపల్లి, ఏలేశ్వరం, జగ్గంపేట మండలాల సిబ్బంది పాల్గొన్నారు.




# జూదం వద్దు.. గ్రామీణ క్రీడలే ముద్దు..

## - సిఐ లక్ష్మణరావు

**గండేపల్లి జనవరి 9 ( ప్రభాతవార్త):**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జూదం జోలికి వెళ్ల వద్దని గ్రామీణ క్రీడలే ముద్దు అని జగ్గంపేట సిఐ లక్ష్మణరావు గండేపల్లి ఎస్ఐ రామకృష్ణ లు సూచించారు.గండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలలో కోడిపందాలు పేకాట వంటి జూదములు ఆడుటకు అణువుగా ఉన్న ప్రదేశములను సందర్శించి, అచ్చట గ్రామ పెద్దలను పిలిచి సాంప్రదాయ క్రీడలు అయిన ముగ్గుల పోటీలు, వాలీబాల్ పోటీలు, కబాడీ పోటీలు వంటివి మాత్రమే ప్రోత్సహించాలని, ఎటువంటి కోడిపందెములు, పేకాటలు, గుండాటలు వంటి జూదములకు అనుమతులు లేవని, అందులకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన ఎడల వారిపై పోలీసు వారు చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు.ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.





# మా జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుంది

## - హక్కులు అందని ద్రాక్ష పండ్లులా ఉన్నాయంటూ వినూత్న నిరసనలు

**పిఠాపురం, జనవరి 9, ప్రభాతవార్త :**

కొన్ని రోజులుగా కార్మికులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలియజేస్తున్న జగన్ హృదయం కరగడం లేదని, ముఖ్యమంత్రి హోదాలో ఉండి తమ న్యాయమైన డిమాండ్లు తీర్చకపోవడం చాలా బాధాకరమని పిఠాపురం మున్సిపల్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట డిమాండ్ల సాధనకై నిరసన చేస్తున్న కార్మికులకు మద్దతుగా ఏడో రోజు సమ్మెలో ఏఐటీయూసీ నాయకులు రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. సుత్తితో ఒక దెబ్బకొడితే బండరాయి అయినా ముక్కలవుతుందని,ఏడు రోజుగా కార్మికులు ఆవేదనను జగన్ మనసు కరిగించలేకపోయిందన్నారు . పట్టణ, గ్రామంలో పేరుకుపోయిన చెత్తను లక్షలు జీతాలు తీసుకునే ఎమ్మెల్యేలు ఎం ,పి లు తీస్తారనీ ప్రశ్నించారు. ఇప్పటి కైనా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనసు మార్చుకునీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చే మనసున్న మహారాజుగా వ్యవహరించిలని కోరుతున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ఈరోజు కార్మికుల డిమాండ్లు అందని ద్రాక్షలా ఉన్నయని ద్రాక్షాలతో వినూత్నంగా నిరసనలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ముత్యాల అప్పారావు. చెక్కా అప్పల లంకా ప్రసాద్ పొట్లూరు నరేష్ ఏడిది మారతా రాయవరపు పద్మ తదితరులు పాల్గొన్నారు




# క్రైస్తవుల ప్రార్ధనలే దేశానికి క్షేమకరం

## -మాజీ మంత్రి తోట నరసింహం

**జగ్గంపేట/గండేపల్లి జనవరి 9 (ప్రభాతవార్త):**

క్రైస్తవులు చేసే ప్రార్ధనలు దేశానికే క్షేమకరం శాంతి నెలకొల్పేవని మాజీ మంత్రి, జగ్గంపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం పేర్కొన్నారు. జగ్గంపేట నియోజకవర్గం స్థాయిలో ఏర్పాటుచేసిన పాస్టర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిధుల పాల్గొన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా రెండవసారి అధికారం చేపట్టాలంటే క్రైస్తవులు అందరూ ప్రార్ధనలు చేకూర్చాలని పేర్కొన్నారని అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి క్రైస్తవులకు ఎంతో సేవలందిస్తున్నారని ఆయన తెలిపారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని విధంగా ఈ ప్రభుత్వం గొప్ప కార్యం చేస్తుందని పాస్టర్లకు ఐదు వేల రూపాయలు గౌరవేతనం ఇవ్వడం అభినందించవలసిందని అని ఆయన అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకుంటే రాష్ట్ర ప్రజలే కాదు అన్ని మతాలవారు సుభిక్షంగా ఉంటారని ఆయన వెల్లడించారు. అనంతరం యునైటెడ్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ జాన్ వెస్లీ తోట నరసింహాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బిందు మాధవి రఘురాం ,తోట రాంజి ,ఉభయగోదావరి జిల్లాల ఎస్సీ సెల్ జోనల్ ఇంచార్జ్ గుల్లా ఏడుకొండలు ,సంస్కృతి విభాగ జిల్లా అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, నియోజవర్గ పాస్టర్లు పాల్గొన్నారు.



# ఏసీబీ వలలో రావులపాలెం ఎస్సై, కంప్యూటర్ ఆపరేటర్.

## - లంచం తీసుకుంటూ ఉండగా పట్టుబడిన వైనం

**రావులపాలెం, జనవరి 09 (ప్రభాతవార్త) :**



కోనసీమ ముఖద్వారం రావులపాలెం పోలీస్ స్టేషన్ పై మంగళవారం రాత్రి ఏసీబీ అధికారుల దాడి చేసారు. ఒక కేసులో బాధితుని వద్ద నుంచి రూ.25 వేలు లంచం తీసుకుంతుండగా ఎస్సై ఎం.వెంకటరమణ, కంప్యూటర్ ఆపరేటర్ సత్యప్రసాద్ లను అవినీతి నిరోధక శాఖ అధికారులు వల పన్ని పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే విజయనగరంకు చెందిన రఘుపాత్రుని బాలాజీ రావులపాలెం మండలం ఊబలంక ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. రావులపాలెంలో నివాసం ఉంటున్న ఆయన గత నెల 26వ తేదీన ఇంటి నుంచి బయటకు వస్తుండగా ఇంటి ముందు కిందికి వేలాడుతున్న జియా ఫైబర్ నెట్ కేబుల్ వైరు తలకు తగిలి కిందపడడంతో మృతి చెందారు. ఈ కేసులో జియా ఫైబర్ నెట్ డిస్ట్రిబ్యూటర్ గా ఉన్న తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం, పొలమూరు గ్రామానికి చెందిన సత్తి విజయ రామకృష్ణారెడ్డికి ఎఫ్.ఐ.ఆర్ లో తక్కువ శిక్ష పడే విధంగా సెక్షన్ 304 ఏ వేసి స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి గాను పోలీసులు రూ.లక్ష లంచంగా డిమాండ్ చేసారు. దీంతో ఆయన ఏసిబి కాల్ సెంటర్ (14400) కు ఫిర్యాదు చేయడంతో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం ఒక పథకం ప్రకారం రసాయనాలు పూసిన రూ.25 వేలు నగదు ఇచ్చి బాధితుడిని పోలీసుల వద్దకు పంపించారు. ఎస్సై ఎం. వెంకటరమణ, కంప్యూటర్ ఆపరేటర్ సత్య ప్రసాద్ లు బాధితుని వద్ద నుంచి లంచం తీసుకుంటుండగా రాజమండ్రి రేంజ్ అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిందిత అధికార్లను అవినీతి నిరోధక శాఖ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరుస్తామని ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఏసిబి అడిషనల్ ఎస్పీ కె.శ్రావణి పర్యవేక్షణలో ఏసిబి డిఎస్పీ పి.రామచంద్రరావు, ఎస్సైలు డి.వాసుకృష్ణ, బి. శ్రీనివాసరావు, వై. సతీష్ తదితర సిబ్బంది ఈ దాడులు నిర్వహించారు. అవినీతి అధికారులపై ప్రజల ఫిర్యాదు కోసం 14400 అవినీతి నిరోధక శాఖ ప్రజల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన 14400 నెంబరును ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా అధికారులు వేధింపులకు పాల్పడితే ప్రజలు ఈ నెంబర్ ద్వారా అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించవచ్చని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత సిఎం జగన్‌దే

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జనవరి 9, (ప్రభాతవార్త):** రాష్ట్రాన్ని ఆందోళనాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్మోహనరెడ్డికే దక్కుతుందని ఆయనకు పాలన సాగించి వారి సమస్యలు పరిష్కరించేందుకు ఖాళీ లేనందున తక్షణం పదవి నుంచి పాలన తప్పుకుని ఆ పార్టీలో సీనియర్ నాయకులు బొత్సా సత్యనారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సిఎం పదవి అప్పగిస్తే మేలని రామకృష్ణ వ్యాఖ్యానించారు. రాష్ట్ర రైతు మహాసభల్లో పాల్గొనేందుకు మంగళవారం రాజమహేంద్రవరం వచ్చిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ రివర్‌బే ఆహ్వానం ఫంక్షన్ హాల్లో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఒక వైపు అంగన్వాడీలు, మున్సిపల్ కార్మికులు, ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మె చేసుంటే మరొకవైపు ఉద్యోగులు, కార్మికులు ఆందోళనలకు సిద్ధమవుతున్నారన్నారు. వారి సమస్యలపై చర్చించాల్సిన సిఎం జగన్మోహనరెడ్డి వైసిపి అధ్యక్షుడిగా ఎమ్మెల్యేలు, ఎంపిలను బదిలీ చేసే పనిలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆయన తక్షణం పదవి నుంచి తప్పుకుని సీనియర్ మంత్రులు బొత్స, పెద్దిరెడ్డిలో ఎవరికైనా పదవి అప్పగిస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగైనా కనీసం వారి సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు మార్గం సుగమం అవుతుందన్నారు. రుషికొండను బోడి గుండు చేసి సీఎం కార్యాలయం పేరుతో 451 కోట్లతో భవనాలు కడుతున్న జగన్‌కు అంగన్వాడీలకు వేతనాలు పెంచడానికి డబ్బులు లేవా అని ప్రశ్నించారు. అసలైన పెత్తందారు ఆయనేనని, ప్రభుత్వ సొమ్మును దుబారా చేస్తూ 11 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీయించారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు రాష్ట్రంలో పాలన కంటే మళ్లీ అధికారంలోకి రావడానికి పార్టీలో ఎమ్మెల్యేలను మార్చడం పైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారని మండిపడ్డారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు మాట్లాడుతూ అంబేడ్కర్ రాజ్యాంగాన్ని తూట్లు పొడుస్తున్న జగన్‌కు ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించే అర్హత లేదని, రాముడి పేరుతో రాజకీయం చేస్తున్న ప్రధాని మోడీకి రామాలయం ప్రారంభించే అర్హత లేదని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, జిల్లా కార్యదర్శి తాటిపాక మధు, స్థానిక నాయకులు కూండ్రపు రాంబాబు, వంగమూరి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా 10కోట్లకు పైగా ఉజ్వల్ గ్యాస్‌కనెక్షన్‌లు మంజూరు : కేంద్రమంత్రి శ్రీపాదయశోద నాయక్



ఆయుష్మాన్ భారత్ కార్డును అందచేస్తున్న కేంద్రమంత్రి నాయక్

విజయవాడ(గన్నవరం), జనవరి 9, ప్రభాతవార్త : మహిళల అభ్యున్నతికి కేంద్రప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగా మహిళలకు పొగపొయ్యిల నుండి విముక్తి కల్పించేందుకు దేశవ్యాప్తంగా 10కోట్లకు పైగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు మంజూరు చేసినట్లు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాలు పర్యాటక శాఖామంత్రి శ్రీపాదయశోదనాయక్ పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని గుడ్లవల్లేరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రాంగణంలో వికసిత భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ మహిళల గౌరవానికి రక్షణ కల్పించేందుకు కేంద్రప్రభుత్వ నిధులతో దేశవ్యాప్తంగా 12కోట్ల మరుగుదొడ్లు నిర్మించినట్లు చెప్పారు. ప్రధానమంత్రి మహిళా వందనం పథకం కింద ప్రసూతి సెలవులు 26వారాలకు పెంచామని చెప్పారు. విద్యకు ప్రాధాన్యతనిస్తూ కొత్తగా 19విశ్వవిద్యాలయాలు, 7త్రిపుల్ ఐటిలు నిర్మాణం మొదలైందన్నారు. ప్రస్తుతం మన దేశం ఆర్ధిక అభివృద్దిలో 5వస్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రధాని మోడీ కృషిచేస్తున్నట్లు వివరించారు. సంక్షేమపథకాలు పేదప్రజలకు అందించేందుకు సంకల్పయాత్రను చేపట్టినట్లు ఆయన తెలిపారు. జలజీవన్‌మిషన్ అమలులో నూరుశాతం ఫలితాలు సాధించి, ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేసిన గుడ్లవల్లేరు సర్పంచ్ వర్ణాల లక్ష్మణరావు, యోగశిక్షకులు సుధారాణి, రోప్‌స్కిప్పింగ్‌లో ప్రతిభ చూపిన ఉమామహేశ్వరులను మంత్రి ఈసందర్భంగా సత్కరించారు. ఈసందర్భంగా ఉజ్వల్ గ్యాస్‌కనెక్షన్‌లు, ఆయుష్మాన్‌భారత్ కార్డులను మంత్రి చేతులమీదుగా లబ్దిదారులకు పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో సంకల్పయాత్ర జిల్లాప్రభారి ఐఏఎస్ అధికారి యం.రామచంద్రుడు, గుడివాడ ఆర్డీఓ పద్మావతి, డియంహెచ్ఓ డాక్టర్ గీతాబాయ్, ఆరోగ్యశ్రీ జిల్లాకోఆర్డినేటర్ డాక్టర్ సతీష్, జిల్లావ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# ఈ సైకోను సాగనంపే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

## - ముద్దులు పెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను పిడిగుద్దులు గుద్దుతున్నాడు

## - ఆళ్లగడ్డలో సభలో చంద్రబాబు



**నంద్యాల, జనవరి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** అభివృద్ధి చేత కానీ ముఖ్యమంత్రిని సాగనంపే రోజులు దగ్గరలో ఉన్నాయని ఈసభలో జనాల అవేశాన్ని చూస్తుంటే త్వరలోనే సాగనంపే విధంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నార చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం ఆళ్లగడ్డ పట్టణంలోని శోభా, భూమా నాగిరెడ్డి ఘాట్ సమీపంలో రా...కదలిరా..తెలుగుదేశం పిలుస్తోంది రా.. మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నంద్యాల పార్లమెంటు పరిధిలోని ఆళ్లగడ్డలో ఇటువంటి సభ నిర్వహించి 25సంవత్సరాలు పైగా అయిందని రా..కదలిరా...తెలుగుదేశం పిలుస్తోందిరా అనే ఒక్కమాటతో నంద్యాల పార్లమెంటు కదలివచ్చి ఆళ్లగడ్డ అదిరిపడినట్టుగా అనిపిస్తోందన్నారు. ఇప్పుడు ఇంత గొప్ప భారీ బహిరంగ సభ జరగడం మళ్లీ పాతరోజులు గుర్తుకు వస్తున్నాయని తెలిపారు. జనాల ఊపు చుస్తుంటే నంద్యాల జిల్లా ఏడు అసెంబ్లీస్థానాలకు ఏడు అసెంబ్లీస్థానాలు గెలుస్తామన్న ధీమా ఉందన్నారు. ఈబహిరంగ సభను చూసి ప్యాలెస్‌లో ఉన్న పిల్లి అదిరిపడుతుందన్నారు. ఎందరో మహానుభావులు పుట్టిన ప్రాంతంగా బ్రిటిష్‌వారిని గడ గడలాండించిన ఎందరో వీరులు పుట్టిన గడ్డ అన్నారు.అప్పటి ప్రధానమంత్రి పివి నరసింహారావు అమలుచేసిన ఆర్థిక వ్యవస్థను తిరిగి దిగ్విజయంగా పూర్తిచేసిన ఘనత టిడిపిదే అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ఐటి కంపెనీలు తీసుకువచ్చి ఎందరో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. ఐదు సంవత్సరాల వైసీపీ ప్రభుత్వం పేదవారి పాలిటశాపంగా మారిందని పేదలు నిరుపేదలుగానే మిగిలిపోయారన్నారు. యువతకు ఉద్యోగాలు లేక నిరుద్యోగం పెరిగిందన్నారు. ఈ ఆళ్లగడ్డ నుంచే మళ్లీ సువర్ణయుగం తీసుకువచ్చేందుకు తనకు అవకాశం ఇవ్వాలన్నారు. సువర్ణయుగం కావాలా? మళ్లీ రాతియుగం కావాల మీరే తేల్చుకోండని ప్రజలను కోరారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా 45 సంవత్సరాల రాజకీయ సుదీర్ఘ అనుభవంతో ఏపని మొదలుపెట్టినా ముందుచూపుతో ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఇలాంటి అనుభవస్థులను దూరం చేసుకొని ప్రజలు అనర్హులకు, అసమర్థులకు, రాక్షసులకు రాజ్యం అప్పగించారన్నారు. ఇలాంటి వ్యక్తులను ఎన్నుకోకుంటే రాష్ట్రంలో ఈదౌర్భాగ్య పరిస్థితి ఉండేది కాదన్నారు. ఈసైకోకు రద్దులు, గుద్దులు, ముద్దులు, నొక్కుడు, కూల్చివేతలు, కేసులు, దాడులు తప్ప ఇంకేమి అభివృద్ధి చేయలేని మూర్ఖుడు అన్నారు. తాను ప్రజావేదిక నిర్మిస్తే ప్రభుత్వం వచ్చిన తక్షణమే ఆ ప్రజావేదికను కూల్చివేశారన్నారు. అనాడు మొత్తుకొని పలుమార్లు ప్రజలకు చెప్పామని ప్రజలు వినకుండా ముద్దులకు సంబరపడి ఈసైకోను తీసుకురావడంతో అందరిని నట్టెట ముంచారన్నారు. నందికోట్కూరులో రూ.650 కోట్లతో తాను మెగా సీడ్స్ ప్రారంభించామని ఇక్కడి నుంచే ప్రపంచవ్యాప్తంగా విత్తన సరఫరా చేయాలనుకున్నామన్నారు. ఈయన అధికారంలోకి వచ్చి వ్యవస్థను భ్రష్టు పట్టించారన్నారు. ఓర్వకల్లులో 15 నెలల్లో ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేసిన ఘనత టిడిపిదే అన్నారు. అదే ఓర్వకల్లులో ఇంటర్‌టౌన్ షిప్ ఏర్పాటుచేసి ఒక పారిశ్రామికవాడలా చేయాలనుకున్నామని అలాగే 6 వేల మెగావాట్లతో సోలార్ ప్రాజెక్టును తీసుకువచ్చి ప్రారంభించామని వీటన్నింటిని కూడ నిర్వీర్యం చేశారన్నారు. రాయలసీమలో అన్ని వనరులున్నాయని రతనాల సీమను రాళ్ళసీమగా మార్చారన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుగంగ తీసుకువచ్చి ఈప్రాంతాలన్ని సస్యశ్యామలం అయ్యేందుకు కృషిచేశారన్నారు. తాను కూడ గోదావరి నీరు 350 టిఎంసిలు జిల్లాకు తీసుకువచ్చి వ్యవసాయ రంగానికి పెద్దపీటవేయాలనుకున్నామన్నారు.


# అందరికీ ప్రభుత్వ పథకాలు అందడమే వికసిత భారత్ లక్ష్యం

## • అభివృద్ధి ఫలాలు ప్రతిపేదకు చేరేలా కేంద్రం కృషి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రతి ఒక్కరికి అందిండచమే వికసిత భారత్ లక్ష్యం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన నమో యాప్ వికసిత్ భారత్ అంబాసిడర్ క్యాం పెయిర్ వర్క్‌షాప్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి ప్రజల ప్రాణాలు కాపాడారన్నారు. స్వదేశంలోనే వ్యాక్సిన్ తయారు చేసుకునేలా దోహదపడ్డారన్నారు. శ్రీరామజన్మభూమి అయోధ్యలో జనవరి 22న శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనుందన్నారు. 500 సంవత్సరాలుగా అయోధ్య రామమందిర పున: నిర్మాణం కోసం వేలాంది మంది ప్రాణత్యాగం చేశారన్నారు వచ్చే 25 సంవత్సరాలు భారతదేశపు అమృతకాలం, భారతదేశంలోని యువత ప్రపంచమంతా రాణిస్తున్నారన్నారు. నరేంద్రమోడి ప్రభుత్వం అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తుందన్నారు. 2047వ సంవత్సరం వరకు భారదేశం ప్రపంచంలో విశ్వగురు స్థానంలో నిలవాలనేది మన లక్ష్యం అన్నారు. ప్రభుత్వ పథకాలు, సేవలు ప్రతి ఒక్కరికి అందించడమే వికసిత భారత్ లక్ష్యం అన్నారు. ప్రధాని నరేంద్రమోడి నాయకత్వాన్ని మెచ్చుకుంటూ అమెరికా నుంచి రష్యా వరకు అనేక దేశాల అధిపతులు పొగడ్తలు కురిపిస్తున్నారు. 2047 వరకు భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రతి ఒక్కరం వికసిత భారత్ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. నరేంద్రమోడి ఓవైసి, రాహుల్‌గాంధీలు అడ్డొచ్చినా మరోసారి నరేంద్రమోడి ప్రభుత్వమే వస్తుందన్నారు. దేశంలో యువత అంతా మరోసారి ప్రధాని కావాలని కోరుకుంటున్నారన్నారు.

### అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర చీఫ్

**హైదరాబాద్ (సికిందరాబాద్), ప్రభాతవార్త:** కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి మంగళవారం సికింద్రాబాద్ నియోజకవర్గం సీతాఫల్‌మండి డివిజన్‌లో బస్తీ పర్యటన జరిపారు. డివిజన్‌లోని ఇందిరానగర్ బస్తీ వాసులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తీసుకువెళ్లగా వాటిని పరిష్కరించి, అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. అనంతరం అయోధ్య రాముడి అంక్షింతలు పంపిణీ కార్యాక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఇందిరానగర్‌లో అయోధ్య అక్షింతలను పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


తెలుసుకున్నారు. ఇందిరానగర్ కమిటీ హాల్‌లో ఉన్న బస్తీ దవాఖానను పరిశీలించారు. అనంతరం లెర్నింగ్ స్కూల్‌లో చదువుకుంటున్న చిన్నారులతో సరదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా స్కూల్ టీచర్‌లు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా ... ఇంటింటికి అక్షింతలను పంపిణి జరిపారు. ఈ కార్యాక్రమంలో సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యాదర్శి మేకల సారంగపాణి బండ కార్తీకరెడ్డి, నాగేశ్‌రెడ్డి, హరి ఇతర నేతలు పాల్గొన్నారు.

# సిఎం చొరవతో కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** విధి నిర్వహణలో వుంటూ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కానిస్టేబుల్ భార్యకు సిఎం రేవంత్ రెడ్డి చొరవతో ఉద్యోగం లభించిన ఉదంతమిది. వాస్తవానికి నిబంధనల మేరకు జరగాల్సిన ఈ ప్రక్రియ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం వల్ల రెండేళ్ల పాటు నిలిచిపోగా, దీనిపై కానిస్టేబుల్ భార్య తన కుటుంబం ధీనస్థితి గురించి ప్రజా పాలనలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసి విన్నవించం, సిఎం దీనిపై సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని డిజి పి రవి గుప్తాను ఆదేశించడంతో ఆమెకు ఉద్యోగం లభించింది. వివరాలు ఇలావున్నాయి. రాచకొండ పరిధిలోని సాయుధ బలగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సొంగా శేఖర్ 2021 సెప్టెంబర్ 30వ తేదీన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. మామూలుగా పోలీసు శాఖలో ఏ స్థాయి సిబ్బంది అయినా విధి నిర్వహణలో వుంటూ మరణిస్తే వారి హోదాను బట్టి వారి కుటుంబంలో నుంచి ఒకరికి కారుణ్య నియామకం కింద సర్కారు ఉద్యోగం లభిస్తుంది. కాని శేఖర్ భార్య సత్యలత ఎపికి చెందిన మహిళకావడంతో అధికారులు నిబంధనలు అంగీకరించవని పేచీ పెట్టారు. దీనిపై ఆమె రెండేళ్లకు పైగా అధికారుల చుట్టూ తిరిగినా ఎలాంటి ప్రయోజనం కలగలేదు. చివరకు కొత్త సర్కారు ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా సిఎం రేవంత్ రెడ్డిని కలిసిన కానిస్టేబుల్ భార్య సత్యలత తన పరిస్థితిని వివరించి సహాయం చేయాలని వే డుకుంది. దీనిపై వెంటనే స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి కానిస్టేబుల్ శేఖర్ భార్య సత్యలత స్థానికత ఆధారంగా ఉద్యోగం ఇవ్వకపోవడం అన్యాయమని, నిబంధనలు సడలించి ఆమెకు వెంటనే కారుణ్య నియామకం కింద ఉద్యోగమివ్వాలని డిజిపి రవి గుప్తా ను ఆదేశించారు. సిఎం ఆదేశాల మేరకు డిజిపి రవి గుప్తా దీనిపై రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబుకు ఆదేశాలు చేస్తూ సత్యలతకు వెంటనే కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టంట్ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. డిజిపి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ శేఖర్ భార్య సత్యలతకు నియాక ఉత్తర్వులను రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు తన కార్యాలయంలో అందజేశారు.

# ఎన్‌పిఎస్ రద్దు చేసేవరకు పోరాటం ఆగదు

## - కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రైల్వే కార్మికుల పోరుబాట




ఎన్ఎస్‌పిను రద్దు చయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేపట్టిన రైల్వే కార్మికులు

**గుంతకల్లు రైల్వే, జనవరి 9 ప్రభాతవార్త** జాతీయ పెన్షన్‌పథకాన్ని తక్షణం రద్దు చేసి, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి కె.ప్రభాకర్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రైల్వేకార్మికులు పోరుబాట పట్టారు. జాతీయ పెన్షన్ పథకాన్ని రద్దు చేసి, పాతపెన్షన్ పథకాన్ని తక్షణం పునరుద్దరించాలనే ఏకైక ఎజెండాతో సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజులపాటు రైల్వే కార్యాలయాలు, వర్క్‌షాపులు, డిపోలు, రైల్వేస్టేషన్ల ఎదుట, రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని పాత పెన్షన్ పథకం పునరుద్దరణ జాతీయ ఫోరం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్ఎఫ్ఐఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య, జోనల్ సహాయ కార్యదర్శి భరణ్ భాను ప్రసాద్‌ల ఆదేశాల మేరకు గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని 25 బ్రాంచిలలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక డిఆర్ఎం కార్యాలయం ఎదుట జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. జాతీయ పెన్షన్ పథకాన్ని తక్షణం రద్దు చేసి పాతపెన్షన్ పథకాన్ని పునరుద్దరించాలని గత కొన్ని సంవత్సరాలుగా డిమాండ్ చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ప్రస్తుతం మూడు రోజులపాటు రిలే దీక్షలు ప్రారంభించామని పేర్కొంటూ కేంద్ర ప్రభుత్వం దిగిరాని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎస్ మల్లిఖార్జున డివిజన్, సిడబ్ల్యూసి సభ్యుడు కుళ్లాయప్ప, ఆయా బ్రాంచీల కార్యదర్శిలు సుభానుల్లా, అప్పారావు, టిఎంకె జోసెఫ్, లక్ష్మినారాయణ, బాలకృష్ణ, అమృత్ రాజ్, శ్రీరామ్‌కుమార్, డివిజన్ పరిధిలోని అన్ని బ్రాంచిల నుంచి అధిక సంఖ్యలో సంఘ్ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి విఆర్వోస్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి ధర్మాన ప్రసాదరావు

**విజయవాడ, జనవరి 9, ప్రభాతువార్త' :** రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు రాష్ట్ర సచివాలయంలో ఆయన చాంబర్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం (విఆర్‌వో) నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం ఆయన సంఘం రాష్ట్ర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆ క్రమంలో విఆర్వోల ఇతర సమస్యలపై చర్చించి వెంటనే విఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్ ప్రమోషన్లు రేషియో మరియు వన్‌టైమ్ సెటిల్మెంట్ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని, అదే క్రమంలో కామన్ డివివో ఫైల్ విషయంలో చర్యలు తీసుకొని, సర్వే ఎగ్జామ్స్‌లో ఫెయిలైన గ్రేడ్-2 విఆర్వోల విషయంలో కూడా చర్యలు తీసుకుని అందరికి ప్రొబిషన్ డిక్లేర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు, రాష్ట్ర ఉపాధ్యఓఉలు మిరియాల లక్ష్మీనారాయణ, వి ప్రసన్నలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ అనూష, చైతన్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతుసాధికారసంస్థకు అవార్డుల పంట



కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్ చేతులమీదుగా అవార్డు అందుకుంటున్న రైతుసాధికారసంస్థ లీడ్ ప్రభాకర్

**విజయవాడ(గన్నవరం), జనవరి 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రకృతి, సేంద్రయ వ్యవసాయపద్దతుల్లో పంటలసాగును ప్రోత్సహిస్తున్న రైతుసాధికారసంస్థ దేశంలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ప్రదర్శనలో అవార్డుల పంట పండిస్తుంది. గత నెల 28వతేదీ నుండి 30వతేదీ వరకు కేరళలో జరిగిన జాతీయస్థాయి ఆర్గానిక్ ప్రదర్శనలో రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు లభించగా, ఈనెల 5వతేదీ నుండి 7వతేదీ వరకు మిల్లెట్స్, ఆర్గానిక్స్‌పై బెంగుళూరులో జరిగిన అంతర్జాతీయ సేంద్రియ వాణిజ్య ప్రదర్శనలో ఇతర రాష్ట్రాల కేటగిరిలో బెస్ట్ స్టేట్ ఫెవిలియన్, ఉత్తమస్టాల్ అవార్డ్‌లను సొంతం చేసుకుంది. కర్నాటక ఉపముఖ్యమంత్రి డికె.శివకుమార్, వ్యవసాయశాఖామంత్రి చెలువ రాయస్వామి చేతుల మీదుగా రైతుసాధి కారసంస్థ తరుపున సీనియర్ ధిమాటిక్ లీడ్ బి.ప్రభాకర్ అవార్డులు అందుకున్నారు. ఈప్రదర్శనలో స్టాల్‌ను ఏర్పాటు చేసిన రైతుసాధికారసంస్థ ప్రతినిధులు ప్రకృతివ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలను, సేంద్రీయ ఉత్పతులను వినియోగించటం వల్ల ఆరోగ్యానికి, ప్రకృతికి కలిగే మేలును సందర్శకులకు, రైతులకు వివరించారు. ఈసందర్భంగా 43 ఆర్గానిక్‌స్టోర్స్, ఆర్గానిక్ కంపెనీలు తమకు సేంద్రీయ ఉత్పత్తులు కావాలని రైతుసాధికారసంస్థ ప్రతినిధులను కోరారు.

# హోటల్స్‌లో విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**విజయవాడ(గన్నవరం), జనవరి 9, ప్రభాతవార్త :** విజిలెన్స్, ఫుడ్‌సేఫ్టీ అధికారులు విజయవాడలోని రెండు హోటళ్ళలో మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. విజయవాడ పడమటలోని మధురిమ, ఆర్ఆర్.దర్బార్ రెస్టారెంట్‌లలో ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కరీముల్లా షెరీఫ్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేసి ఆహారపదార్దాల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. వండిన ఆహారం రిఫ్రిజిరేటర్‌లో నిల్వఉంచుట, ఆహార తయారీప్రదేశంలో పరిశుభ్రత లేకపోవటం గుర్తించారు. అదేవిధంగా వంటనూనెను ఎక్కవసార్లు వినియోగించటం పలు ఆహారపదార్దాలు నాణ్యతా లోపాలను గుర్తించి వాటిని సీజ్‌చేసి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. హోటల్ నిర్వాహకులకు నోటీసులు జారీచేసి తగు చర్యలు నిమిత్తం జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. హోటల్ నిర్వాహకులు ఆహారపదార్దాల్లో నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని, ఇక నుండి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తామని షెరీఫ్ హెచ్చరించారు.

# అన్ని కోర్టుల తీర్పులను బిజెపి స్వాగతిస్తుంది

## పార్టీ మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**హైదరాబాద్, జనవరి 9, ప్రభాతవార్త:** బిజెపి అన్ని కోర్టు తీర్పులను స్వాగతిస్తుందని బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ బిల్కిస్ బానో రేప్ కేసులో 11 మంది దోషులకు క్షమాబిక్షను రద్దుచేస్తూ సుప్రింకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నటు తెలిపారు. ఈ తీర్పుపై రాహుల్‌గాంధీ, కవిత, కెటిఆర్ మోడిని కించపరుస్తూ మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బిల్కిస్ బానో కేసులు కుహనా లౌకిక వాదుల నిన్న కెటిఆర్, రాహుల్, కవితలు మాట్లాడి మోడిని విమర్శించారన్నారు. సుప్రింకోర్టు తీర్పును స్వాగతించారని, భారతీయ జనతా పార్టీకి చెంపపెట్టు అంటూ వ్యాఖ్యల చేశారన్నారు. రామమందిర నిర్మాణం మీద జడ్జిమెంట్ ఇచ్చింది కూడా సుప్రింకోర్టు కాదా అంటూ ప్రశ్నించారు. మరి, రామమందిర నిర్మాణ తీర్పును వీళ్ల ఎందుకు స్వాగతించలేదని ప్రశ్నించారు. అసలు ఈ విషయంలో ఎందుకు నోరు మెదపడం లేదన్నారు.

1985లో శాభానో అనే ముస్లిం మహిళకు భరణం కేసు విషయంలో సుంప్రికోర్టు తీర్పును రాహుల్‌గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ పక్కన పెట్టారన్నారు. ఏడు సంవత్సరాలుగా ఆ మహిళా పోరాటం చేస్తే సుంప్రికోర్టు ఆమెకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు.

# మహిళా వ్యోమగాముల గైనకాలజిస్ట్..



**పెగ్గీ విట్సన్.. 665 రోజులు అంతరిక్షంలో ఉండి.. ఎక్కువ రోజులు రోదసీలో గడిపిన తొలి మహిళగాచరిత్ర సృష్టించారామె. మరి, ఓ మహిళగా ఆమె నెలల తరబడి అంతరిక్షంలో ఎలా ఉన్నారు? ముఖ్యంగా ఆ సమయంలో తన నెలసరిని ఎలా మేనేజ్ చేసు కున్నారు? అంటే.. అందులో డాక్టర్ వర్షా జైన్ పాత్ర కూడా కీలకమే అని చెప్పచ్చు.**


వైద్య విద్యే అయినా అందరిలా కాకుండా విభిన్న మార్గాన్ని ఎంచుకున్నారు వర్ష. అంతరిక్షంలో నెలల తరబడి గడిపే మహిళా వ్యోమగాముల నెలసరి సమస్యలపై పరిశోధనలు చేస్తూ.. వాటికి తగిన పరిష్కార మార్గాలు సూచిస్తున్నారు. ప్రత్యామ్నాయ మార్గాల్ని అన్వేషిస్తున్నారు. అందుకే ఆమెను ప్రపంచమంతా 'స్పేస్ గైనకాలజిస్ట్'గా కొనియాడుతోంది. మరి, ఇలాంటి విభిన్న కెరీర్‌ను ఎంచుకోవాలన్న ఆలోచన అసలు వర్షకు ఎలా వచ్చిందో తెలుసుకుందాం రండి..

**స్పేస్‌లోకి వెళ్తే ఏమవుతుంది ?....** మనం ఒక ప్రాంతంలో నివసిస్తున్నప్పుడు అక్కడి వాతావరణానికి తగినట్లుగా ఒక స్థిరమైన జీవనశైలిని అలవాటు చేసుకుంటాం. అదే మనల్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచుతుంది. అదే దీని కంటే భిన్నమైన వాతావరణంలోకి వెళ్లినప్పుడు ఆరోగ్యపరంగా, ఫిట్‌నెస్ పరంగా పలు సమస్యలు ఎదురవుతుంటాయి. ముఖ్యంగా కొంతమంది మహిళల విషయంలో నెలసరికి సంబంధించిన సమస్యలూ తలెత్తుతుంటాయి. మరి, భూమ్మీద ప్రాంతాలు మారితేనే ఇలాంటి ప్రతికూల పరిస్థితుల ఎదురైతే.. ఇక్కడికి పూర్తి భిన్నమైన వాతావరణం ఉండే అంతరిక్షంలోకి వెళ్లినప్పుడు పరిస్థితి ఎలా ఉంటుంది? ఇలాంటి భార రహిత స్థితిలో పలు అనారోగ్యాలే కాదు. శరీరంలోని రక్తం వ్యతిరేక దిశలో ప్రవహించడం వల్ల రక్తం గడ్డకట్టుకుపోయే ప్రమాదమూ ఉందంటున్నారు నిపుణులు. మహిళల్లోనూ నెలసరి సమయంలో రక్తం బయటికి రావడానికి బదులు ఫాలోపియన్ ట్యూబ్స్ ద్వారా ప్రవహించి పెల్విక్ కుహరంలోకి చేరుతుంది. దీన్నే 'రెట్రోగ్రేడ్ మెన్‌స్ట్రుమేషన్'గా పేర్కొంటున్నారు. ఇది ఎండోమెట్రియోసిస్‌కు దారితీసే ప్రమాదం ఉంటుందట! అందుకే ఇలాంటి సమస్యలు తలెత్తకుండా.. అంతరిక్షంలో మహిళల శరీరాలు ప్రతిస్పందించే విధానం. అక్కడ వారికి సంబంధించిన పరిష్కార మార్గాలూ మహిళా వ్యోమగాములకు సూచిస్తున్నారు.

**డాక్టర్ కావాలనుకోలేదు.. కానీ...** వర్ష ముంబయిలో పుట్టి పెరిగింది. ఆమెకు చిన్న వయసు నుంచే ఫిజిక్స్ అంటే ప్రాణం. మరోవైపు అంతరిక్షమన్నా ఆసక్తి చూపేది. అందుకే ఈ రెండింటినీ ముడిపెట్టి భవిష్యత్తులో ఆస్ట్రోఫిజిక్స్‌ని కెరీర్‌గా ఎంచుకోవాలనుకుంది. అయితే తన 17వ ఏట గైనకాలజిస్ట్ అయిన తన ఆంటీని కలుసుకున్న తర్వాతే డాక్టర్ కావాలన్న ఆలోచన మొదలైందంటోంది వర్ష.

'ఆస్ట్రోఫిజిక్స్‌ని కెరీర్‌గా ఎంచుకుంటానన్నప్పుడు అమ్మానాన్న కాస్త తటపటాయించారు. ఇందులో ఉద్యోగావకాశాలు అరుదుగా ఉంటాయేమోనని సందేహించారు. కానీ నా తపన తెలుసుకున్నాక నన్ను ఈ దిశగా ప్రోత్సహించడం మొదలుపెట్టారు. అయితే ఓసారి నేను గైనకాలజిస్ట్ అయిన మా ఆంటీని కలుసుకున్నా. మా కుటుంబంలో తానే ఏకైక డాక్టర్. ఆమెను కలిశాకే వైద్య వృత్తిలో ఉన్న అంకితభావమేంటో నాకు అర్థమైంది. ఆ తర్వాత వైద్య విద్యా? ఆస్ట్రోఫిజిక్సా? అన్న సందిగ్ధత నాలో మొదలైంది. ఇదే సమయంలో ఓ కంటి వైద్య నిపుణుడు నిర్వహించిన ప్రత్యేక కోర్సులో పాల్గొనే అవకాశం వచ్చింది. అప్పుడే వైద్య వృత్తి ఇతరుల జీవితాల్లో ఎంతటి మార్పు తీసుకురాగలదో అర్థమైంది. దాంతో నా సందిగ్ధతకు తెరపడింది. స్పేస్ మెడిసిన్ చదవాలన్న నిర్ణయానికొచ్చా. అంటోన్న వర్ష. 2007లో మెడిసిన్ పూర్తిచేసి నాసా స్పేస్ సెంటర్‌లో పరిశోధకురాలిగా చేరింది.

**ఆసమస్యల్ని దూరం చేయాలని...** ఓ వైపు నాసాలో ఉద్యోగం చేస్తూనే.. మరోవైపు లండన్ కింగ్స్ కాలేజీలో 'స్పేస్ ఫిజియాలజీ హెల్త్'లో మాస్టర్స్ పూర్తిచేసింది వర్ష. ఆపై నాసా 'అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం'లో పనిచేస్తూనే గైనకాలజిస్ట్‌గా ప్రాక్టీస్ చేసింది. ఈ క్రమంలోనే అంతరిక్షంలో మహిళల శరీరాలు ఎలా ప్రతిస్పందిస్తాయి? అక్కడ వారికి ఎదురయ్యే ఆరోగ్య నెలసరి సమస్యలేంటి? తదితర అంశాలపై పరిశోధనలు చేయడం మొదలుపెట్టింది వర్ష.




'రుతుచక్రం అనేది మన శరీరంలోని హార్మోన్ల అధీనంలో ఉంటుంది. అయితే అంతరిక్షంలో ఉండే విభిన్న వాతావరణ పరిస్థితులు, ఇతర కారణాల వల్ల కొందరు మహిళా వ్యోమగాములు తమ నెలసరిని వాయిదా వేసుకోవాల నుకుంటారు. ముఖ్యంగా భార రహిత స్థితిలో వాళ్లు స్నానం చేయలేరు. పైగా అక్కడ నీటిని పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి! వీటికి తోడు స్పేస్‌వాక్ సమయంలో సుమారు 10 గంటల పాటు వారు తమ స్పేస్‌సూట్‌లోనే ఉండాల్సి వస్తుంది. ఈ సమయంలో శ్యానిటరీ ఉత్పత్తుల్ని మార్చుకునే వీలుండదు. అందుకే చాలామంది మహిళా వ్యోమగాములు తమ నెలసరిని వాయిదా వేసుకోవడానికి నెలల తరబడి గర్భనిరోధక మాత్రల్ని వాడుతుంటారు. అయితే ఈ మాత్రం వల్ల రక్తం గడ్డకట్టే ప్రమాదం పొంచి ఉందని ఆ తర్వాత తెలుసుకున్న నేను.. వీటికి ప్రత్యామ్నాయ మార్గాల్ని కనుక్కునే దిశగా లోతైన పరిశోధనలు మొదలుపెట్టాను. అంటోంది వర్ష. ఈ క్రమంలోనే హార్మోనల్ మాత్రలు, గర్భాశయం లోపల అమర్చుకునే హార్మోనల్ పరికరంతో పాటు లాంగ్‌యాక్టింగ్ రివర్సిబుల్ కాంట్రాసెప్టివ్ వంటి హార్మోనల్ ఇంప్లాంట్ పద్ధతి. వంటివి నెలసరిని వాయిదా వేయడానికి అత్యంత సురక్షితమైన మర్గాలని తెల్చిందామె. ❑

# 25వ పాశురం

ఒరుత్తి మగనాయ్ ప్పిఱన్దు ఓరిరవిల్
ఒరుత్తి మగనాయ్ ఒళిత్తు వళర
తరిక్కి లానాగి, త్తాన్ తీజ్గనినైన్ద
కరుత్తై ప్పిழைప్పిత్తు, కజ్గన్ వయిఱ్ఱిల్
నెరుప్పెన్న నిన్ఱ నెడుమాలే! ఉన్నై
అరుత్తిత్తువన్దోం, పఱై తరుదియాగిల్
తిరుత్తిక్క శెల్వముం శేవగముంయామ్పాడి
వరుత్తముం తీర్న్దు మగిళ్ న్దేలో రెమ్బావాయ్!

ఇరవై ఐదవ పాట



## తిరుప్పావై

ఒకామె (దేవకీ) గర్భాన జన్మించి నీవు నాడే,
ఒకామె(యశోద)వడిచేరి మురిపించినావు
గోపెమ్మ ఒడిలోన గోప్యముగ ఒదిగి
ముద్దుముద్దుగ దినదినము పెరుగుచుండ
దుష్టకంసుడు పంప దూతలొచ్చి
నీచేత చచ్చె, కంసుని కడుపు కాలునట్లు,
శ్రీలక్ష్మి మెచ్చిన శౌర్య సంపద నీవు
ఆశ్రితుల రక్షించ అవతరించితివి
నీ దివ్యనామములు పాడిపాడి
సేదతీర నిన్ను సేవించ వచ్చితిమి
అలుపు తీరమమ్మ ఆదుకోనాథా!
నేడు నోచిన మానోము పంట పండ.

**భావం:** కృష్ణుడు దేవకి కుమారుడై పుట్టి అదేరాత్రి యశోదకు బిడ్డడై పెరిగినాడు. కంసుడు చెడు ఆలోచనతో నీకు కీడు తలపెట్టగా అతని ఆలోచనను వ్యర్థము చేసిన, నిన్ను ఆశ్రయించిన వానికి మేలు చేయువాడా నిన్ను కోరటానికి వచ్చినాము. 'పఱ'యను వాయిద్యమును మాకు ఇమ్ము. లక్ష్మీదేవికి పొందిన ఐశ్వర్యము. చరిత్ర పాటలుగా గానము చేసి శ్రమను తీర్చుకొని ఆనందిస్తున్నాము.

**ఫలం:** సత్ సంతాన ప్రాప్తి. ❑

# ఆకలిని హరించే నీరు..

ఆహారం తీసుకునేటప్పుడు నీరు తాగితే మంచిదా, కాదా అన్న విషయంలో ఎన్నో రకాల వాదనలున్నాయి. ఇప్పుడు దీనిపై శాస్త్రవేత్తలు మరికొంత స్పష్టత తీసుకొచ్చారు. ఆహారం తీసకునే టప్పుడు కలిగే సంతృప్తి భావనల్ని పరిశీలించారు. తినేటప్పుడు పొట్టకు సంబంధించిన సంకేతాల్ని మెదడు ఎలా స్వీకరిస్తుందనే అంశాల్ని గ్రహించారు. ఆహారం



భోజనం చేసేటప్పుడు నీరు ఎక్కువగా తాగితే కడుపు నిండిందనే సంకేతాలు మెదడుకు చేరి.. ఆకలికి అడ్డుకట్ట పడుతుందన్న విషయం ఓ అధ్యయనంలో వెల్లడైంది. నెదర్లాండ్స్‌లోని వాజెనింజెన్ విశ్వవిద్యాలయ పరిశోధకులు తీసుకునేటప్పుడు నీరు ఎక్కువగా తాగడం వల్ల పొట్ట నిండిందన్న సంకేతాలు మెదడుకు చేరుతున్నట్లు గుర్తించారు. తినేటప్పుడు తాగేనీటి పరిమాణాన్ని పెంచడం ద్వారా పొట్ట విస్తరణ పెరుగుతోందనీ స్వల్ప కాలంలో ఆకలికి అడ్డుకట్ట పడుతోంది. ❑

# స్ఫూర్తిగా నిలుస్తున్నారా..

**పిల్లలు ఏదీ విని నేర్చుకోరు. మనల్ని చూసి అనుకరిస్తారు. నువ్విలా ఉండాలి అని పిల్లలకి పదేపదే చెప్పే బదులు.. మనమే వాటిని ఆచరించి ఊపించాలి. ప్రాసెస్డ్ చేసిన.. చిరుతిళ్లు మనం తింటూ పిల్లలను తినొద్దంటే వింటారా?** వ్యాయామం, తోటపనిలాంటివి మనం చేస్తే చిన్నారులూ మన అడుగుజాడల్లో నడిచి అలాంటి అలవాట్లు నేర్చుకుంటారు.



ఈ వయసులో నేనేం నేర్చుకుంటా అనే నిరాశని ఎప్పుడూ పిల్లల ఎదురుగా ప్రదర్శించకండి. సామాజికపరమైన మార్పులను గుర్తించడం, వాటికి తగినట్లు మనల్ని మనం తీర్చిదిద్దుకోవడం, ఎప్పటికప్పుడు కొత్త పాఠాలు నేర్చుకోవడంలో పెద్దవాళ్లగా మనం ఎప్పుడూ వెనకడుగు వేయకూడదు. వీటి నుంచి ఎటువంటి అనుభవాలెదురైనా తల్లిదండ్రులు సానుకూలంగా తీసుకొనే తీరే. పిల్లలను భవిష్యత్తులో శక్తిమతులుగా తీర్చిదిద్దుతుంది. కాలానికి తగ్గట్లు తమని తాము తీర్చిదిద్దుకోవడం, నిత్యం ఏదో ఒక కొత్త విషయం తెలుసుకోవడం వంటివి పెద్దవాళ్ల నుంచి పిల్లలు నేర్చుకొంటారు.

**సేవ....** పేద విద్యార్థులకు విద్యనందించడంలో చేయూత, ఆర్థికంగా వెనకబడిన పిల్లలకు పుస్తకాలు, దుస్తులిప్పించడం వంటివి పిల్లలతో చేయించాలి. ఇతరుల కష్టాన్ని పంచుకోవడానికి వలంటీర్‌గా సేవలందించడంలో తల్లిదండ్రులు ముందుంటూ.. చిన్నారులనూ భాగస్వాములను చేస్తే చాలు. తల్లిదండ్రులను స్ఫూర్తిగా తీసుకొని, నిండైన వ్యక్తిత్వం ఉన్నవారిగా ఎదిగి, ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం అందిస్తారు.

**జీవితాన్ని...** పెద్దవాళ్లు తమ జీవితానుభవాలను పిల్లలతో పంచుకోవాలి. గతంలో చేసిన పొరపాట్లు, వాటి నుంచి నేర్చుకొన్న పాఠాల్ని వారికి చెప్పాలి. రోజూవారీ జీవితంలో పడే కష్టాలు, ఇబ్బందు లను వారికి వివరించాలి. రూపాయి విలువనూ చెప్పాలి. ఇవన్నీ పిల్లలకు జీవితమంటే ఏంటో అర్థమయ్యేలా చేస్తాయి. ఇంట్లో వ్యక్తులే కాకుండా ఇతరులతోనూ బంధాలనెలా పటిష్ఠం చేసుకోవాలో చెప్పాలి. అలాగే ఇతరులు చెప్పేది పూర్తిగా వినడం, ఎదుటివారి పట్ల మర్యాదగా ప్రవర్తించడం వంటివన్నీ చిన్నారులు తమ తల్లిదండ్రుల నుంచి నేర్చుకుంటారు. మరి మీరూ మీ చిన్నారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారా? ❑

# వెజిటబుల్ టోఫూ..

**కావలసిన పదార్థాలు ...**
క్యాలీఫ్లవర్-మీడియం సైజ్ ఒకటి, పచ్చి బఠాణీలు-పావు కప్పు, ఉల్లిపాయలు, చిలకడదుంపలు-రెండు చొప్పున, క్యాప్సికం-1, టోఫూ-పావు కిలో, కారం, ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, మిరియాల పొడి-చెంచా చొప్పున, పసుపు-పావు చెంచా, కొత్తిమీర తరుగు-చారెడు, అన్నం-కప్పు, మైదాపిండి-ముప్పావు కప్పు, నూనె-వేయించేందుకు సరిపడా.



**తయారీ :** క్యాలీఫ్లవర్‌ను చిన్న కట్ చేసి కడిగి నీళ్ల వడకట్టాలి. ఉల్లిపాయలు, క్యాప్సికంలను తరగాలి. చిలకడ దుంపలను చెక్కు తీసి ముక్కలు కోయాలి. పచ్చి బఠాణీలను కాస్త ఉడికించి, నీళ్ల తీసేయాలి. కడాయిలో కాస్త నూనె వేసి వీటన్నిటినీ వేయించాలి. టోఫూను తురిమి ఒక వెడల్పయిన పాత్రలో వేయాలి. అందులో వేయించిన కూరగాయలు, అన్న, మైదాపిండి, కారం, ఉప్పు, ధనియాల పొడి, జీలకర్ర పొడి, మిరియాల పొడి, పసుపు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న ఉండలుగా తీసుకుని చేత్తో మెదుపుతూ చిన్న వడల్లా చేసి కాగుతున్న నూనెలో వేయించుకోవాలి. అంతే కరకర లాడే వెజిటెబుల్ టోఫూ రెడీ! ఇవి సాస్ లేదా చెట్నీతో మరింత టేస్టీగా ఉంటాయి. ❑

# చురుకును పెంచే ఉసిరి !

**ఈ కాలంలో ఉసిరి కాయలు పుష్కలంగా** దొరుకుతాయి. అయితే, దీన్ని ఏ రూపంలో తిన్నా.. ప్రయోజనాలు మాత్రం అపారం అంటారు పోషకాహార నిపుణులు.

❖ ఉదయాన్నే రెండు చెంచాల ఉసిరి రసాన్ని గోరువెచ్చని నీళ్లలో వేసుకుని తాగితే మేలు. ఇందులో ఉండే విటమిన్ సి వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది. ఫ్లూ నుంచి రక్షణ కల్పిస్తుంది. అంతేకాదు, రక్తంలో చక్కెర స్థాయుల వేగం తగ్గి టైప్ మధుమేహం అదుపులోకి వస్తుంది. ఉసిరిలో ఫైబర్ ఎక్కువ. ఇది జీర్ణ ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఒంట్లోని కొవ్వును కరిగించడంతో పాటు రక్తపోటును సమన్వయం చేస్తుంది. దీంతో గుండెపోటు వచ్చే అవకాశాలూ తగ్గుతాయి. ఇందులోని విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. కాలేయంలోని మలినాలను బయటకు పంపుతుంది. శరీర బరువును అదుపులో ఉంచుతుంది.



❖ మెదడులోని కణాలను దెబ్బతీసే ఫ్రీరాడికల్స్‌పై ఉసిరిలోని ఫైటోన్యూట్రియంట్స్ పోరాడతాయి. దీని వల్ల మెదడు చురుగ్గా ఉంటుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇతర న్యూట్రియంట్లు క్యాలిషయం, ఐరన్ వంటి లోహాలను శరీరం తగినంతగా గ్రహించు కునేందుకు సాయం చేస్తాయి.

❖ ఉసిరిలోని పోషకాలు గర్భాశయ ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. హార్మోన్ల అసమతుల్యత, ఇతర అనారోగ్యాల కారణంగా చాలామంది మహిళల్లో క్రమరహిత నెలసరి కనిపిస్తుంది. ఇలాంటివారు ఉసిరిని తినడం వల్ల ఈ సమస్య అదుపులోకి వస్తుంది. ఇందులోని మినరల్స్ ఆ సమయంలో వచ్చే నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయి.

❖ ఇక ఉసిరిలోని ఫ్లేవనాల్‌తరహా యాంటీ ఆక్సిడెంట్లు వాపుని, కొలెస్ట్రాల్‌ని తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. స్ట్రోక్ వచ్చే రిస్క్‌ని అదుపు చేస్తాయి. ❑


# బియ్యం పిండితో అందం..

అందానికి బియ్యంపిండి చాలునని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. రెండు టేబుల్ స్పూన్ల బియ్యం పిండిలో అదే పరిమాణంలో టీ డికాక్షన్, టేబుల్ స్పూన్ తేనె కలిపి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోవాలి. గంట తర్వాత ముఖాన్ని గోరు వెచ్చని నీటితో కడుక్కుకంటే మృత కణాలు తొలగి చర్మం మృదువుగా మారుతుంది.


చల్లటి పాలతో కొంత బియ్యంపొడి కలిపి పేస్టులా చేసి.. ముఖానికి పట్టించాలి. 15 నిమిషాలు అలాగే ఉంచండి. ఆపై చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. వారానికి ఒకసారైనా ఇలా చేస్తే.. ఒకటి లేదా రెండు నెలల తర్వాత చర్మం కాంతివంతం కావడాన్ని గమనించ వచ్చు. ఇలాచేస్తే కంటి కింద నల్లటి వలయాలు తొలగిపోతాయి.

అలాగే ముప్పావుకప్పు గులాబీ నీటిలో పావుకప్పు గ్లిజరిన్, ఒకటేబుల్ స్పూన్ చొప్పున వెనిగర్, తేనె కలిపి సీసాలో బద్ర పరచండి. దీన్ని సన్ స్క్రీన్ లోషన్‌గా ఉపయోగిస్తే మంచి ఫలితం వుంటుంది.

టేబుల్‌స్పూన్ పాల పొడిలో, కొద్దిగా కీరదోసరసం, చెంచా పెరుగు కలిపి ముఖానికి రాసపుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే చర్మంపై మచ్చలు తొలగిపోతాయి. ❑



## ముత్యాల ముగ్గు




15 చుక్కలు
5 వరుసలు
5 వరకు
సరి చుక్కలు



ఎం. ధనలక్ష్మి
కె.హెచ్.బి. కాలని
నెల్లూరు



16 చుక్కలు
4 వరుసలు
ఇటు అటు వదిలి
4 వరకు



\- శోభారాణి
హైద్రాబాద్

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396,
డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ :
cheli@vaartha.com




మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి నుంచి ధ్యాన్‌చంద్ అవార్డు (లైఫ్‌టైమ్) సుశ్రీ కవితా సెల్వరాజ్, అర్జున అవార్డు అజయ్‌కుమార్ రెడ్డి (అంధుల క్రికెట్) అందుకున్న దృశ్యం

# అర్జున అవార్డు అందుకున్న పేసర్ షమీ

## ఖేల్‌రత్న అవార్డు అందుకున్న సాత్విక్ చిరాగ్‌జోడీ

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడాపురస్కారాల ప్రధానోత్సవం దేశరాజధాని ఢిల్లీలో రాష్ట్రపతిద్రౌపది ముర్మూచేతులమీదుగా జరిగింది. భారత స్టార్ బ్యాడ్మింటన్‌జోడి రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టిలు దేశ అత్యున్నత క్రీడా పురస్కారం ఖేల్‌రత్న అవార్డు సొంతంచేసుకుంది. టీమిండియా సీనియర్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్‌షమీ దే శ రెండో అత్యున్నత క్రీడా పురస్కారం అర్జున అవార్డును అందుకున్నారు. అర్జున అవార్డు ఒక కల. జీవితకాలం గడిచిపోతున్న ఎంతోమంది ఈ అవార్డును అందుకోలేకపోతున్నారు. నేను ఈ అవార్డుఎంపికయినందుకు ఎంతో సంతోషంగా ఉందని షమీ అన్నాడు. సాత్విక్ చిరాగ్‌జోడి ఆసియా క్రీడల్లో స్వర్ణం ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, కామన్‌వెల్త్‌క్రీడల్లో రజత పతకాలతో మెరిసింది. 2023 వన్డేప్రపంచ కప్‌లో షమీ అసాధారణ ప్రదర్శన చేసాడు.

ఏడు మ్యాచ్‌ల్లో 24 వికెట్లతో భారత్‌ఫైనల్ చేరడంలో కీలకపాత్రపోషించాడు. అత్యధిక వికెట్ల వీరుల జాబితాలోనూ అతడిదే అగ్రస్థానం. ప్రపంచకప్‌లో ఒక్కసారి ఐదు వికెట్లు సాధించడం ఎంతో కష్టం. అలాంటిది షమీ ఏకంగా ఐదుసార్లు ఈ ఘనత సాధించాడు. మొత్తం 26 మంది అర్జున అవార్డులను అందుకున్నారు. తెలుగు రాష్ట్రాలనుంచి ఈషాసింగ్ షూటింగ్‌లోను, మహ్మద్ హుసాముద్దీన్ బాక్సింగ్‌లోను, అజయ్‌కుమార్‌రెడ్డి అంధుల క్రికెట్‌లకు ఈ అవార్డులు దక్కాయి.

# న్యూలాండ్స్ పిచ్‌పై ఐసిసి ఫైర్!



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాతోజరిగిన రెండో టెస్టులో టీమిండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ విజయంకంటే ఈ మ్యాచ్‌కు వాడినపిచ్ ఇపుడు వివాదాలురేకెత్తిస్తోంది. ఈ మ్యాచ్‌కేవలం ఒకటినన్నర రోజుల్లోనే ముగిసింది. టెస్టుక్రికెట్‌చరిత్రలో ఇంతవేగంగా ముగిసిన మ్యాచ్‌గా కేప్‌టౌన్ టెస్టు రికార్డుల్లోకి వచినచంది. ఈపిచ్‌పై పేసర్లు పండగచేసుకున్నారు. తొలిరోజు ఏకంగా 23వికెట్లు నేలకూలాయి. ఈమ్యాచ్‌లో ఉపయోగించిన పిచ్‌పైసర్వత్రా విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ పిచ్‌పై ఇరు జట్ల కెప్టెన్‌లు డీన్ ఎల్గర్, రోహిత్‌శర్మలు సైతం అసంతృప్తి వ్యక్తంచేసారు. ఈక్రమంలోనే ఐసిసి కేప్‌టౌన్‌లోనిన్యూలాండ్స్ పిచ్‌పై అగ్రహం వ్యక్తంచేసింది. రెండోటెస్టుకు ఉపయోగించిన పిచ్‌న ఆసరికంగా ఉందనిఐసిసి చురకలువేసింది. నిబంధనలప్రకారం దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డును మందలిస్తూ నూనయలాండ్‌పిచ్‌కు ఒక డీమెరిట్ పాయింట్ విధించింది. ఈ మ్యాచ్‌కు రిఫరీగా వ్యవహరించిన క్రిస్‌బ్రాడ్ నివేదికప్రకారం ఐసిసి ఈ నిర్ణయం తీసుకుంది. న్యూలాండ్స్‌లోనిపిచ్ బ్యాటింగ్‌చేయడంకష్టంగా మారింది. మ్యాచ్ జరుగుతున్న కొద్దీ బంతి భయంకరంగా బౌన్స్ అయింది. షాట్లు ఆడేందుకు చాలా కష్టం అయింది. బౌన్స్‌కారణంగానే వికెట్లు కూడా ఎక్కువ నేలకూలినట్లుబ్రాడ్ అన్నాడు. ఆరు డీమెరిట్ పాయింట్లువస్తే ఆపిచ్‌ను ఏడాదిపాటు నిషేధిస్తారు. ఆ పిచ్‌పై ఏడాదిపాటు ఎలాంటి అంతర్జాతీయ క్రికెట్‌మ్యాచ్‌లు జరగవు. 642 బంతుల్లోనే ముగిసిన ఈటెస్టులో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్‌ఎంచుకున్న సఫారీజట్టు 55 పరుగులకే ఆలౌట్ అయింది. భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 153 పరుగులుమాత్రమేచేసింది. ఆట తొలిరోజే బౌలర్లు ఏకంగా 23 వికెట్లుతీసారు. దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్‌లో 176 పరుగులుచేయగా లక్ష్యాన్ని భారత్ మూడు వికెట్లనష్టంతోఛేదించేసింది.

## ఆత్మకథరాస్తున్నా.. సంచలనాలు చెపుతా

### ఆసీస్ మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్

**పెర్త్:** లాంగ్‌ఫార్మాట్‌కు వీడ్కోలు చెప్పిన ఆసీస్ మాజీఓ పెనర్ డేవిడ్ వార్నర్ తాను ఆత్మకథ రాస్తున్నట్లు ప్రకటించాడు. అందులో సంచలన అంశాలు ఉంటాయని, ప్రతి ఒకనక రూ షాక్ అవుతారని డేవిడ్ వెల్లడించాడు. అవును నేను నా ఆత్మకథ



రాస్తున్నా. పుస్తకం ద్వారా ఎన్నో సంచలన విషయాలను మీతో పంచుకుంటా. ఆ బుక్ ఎందరినో షాక్‌కు గురిచేస్తుంద.ఇ నా కెరీర్‌ను కుదిపేసిన సాండ్‌పేపర్ వివాదంగు రించికూడాప్రస్తావిస్తా అని వార్నర్ బాయ్ అన్నాడు. ప్రపంచంలోని విధ్వంసక ఓపెనర్లలో ఒకడిగా పేరున్న వార్నర్ ఆటకు విజయంతో వీడ్కోలు చెప్పాడు. అదే సమయంలో వన్డేలకు కూడా రిటైర్మెంట్‌ప్రకటి స్తున్నట్లు చెప్పాడు. ఇకపై టి20లీగ్స్‌లో మాత్రమే కనిపిస్తానని చెప్పిన వార్నర్ శరీరం సహకరిస్తే ఛాంపియన్స్‌ట్రోఫీ 2025కు అందుబాటులో ఉంటానన్నాడు. కెరీర్ ఆసాంతం దూకుడే మంత్రగా ఆడిన ఈ లెఫ్ట్ హ్యాండర్ ఆస్ట్రేలియా విజయాల్లో కీలకంగా నిలిచాడు. నాలుగు ఐసిసిట్రోఫీలు గెలిచిన ఆ సీ స్ జ ట్టు లో న భ్యు డ యి న వార్నర్‌ఓపెనర్‌గా పలురికార్డులు నమోదుచేసాడు. టెస్టులు, వన్డేలు, టి20ల్లో అత్యధిక సెంచరీలుచేసిన తొలి ఓపెనర్‌గా వార్నర్‌కు రికార్డు ఉంది. భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ రికార్డును అతడు బద్దలుకొట్టాడు. వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో ఉంటేసచిన్ 45 శతకాలతో సెకండ్‌లో ఉన్నాడు. 451 ఇన్నింగ్స్‌లో ఈరికార్డుసాధిస్తే మాస్టర్‌బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌లో ఈఫీట్‌సాధించాడు.



# హాకీ జట్టుకు కోచ్‌గా హెర్మన్ క్రూయిజ్

**న్యూఢిల్లీ:** ప్యారిస్ ఒలింపిక్స్ ముందు హాకీ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. డచ్‌కోచ్ హెర్మన్‌క్రూయిజ్‌ను హైపర్ఫార్మర్స్ డైరెక్టర్‌గా నియమించింది. కోచ్‌గా రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉన్న హెర్మన్‌ను హైపర్ఫార్మర్స్ డైరెక్టర్‌గా నియమించినట్లు తెలిపింది. కొత్తగా బాధ్యతలు చేపడుతున్న హెర్మన్‌ను హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టర్కీ అభినందించాడు. ఏడాది సెప్టెంబరు వరకూ హెర్మన్ ఈ పదవిలో ఉంటాడు. ఆతడు జాతీయ స్థాయిలో సీనియర్, జూనియర్ జట్లకు తన సేవలందిస్తాడు. గతంలో జూనియర్ వరల్డ్‌కప్‌లో భారత మహిళలు, పురుషులజట్లకు మెళకువలు నేర్పించిన అనుభవం ఆతడికి ఉంది. సర్టిఫైడ్ కోచ్, ఎడ్యుకేటర్ అయిన హెర్మన్‌ప్రత్యర్థి జట్లకు తగ్గట్టు వ్యూహాలు పన్నుతాడు. డిఫెన్స్‌ను బలోపేతంచేయడం, కీలకసమయాల్లో ఒత్తిడికి లోనుకాకుండా ఉండడం వంటి అంశాలపై ఆటగాళ్లకు తర్ఫీదు ఇవ్వడంలో దిట్ట.కోచ్‌గా సుదీర్ఘ అనుభవం ఉన్న హెర్మన్ ఎన్నో విజయాలు అందుకున్నాడు. ఆతడి ఆధ్వర్యంలోనే డచ్‌క్లబ్ డెన్‌బాస్చ్ ఎనిమిదిసార్లు యూరోపియన్ కప్ ఛాంపియన్‌గా వచినచంది ఆ తర్వాత నెదర్లాండ్స్ మహిళల జట్టుకు 2006 నుంచి 2008లో కోచ్‌గా సేవలందించాడు. బెలారస్, ఇండోర్, ఔట్‌డోర్ జట్లకు 2016 నుంచి 2023 ఆగస్టువరకూ కూడా కోచ్‌గాపనిచేసాడు.

# ఎస్‌ఎ20కి సిద్ధం అవుతున్న ఫ్రాంచైజీలు



**జోహాన్స్‌బర్గ్:** భారత్‌తోపాటుప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అభిమానులకు ఆసక్తి రేపుతున్న ఐపిఎల్‌లో భాగంగా ఉన్న ఫ్రాంచైజీలు దక్షిణాఫ్రికా వేదికగా కూడా తలపడుతునానయి. ఐపిఎల్‌లోని ఆరుఫ్రాంచైజీలు ముంబై, చెన్నై, హైదరాబాద్, లక్నో, ఢిల్లీ, రాజస్థాన్ యాజమాన్యాలు ఐపిఎల్‌కు ముందు సఫారీ గడ్డపై మరోసారి ఢీకొంటునాననయి. 2023లో సూపర్ సక్సెస్ అయిన దక్షిణాఫ్రికా 20 (ఎస్‌ఎ20) ఈ ఏడాది అలరించేందుకు సిద్ధం అయింది. గత ఏడాది ఎయిడెన్ మార్క్‌రమ్ సారథ్యంలోని సన్‌రైజర్స్ ఈస్టర్న్ కప్ విజేతగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 10నుంచి ఫిబ్రవరి 10 వరకూ నెలరోజులపాటు దక్షిణాఫ్రికాలోని ఆరువేదికల్లో జరగాల్సి ఉన్నఈ మినీ ఐపిఎల్ ఆసక్తికరంగా ఉంది. తొలిసీజన్‌లోనే సెకండ్‌ఎడిషన్‌లో కూడా ఆరుజట్లు పాల్గొంటాయి. ఎంఐ కేప్‌టౌన్, డర్బన్ సూపర్‌జెయింట్స్, జోబర్గ్ సూపర్‌కింగ్స్, పార్ల్‌రాయల్స్, సన్‌రైజర్స్, ఈస్టర్న్ కేప్, ప్రిటోరియా క్యాపిటల్స్‌లు తలపడుతున్నాయి. ఈ ఎస్‌ఎ20 మానయచ్‌లు ఆరువేదికలత్లో జరుగుతాయి. న్యూలాండ్స్ కేప్‌టౌన్, ప్రిటోరియాలోని సెంచూరియన్‌పార్కు, డర్బన్‌లోనికింగ్స్‌మీడ్, గబేరాలోనిసెయింట్ జార్జ్‌పార్క్, జోహాన్స్‌బర్గ్‌లోని వాండరర్స్, పార్ల్‌లోని బొలాండ్ పార్కుల్లో జరుగుతాయి.

# ప్లేయర్ ఆఫ్‌ది మంత్ రేసులో ముగ్గురు క్రికెటర్లు



**దుబాయి:** ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్స్ రేసులో ముగ్గురు ఆటగాళ్ల జాబితాను ప్రకటించింది. పురుషుల విభాగంలో ఈ అవార్డుకోసంముగ్గురు నరకికెటర్లను ఐసిసి క్రోడీకరించింది. ఈ జాబితాలోఆసీస్‌కెప్టెన్ ప్యాట్‌కమిన్స్, న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్, బంగ్లాదేశ్‌పేసర్ తైజుల్ ఇస్లాంలు ఉన్నారు. వీరుముగ్గురు డిసెంబరులో అద్భుతప్రదర్శన చేసారు. పాట్‌కమిన్స్ పరంగాచూస్తే స్వదేశంలో పాకిస్తాన్‌తోజరిగిన టెస్టు సిరీస్‌లో కమిన్స్ చెలరేగిపోయాడు. మెల్‌బోర్న్ వేదికగాజరిగిన మూడో టెస్టులో ఏకంగా పది వికెట్లతో కమిన్స్ సత్తాచాటాడు. అలాగే న్యూజిలాండ్‌తో డిసెంబరులోజరిగిన టెస్టు సిరీస్‌లో బంగ్లా స్పిన్నర్ తైజుల్ ఇస్లాం నిప్పులు చెరిగాడు. తొలి టెస్టులో ఆరువికెట్లు తీసిబంగ్లాకు చారిత్రక విజయం అందించాడు. అదే సిరీస్‌లో కివీస్ మిడిలార్డర్‌బ్యాటర్ గ్లెన్ ఫిలిప్స్ వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. బౌలింగ్‌లో ఐదు వికెట్లతో సత్తాచాటిన తర్వాత బ్యాటింగ్‌లోకూడా 87 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ముగ్గురిలో అవార్డు ఎవరిని వరిస్తుందోచూడాలి. ఇక మహిళల విభాగంలో భారత క్రికెటర్లు జెమీమా రోడ్రిగ్స్, స్టార్ ఆల్‌రౌండర్ దీప్తిశర్మలు నిలిచారు. వీరిదనదరితోపాటు జింబాబ్వే బౌలర్ ప్రీసియస్ మరంగే తొలిసారి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డు బరిలో నిలిచింది.

# స్టాక్ సూచీల మందగమనం

**ముంబై, జనవరి 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఊగిసలాటకు గురయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలతో ఉదయం ఉత్సాహంగానే ప్రారంభమైన సూచీలు, ఆ తర్వాత అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఫలితంగా ఆరంభ లాభాల్లో చాలా వరకు కోల్పోయిన సూచీలు ఫ్లాట్‌గా ముగిసాయి. మంగళవారం ఉదయం సెన్సెక్స్ 71,770.91 పాయింట్ల వద్ద ప్రారంభమై, ఒకదశలో 72వేల మార్క్‌పైన ట్రేడ్ అయింది. అయితే చివరి గంటల్లో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో ఒత్తిడికి గురైన సూచి 71,307 వద్ద ఇంట్రాడేలో కనిష్టాన్ని నమోదు చేసింది. చివరికి 30.99 పాయింట్ల స్వల్ప లాభంతో 71,386.21 పాయింట్ల వద్ద నిలిచింది. అటు నిఫ్టీ కూడా 31.85 పాయింట్లు పెరిగి 21,544.85 పాయింట్ల వద్ద నిలిచింది. అయితే బ్యాంకింగ్ స్టాక్స్ డ్రాగ్ చేయడం కారణంగా నిఫ్టీ బ్యాంకు సూచి 208 పాయింట్ల మేర నష్టపోయింది. అయితే నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచి మాత్రం 76పాయింట్లు



లాభపడింది. ఇంట్రాడేలో అనేక మంది ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణ వైపు మొగ్గుచూపడంతో అమ్మకాల ఒత్తిడి లాభాలను చిత్తుచేసింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.11గా నిలిచింది. బ్యాంకింగ్, ఎఫ్‌ఎంసిజి మినహా అన్నిరంగాల సూచీలు లాభపడ్డాయి. ఆటో, హెల్త్‌కేర్, కేపిటల్ గూడ్స్, మెటల్, విద్యుత్, రియాల్టీ రంగ సూచీలు 0.5-2.5 శాతం మేర పెరిగాయి. హీరోమోటార్స్, అదానీ పోర్ట్స్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, అపోలో హాస్పిటల్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, బజాజ్ ఆటో, ఎల్‌అండ్‌టి, సిప్లా, సన్‌ఫార్మా, టాటా మోటార్స్, ఎయిర్‌టెల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, ఎల్‌టిఐఎం, కోల్ ఇండియా, దివీస్ ల్యాబ్, ఎన్‌టిపిసి, బిపిసిఎల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతి సుజుకి వంటి షేర్లు పుంజుకున్నాయి. నెస్లే ఇండియా, బ్రిటానియా, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిండాల్కో, ఐషర్ మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టైటాన్, డాక్టర్ రెడ్డీస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# జిఎస్‌టి ఎగవేస్తున్న ఘనాపాటీలు..



**న్యూఢిల్లీ, జనవరి 9:** జిఎస్‌టి విధానం అమల్లోకి వచ్చాక పన్ను ఎగవేత అసాధ్యమనుకున్నా, 73వేలకుపైగా జిఎస్‌టి నంబర్లకు సంబంధించిన వ్యాపారులు పన్ను సరిగా కట్టకుండా మోసాలకు పాల్పడుతున్నట్లు కేంద్రం అంచనాకు వచ్చింది. క్షేత్రస్థాయిలో గట్టిగా తనిఖీలు చేసి వీరిపై కఠినచర్యలు తీసుకోవాలని తాజాగా అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ దిశగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వాణిజ్య పన్నుల శాఖలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు ప్రారంభించాయి. నకిలీ జిఎస్‌టి ఇన్‌వాయిస్‌లు, రిజిస్ట్రేషన్‌లను తొలగించేందుకు చేపట్టిన డ్రైవ్‌లో మోసపూరిత వ్యాపారులు దాన్ని కూడా ఛేదించి అక్రమాలకు పాల్పడుతున్నారు. అంత రాష్ట్ర వ్యాపారాల్లో పన్ను ఎగవేస్తున్న వ్యాపారులను పట్టుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నడుం బిగించాయి. ఇప్పటికే దేశవ్యాప్తంగా కేంద్రం రూ.44వేల కోట్ల పన్ను ఎగవేతలను గుర్తించింది. ఎగవేతకు పాల్పడిన 29వేల సంస్థలను పట్టుకుంది. మోసపూరిత పద్ధతులకు వ్యతిరేకంగా పోరాడి రూ.4,646 కోట్లు ఆదా చేసింది. మొత్తం ఏడున్నర నెలల్లో దేశవ్యాప్తంగా నిర్వహించిన డ్రైవ్‌లో 29వేల నకిలీ సంస్థలను, రూ.44వేల కోట్లకుపైగా జిఎస్‌టి పన్ను ఎగవేతలను గుర్తించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఉనికిలో లేని, బోగస్ రిజిస్ట్రేషన్‌లను గుర్తించే ప్రత్యేక డ్రైవ్ ఫలితాలను మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎలాంటి వస్తువులు, సేవల సరఫరా లేకుండా చాలా బోగస్ కంపెనీలు ఇన్‌వాయిస్‌లను తయారు చేశాయని చెప్పింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో జిఎస్‌టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

# రాముడి నుంచి పిలుపు..అంబానీ, అదానీ, బిర్లా, టాటాలకే!

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఈ నెల 22న అయోధ్యలో అద్భుతం ఆవిష్కృతం కానుంది. కోట్లాది మంది హిందువుల కల నెలవేరనుంది. అదే శ్రీరాముని ఆలయ ప్రారంభోత్సవం. దీనికి కేవలం భారతదేశం నుంచి కాక ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు వస్తున్నారు. ఎక్కడ చూసినా జై శ్రీరామ్ అంటూ రామనామమే వినిపిస్తోంది. ఈ క్రమంలో దేశంలోని టాప్ వ్యాపారులకు కూడా రామమందిర ట్రస్టు నుంచి పిలుపు వచ్చింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు అధినేత అయిన ముఖేష్ అంబానీ, ఆదిత్య బిర్లా గ్రూప్ కుమార్ మంగళం బిర్లా, టాటా సన్స్‌కి చెందిన ఎన్ చంద్రశేఖరన్, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ సహా భారతదేశపు అగ్రశ్రేణి వ్యాపారవేత్తలు అయోధ్యలో రామమందిర ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి హాజరవ్వాలని ట్రస్టు నుంచి ఆహ్వానం అందుకున్నారు. మొత్తం 10వేలు అతిథుల జాబితాలో కేవలం వ్యాపార దిగ్గజాలు మాత్రమే కాకుండా వినోదం, క్రీడలు, రాజకీయాలు, కళలకు చెందిన వారు కూడా ఉన్నారు. హిందుస్థాన్ యూనిలీవర్ మాజీ సిఇఒ సంజీవ్ మెహతా ఈ ఈవెంట్ గురించి తన ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులకు, హిందువులకు ఒక ముఖ్యమైన రోజుగా అభివర్ణించారు. హిందువుగా తనకు ఇది ఆధ్యాత్మిక యాత్ర అని మెహతా పేర్కొన్నారు. ఇదే క్రమంలో వేదాంత గ్రూప్‌కు చెందిన అనిల్ అగర్వాల్, పిరమల్ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన అజయ్ పిరమల్, రేమండ్ గ్రూప్‌కు చెందిన గౌతమ్ సింఘానియా, టివిఎస్ ఎమెరిటస్ ఛైర్మన్ వేణు శ్రీనివాసన్ వంటి ఇతర వ్యాపార ప్రముఖులు ఆలయ ట్రస్ట్ ఆహ్వానించబడిరన అతిథుల్లో ఉన్నారు. అలాగే భారత్ ఫోర్జ్‌కి చెందిన బాబాకల్యాణి, అమిత్‌కల్యాణి, ఎంక్యూర్ ఫార్మాస్యూటికల్స్ సిఇఒ అండ్ ఎండి సతీష్ మెహతా, ఎల్‌అండ్‌టి సిఎండి ఎస్‌ఎన్ సుబ్రహ్మణ్యం కూడా అతిథుల లిస్టులో కనిపించారు. ఇలా దేశంలోని అనేక మంది పారిశ్రామిక వేత్తలు, ప్రముఖులరాకతో అయోధ్య హోటళ్లు కిక్కిరి పోగా అధికారులు విస్తృత భద్రతా ఏర్పాట్లలో తలమునకలై ప్రొటోకాల్ ఏర్పాట్లు చేస్తున్నారు. అనేక మంది వివిఐపిలు ప్రత్యేక విమానాల్లో అక్కడికి చేరుకునేందుకు ఇప్పటికే ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో భారతదేశంలోనే అతిపెద్ద ఇంజినీరింగ్ కంపెనీ అయిన ఎల్‌అండ్‌టి ఎలాంటి ఛార్జీలు లేకుండా ఆలయ డిజైన్, నిర్మాణాన్ని చేపట్టడం విశేషం.



# బజాజ్ రూ.4వేల కోట్ల షేర్ బైబ్యాక్

**ముంబై, జనవరి 9:** దేశంలో అతిపెద్ద టూవీలర్ దిగ్గజాల్లో ఒకటిగా ఉన్న బజాజ్ ఆటో షేర్ల బైబ్యాక్ ప్రకటన చేసింది. ఇందుకోసం రిటైల్ యాక్సెప్టబిలిటీ రేటు 3.90గా ఉంది. వాస్తవానికి షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని బజాజ్ ఆటో లిమిటెడ్ బోర్డు నిర్ణయించింది. అయితే దీనిని టెండర్ ఆఫర్ రూపంలో పూర్తి చేయాలని చూస్తోంది. తాజా బైబ్యాక్ ద్వారా రూ.4వేల కోట్లు విలువైన షేర్లను కొనాలని నిర్ణయించింది. ఇందుకోసం బైబ్యాక్ షేర్ ధరను ఒక్కొక్కదానికి రూ.10వేలుగా నిర్ణయించినట్లు కంపెనీ పేర్కొంది. ప్రస్తుతం మార్కెట్లో ట్రేడింగ్ ధర కంటే 43.14శాతం ప్రీమియం రేటుకు షేర్లను కొనాలని కంపెనీ నిర్ణయించడంతో ఇన్వెస్టర్లలో కోలాహలం నెలకొంది. ద్విచక్ర వాహన తయారీదారు బజాజ్ ఆటో ద్వారా రూ.10 ఫేస్ వాల్యూ కలిగిన 4,000,000 పూర్తిగా చెల్లించిన ఈక్విటీ షేర్లను మొత్తం పెయిడ్ కేపిటల్‌లో 1.41 శాతానికి ప్రాతినిధ్యం వహించే ప్రతిపాదనను బోర్డు ఆమోదిస్తున్నట్లు బిఎస్‌ఇ ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. కంపెనీ రిటైలర్ల నుంచి షేర్లను 4-10 శాతం మధ్య అంగీకరించాలని చూస్తోంది. అయితే షేర్ల బైబ్యాక్ ఎప్పుడు ప్రారంభించబడుతుందనేది కంపెనీ ఇంకా ప్రకటించలేదు. అయితే బజాజ్ ఆటో బోర్డ్ ఒక బైబ్యాక్ కమిటీని కూడా ఏర్పాటు చేసింది. ప్రస్తుతం బజాజ్ ఆటోలో మొత్తం 64మంది ప్రమోటర్లు కంపెనీలో 54.94శాతం వాటాను కలిగి ఉన్నారు. ఇక ఎఫ్‌పిఐలు 14.72శాతం వాటాను, మ్యూచువల్ ఫండ్స్ 5.35 శాతం, ఇన్సూరెన్స్ కంపెనీలు 3.21 శాతం ఈక్విటీ హోల్డ్ చేస్తున్నారు.

# వాణిజ్యం

# ఇండిగో విమాన ఛార్జీల పెంపు

**న్యూఢిల్లీ, జనవరి 9:** ఇండిగో విమానాల్లో ఎక్కువ లెగ్ రూమ్ ఉండే ముందు సీట్ల ఎంపిక కోసం ప్రయాణికులు రూ.2వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆ సంస్థ సీట్ల ఎంపిక ఛార్జీలను పెంచింది. ఇండిగో వెబ్‌సైట్‌లో వివిధ సేవలకు పేర్కొన్న రుసుముల ప్రకారం, 232 సీట్లు ఉండే ఎయిర్‌బస్ ఎ321 విమానంలో ముందు వరుసలోని విండో లేదా 'నడవా సీటు' ఎంపిక కోసం రూ.2వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. అదే మధ్య సీటుకు రూ.1500 వసూలు చేస్తున్నారు. ఎ321, ఎ320 విమానాలకూ ఇదే తరహా ఛార్జీలు వర్తిస్తాయి. ఎటిఆర్ విమానాల్లో మాత్రం సీటు ఎంపిక ఛార్జీ రూ.500 ఎవకు ఉంది. దీనిపై ఇప్పటి వరకు ఇండిగో అధికారిక ప్రకటన చేయలేదు. విమానయాన విశ్లేషకుడు అమేయ జోషి ఈ ఛార్జీల పెంపును ధ్రువీకరించారు. అదనపు లెగ్‌రూం ఉండే సీట్ల కోసం ఇండిగో రూ.2వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ఇది రూ.1500 వరకు ఉండేదన్నారు. మిగతా వరుసల్లోని సీట్ల ఎంపిక ఛార్జీల్లో ఏమైనా మార్పులున్నాయేమో మాత్రం తెలియలేదు. ప్రయాణికుల నుంచి వసులు చేస్తున్న ఇంధన ఛార్జీని ఉపసంహరించుకున్నట్లు ఇండిగో ఇటీవలే ప్రకటించింది. దీంతో టిక్కెట్లధరలు కనిష్టంగా రూ.300 మేర తగ్గాయి. కొన్ని సుదూర మార్గాల్లో అయితే రూ.1000 వరకు తగ్గినట్లు సమాచారం. ఇటీవలి కాలంలో విమాన ఇంధన ధరలు తగ్గిన నేపథ్యంలో జనవరి 4 నుంచి ఇంధన ఛార్జీని ఉపసంహరిస్తున్నట్లు ఇండిగో ప్రకటించింది.



# జ్యోతి సిఎన్‌సి ఐపిఒ షురూ

**న్యూఢిల్లీ, జనవరి 9:** జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ పబ్లిక్ ఇష్యూ మంగళవారం ప్రారంభమైంది. ఈ ఐపిఒ షేరు ధరల శ్రేణి రూ.315-331. గరిష్ట ధర వద్ద కంపెనీ రూ.1,000 కోట్లు సమీకరించనుంది. బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలకు 2024లో ఇదే తొలి మెయిన్ బోర్డ్ ఐపిఒ కావడం విశేషం. జనవరి 11 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఇన్వెస్టర్లు కనీసం 45 షేర్లను సబ్‌స్క్రైబ్ చేసుకోవాలి. ఈ లెక్కల కనిష్టంగా రూ.14,895 పెట్టుబడిగా పెట్టాలి. జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఐపిఒకు గత నెలలోనే మార్కెట్ల నియంత్రణా సంస్థ సెబి అనుమతి ఇచ్చింది. ఈ పబ్లిక్ ఆఫర్‌లో పూర్తిగా కొత్త షేర్లను మాత్రమే జారీ చేస్తున్నారు. ఆఫర్ ఫర్ సేల్ కింద ఎలాంటి షేర్లు అందుబాటులో లేవు. ఐపిఒ ద్వారా సమీకరించిన నిధులను రుణ చెల్లింపులు, దీర్ఘకాల మూలధనం, సాధారణ కార్పొరేట్ అవసరాలకు ఉపయోగిస్తామని కంపెనీ తెలిపింది. 'కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్' యంత్రాలను తయారు చేస్తున్న ప్రముఖ కంపెనీల్లో జ్యోతి సిఎన్‌సి ఆటోమేషన్ ఒకటి. ఇస్రో, బ్రహ్మోస్ ఏరోస్పేస్ తిరువనంతపురం లిమిటెడ్, టర్కిష్ ఏరోస్పేస్, ఎంబిడిఎ, యూనిపార్ట్స్ ఇండియా, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, టాటా సికోర్స్కీ ఏరోస్పేస్, భారత్ ఫోర్జ్, కల్యాణి టక్నోఫోర్జ్, రోలెక్స్ రింగ్స్ వంటి కంపెనీలు జ్యోతి సిఎన్‌సి కస్టమర్ల జాబితాలో ఉన్నాయి. 2023 సెప్టెంబర్ నాటికి కంపెనీ ఆర్డర్ బుక్ విలువ రూ.3,315కోట్లుగా ఉంది. ఈక్విరస్ కేపిటల్, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ కేపిటల్‌మార్కెట్స్ ఈఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి. షేర్లు బిఎస్‌ఇ, ఎన్‌ఎస్‌ఇలో నమోదు కానున్నాయి. 2013లోనూ ఐపిఒకి సన్నాహాలు చేసుకున్నప్పటికీ, వివిధ కారణాల వల్ల అప్పట్లో ప్రణాళికలను పక్కన పెట్టింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.